తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



శుక్రవారం డిసెంబర్ 19 2025 | సంపుటి :03 | సంచిక :169 | కరీంనగర్ | గున్నాల అనిల్ రెడ్డి | పేజీలు -12 | వెల-6

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,

## హెచ్-1బీ దరఖాస్తుదారులకు కష్టకాలం..

**అక్టోబరు దాకా ఎదురుచూడాల్సిందేనా..!**




2లో

## 'కర్మశ్రీ'కి మహాత్మా గాంధీ పేరు : మమతా బెనర్జీ



2లో

## వారికి తాగడానికి నీళ్లే లేవు..

**బాటిళ్లకు నాణ్యత కోసం పిటిషనా? : సుప్రీంకోర్టు**



2లో

## అనకాపల్లిలో పట్టపగలే బ్యాంకు దోపిడీకి విఫలయత్నం




అనకాపల్లి పట్టణం: అనకాపల్లి లోని కెనరా బ్యాంకులో దుండగులు దొపిడీకి ప్రయత్నించగా బ్యాంకు మేనేజర్ చాకచక్యంగా వ్యవహరించడంతో వారు పరారయ్యారు. వివరాల్లోకి వెళ్తే.. అనకాపల్లిలోని రింగ్‌రోడ్‌లో కెనరా బ్యాంకు వద్దకు మధ్యాహ్నం సమయంలో రెండు వాహనాల్లో ఏడుగురు వ్యక్తులు వచ్చారు. వీరిలో ఐదుగురు లోపలికి ప్రవేశించారు. మహిళా మేనేజర్‌కి గన్ చూపించి బెదిరించారు. వెంటనే అప్రమత్తమైన మేనేజర్ అలారం నొక్కడంతో దొంగలు అక్కడి నుంచి పరారయ్యారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో అదనపు ఎస్పీ మోహన్ రావు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు.

పేజి 2లో

# ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలపై త్వరలో నిర్ణయం



2లో..

**అందరితో చర్చించి ఓ నిర్ణయానికి వస్తాం**
**ఎన్నికలు సజావుగా నిర్వహించిన అధికారులకు కృతజ్ఞతలు**
**మీడియా సమావేశంలో సీఎం రేవంత్ వెల్లడి**

రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంతమైన వాతావరణం లో, ప్రజాస్వామిక బద్ధంగా ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించినందుకు ఎన్నికల యంత్రాంగానికి, అధికారులకు ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు.

## ఇంట గెలిచాం కాబట్టే.. రచ్చ గెలుస్తున్నాం: వెంకయ్యనాయుడు



2లో

## నకిలీ మద్యం కేసు..

**జోగి రమేశ్ సోదరులకు దక్కని ఊరట**



2లో

అమరావతి: నకిలీ మద్యం కేసులో వైకాపా నేత, మాజీ మంత్రి జోగి రమేశ్ సోదరులకు ఊరట దక్కలేదు.

## మధ్యాహ్నం 12 గంటలకు భారీ ప్రకటన.. మంత్రి లోకేశ్ ఆసక్తికర పోస్ట్

అమరావతి: ఏపీ మంత్రి నారా లోకేశ్ 'ఎక్స్'లో ఆసక్తికర పోస్ట్ పెట్టారు. ఇవాళ మధ్యాహ్నం 12 గంటలకు భారీ ప్రకటన వస్తుందని ఆయన తెలిపారు. "పరిపాలనలో తీసుకొచ్చిన సంస్కరణలు నినాదాలకంటే పెద్దవైతే గుర్తింపు తథ్యం. అత్యంత ప్రతిష్ఠాత్మకమైన అవార్డు.. బలమైన, విశ్వసనీయ జ్యూరీ దక్కింది. అవార్డు ఏంటి? విజేత ఎవరు? మధ్యాహ్నం 12 గంటలకు భారీ ప్రకటన" అని లోకేశ్ పేర్కొన్నారు. మంత్రి పెట్టిన ఈ పోస్ట్‌పై సర్వత్రా చర్చ జరుగుతోంది.



## దిల్లీలో ఘనంగా కేంద్రమంత్రి రామ్మోహన్ పుట్టినరోజు వేడుకలు

దిల్లీ: కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పుట్టినరోజు వేడుకలు దిల్లీలో ఘనంగా నిర్వహించారు. తెదేపా పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో కూటమి ఎంపీల సమక్షంలో ఆయన కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎంపీలు కేంద్రమంత్రికి బర్త్‌డే విషెస్ తెలిపారు.

పేజి 2లో



## తిరుమలలో తమిళనాడు భక్తుల అత్యుత్సాహం!

తిరుమల: తిరుమల శ్రీవారి ఆలయం ఎదుట తమిళనాడుకు చెందిన కొందరు భక్తులు అత్యుత్సాహం ప్రదర్శించారు. అన్నాడీఎంకే పోస్టర్లను ప్రదర్శిస్తూ వీడియో చిత్రీకరించారు. సోషల్ మీడియాలో ఇది వైరల్‌గా మారింది. తిరుమల కొండపై రాజకీయ ప్రచారాలపై నిషేధం ఉంది. నిబంధనలకు విరుద్ధంగా తమిళనాడు భక్తులు ప్రవర్తించడంపై తితిదే స్పందించింది.



"తమిళనాడుకు చెందిన భక్తులు శ్రీవారి ఆలయ పరిసరాల్లో రాజకీయ నేతల ఫొటోలతో ఉన్న బ్యానర్‌ను ప్రదర్శించారు. తితిదే నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినట్లు మా దృష్టికి వచ్చింది. ఆ బ్యానర్‌ను ప్రదర్శించడమే కాకుండా రీల్స్ తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేసినట్లు తెలిసింది. సదరు వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం" అని తితిదే సీపీఆర్వో ఓ ప్రకటనలో తెలిపారు.

## ప్రేమ వివాహం..

**కట్నం కోసం భార్యను హతమార్చిన భర్త**



తాండూరు పట్టణం: ప్రేమ వివాహం చేసుకొని ఏడాది కూడా దాటకముందే అదనపు కట్నం కోసం భార్యను కొట్టి చంపాడో భర్త. ఈ సంఘటన వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో గురువారం చోటుచేసుకుంది.

పేజి 2లో

## ఎన్నిక ఏదైనా కారు గుర్తు గెలవాలి...

**కేసీఆర్‌ను మళ్లీ సీఎం చేయాలి: కేటీఆర్**



భువనగిరి: 'సర్పంచి ఫలితాలు స్ఫూర్తి కావాలి. ఎన్నిక ఏదైనా కారు గుర్తు గెలవాలి. పార్టీ శ్రేణులు మనస్పర్థలు వీడి.. సంఘటితంగా పని చేయాలి. కేసీఆర్‌ను సీఎం చేయడమే లక్ష్యంగా పనిచేయాలి. అందుకు అందరం కంకణ బద్ధులు కావాలి" అని భారత రాష్ట్ర సమితి రాష్ట్ర కార్యానివాహక అధ్యక్షుడు కేటీఆర్ గులాబీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

పేజి 2లో

- ఎన్నిక ఏదైనా కారు గుర్తు గెలవాలని, కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేయడమే లక్ష్యంగా పని చేయాలని బి.ఆర్.ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పిలుపునిచ్చారు.
- పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు జనవరిలో ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తామని ప్రకటించారు.
- యాదాద్రి భువనగిరి జిల్లాలో గెలిచిన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌ల సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, ఇదే స్ఫూర్తితో రాబోయే జడ్పీటీసీ, ఎంపీటీసీ, అసెంబ్లీ ఎన్నికల్లో పోరాడాలని కోరారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
శుక్రవారం డిసెంబర్ 19 2025

# ఢిల్లీ చేరుకున్న సీఎం చంద్రబాబు

## ఎకనమిక్ టైమ్స్ అవార్డు పై ఎంపిల హర్షం

## చంద్రబాబును సన్మానించిన టిడిపి ఎంపిలు

న్యూఢిల్లీ,డిసెంబర్18:ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి అరుదైన గౌరవం దక్కింది. ఎకనామిక్ టైమ్స్ సంస్థ 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్' పురస్కారానికి ఆయనను ఎంపిక చేసింది. ఈ నేపథ్యంలో గురువారం న్యూఢిల్లీలో సీఎం చంద్రబాబు నాయుడును టీడీపీ ఎంపీలు ఘనంగా సన్మానించారు. సీఎం చంద్రబాబుకు బొబ్బిలి వీణను విజయనగరం ఎంపీ కె. అప్పలనాయుడు బహూకరించారు. సీఎం చంద్రబాబును కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు శాలువాతో సత్కరించారు. చంద్రబాబు నాయుడు నాయకత్వ శైలి ఎందరికో స్ఫూర్తినిస్తుందని ఎంపీలు ప్రశంసించారు. రాష్ట్రంలో రాష్ట్రాభివృద్ధితోపాటు పారిశ్రామికవృద్ధికి ఇంకా చాలా చేయాల్సి ఉందని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. మరో వైపు కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు జన్మదినం ఈ రోజు కావడంతో సీఎం సన్మాన కార్యక్రమంలో ఆయన కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ఉభయ సభల్లోని టీడీపీ ఎంపీలంతా పాల్గొన్నారు. మరోవైపు సీఎం చంద్రబాబు నాయుడు గురువారం సాయంత్రం న్యూఢిల్లీ చేరుకున్నారు. అనంతరం ఎంపీలో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన్ని ఎంపీలంతా సన్మానించారు. అనంతరం పలువురు కేంద్ర మంత్రులతో సీఎం సమావేశమయ్యారు. శుక్రవారం సైతం న్యూఢిల్లీలో సీఎం చంద్రబాబు బిజీ బిజీగా గడపనున్నారు. ఏపీకి సంబంధించిన పలు పెండింగ్ ప్రాజెక్టులు, రాష్ట్రానికి అవసరమైన కేంద్ర నిధులు, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన అనుమతులతోపాటు ఆమోదం తెలిపే అంశాలపై కేంద్ర మంత్రులతో సీఎం చర్చించే అవకాశమున్నట్లు తెలుస్తోంది. మరోవైపు పార్లమెంట్ శీతాకాల సమావేశాలు రేపటితో అంటే.. డిసెంబర్ 19వ తేదీతో ముగియనున్నాయి. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది.

# రాష్ట్రంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ

## దేశంలో అతిపెద్ద స్కాం అన్న జగన్

## కోటి సంతకాల సేకరణ దస్త్రాలు గవర్నర్‌కు అందచేత

## ఈ పోరాటం ఇంతటితో అగదని స్పష్టీకరణ

## కోర్టులో కేసు వేస్తామని జగన్ హెచ్చరిక



విజయవాడ,డిసెంబర్18: రాష్ట్రంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ దేశంలో అతిపెద్ద స్కాం అని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సేకరించిన కోటి సంతకాల సేకరణ ప్రతులను గురువారం విజయవాడలోని లోక్‌భవన్‌లో గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు అందించారు. అనంతరం లోక్‌భవన్ వద్ద వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడారు. 'మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణతో చంద్రబాబు చేస్తున్న అన్యాయాన్ని గవర్నర్ దృష్టికి తీసుకెళ్లడమే కాకుండా రాష్ట్ర ప్రజల ఆకాంక్షను కూడా ఆయనకు తెలియజేశాం. ఈరోజు ఒక చారిత్రక ఘట్టం. ఏకంగా 1,04,11,136 సంతకాలు. దేశ చరిత్రలో కూడా ఇలాంటి ఉద్యమం జరిగి ఉండదేమో?. గత అక్టోబరు 7న ప్రజా ఉద్యమ కార్యాచరణ ప్రకటించాం. ఆ తర్వాత అక్టోబరు 10 నుంచి ఈనెల 10 వరకు ప్రతి గ్రామం, పట్టణం, ప్రతి వార్డులో రచ్చబండ కార్యక్రమం ద్వారా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వల్ల కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ.. వారిని ఉద్యమంలోకి తీసుకువచ్చాం. వాళ్ల సంతకాలు తీసుకున్నాం అని అన్నారు. నవంబర్ 12న ఒకసారి, మళ్లీ ఈనెల 10న మరోసారి అన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో భారీ ర్యాలీలు నిర్వహించాం. డిసెంబరు 10న ర్యాలీల తర్వాత కోటి సంతకాల పత్రాలను జిల్లా కేంద్రాలకు తరలించాం. అక్కడ డిసెంబరు 15న ర్యాలీలు నిర్వహించి, వాటిని ప్రజలకు చూపాం. ఆ తర్వాత వాటన్నింటినీ పార్టీ కేంద్ర కార్యాలయానికి తరలించి, గురువారం గవర్నర్‌కి చూపించాం. ఆ విధంగా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై ప్రజల నిరసన, వారి మనోభావాలను వివరించామని అన్నారు. ఈరోజు మీ అందరి ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని గట్టిగా ప్రశ్నిస్తున్నాను. మనం తీసుకునే నిర్ణయాలు భవిష్యత్ తరాలకు ఎలాంటి ప్రభావం పడుతుందన్నది ఆలోచన చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం స్కూల్స్ ఎందుకు నడుపుతుంది? దేశంలో అన్ని చోట్ల స్కూళ్లు, ఆస్పత్రులు, ఆర్టీసీ బస్సులను ప్రభుత్వమే ఎందుకు నడుపుతుందో ఆలోచించారా? రాష్ట్ర ప్రభుత్వమే వీటిని నడపకపోతే పేద, మధ్య తరగతి వారు ప్రైవేటును ఆశ్రయించలేక నష్టపోతారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వాలు వాటిని ఒక బాధ్యతగా భావించి నిర్వహిస్తాయి. ఇలా అన్నీ ప్రైవేటీకరిస్తూ పోతే, దోపిడికి చెక్ పడదు. ప్రజా సేవలు పొందాలంటే ఆస్తులు అమ్ముకోవాల్సి వస్తుంది. కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఇన్‌పేషెంట్‌గా చేరాలంటే కనీసం రూ.5 వేలు ఛార్జ్ చేస్తారు. కనీస వసతుల రూమ్ కావాలంటే రోజుకు రూ.10 వేలు, ఐసీయూలో రోజుకు కనీసం రూ.50 వేలు చెల్లించాల్సి ఉంటుంది. అందుకే మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ప్రభుత్వ అసంబద్ధ నిర్ణయం.మా ప్రభుత్వ హయాంలో ప్రతి పార్లమెంటు నియోజకవర్గాన్ని జిల్లాగా చేయడంతో పాటు, ప్రతి జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజీకి శ్రీకారం చుట్టాం. ఎక్కడైనా మెడికల్ కాలేజీ ఏర్పాటు చేస్తే, అక్కడ టీచింగ్ ఆస్పత్రి అందుబాటులోకి వస్తుంది. అప్పుడు ఆ ఆస్పత్రిలో, మెడికల్ కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్లు, నర్సులు అందరూ అందుబాటులో ఉంటారు. దీంతో పేదలకు ఉచితంగా సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందుతాయి. దాని వల్ల చుట్టుపక్కల ఉన్న ప్రైవేటు ఆస్పత్రులు ఇష్టం వచ్చినట్లు ఛార్జ్ చేయలేవు. మేము నాడు తలపెట్టిన 17 మెడికల్ కాలేజీలు ప్రారంభమైతే, మన పిల్లలకు మరిన్ని మెడికల్ సీట్లు అందుబాటు లోకి వస్తాయి. దాని వల్ల వైద్య విద్య కోరుకునే పేద విద్యార్థులకు న్యాయం జరుగుతుందని జగన్ అన్నారు.ఇప్పుడు చంద్రబాబు ఆ పని చేయకపోగా, కొత్త మెడికల్ కాలేజీలను ప్రైవేటీకర్దిస్తూ, స్కామ్‌లు చేస్తున్నారు. స్కామ్‌ల విషయంలో చంద్రబాబు నాలుగు అడుగులు ఎక్కువ వేస్తున్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ఒక స్కామ్ అయితే, ఆ తర్వాత రెండేళ్ల పాటు, ఆ కాలేజీల సిబ్బందికి ప్రభుత్వం జీతాలు ఇవ్వడం మరో స్కామ్. అంటే అక్కడున్న భూమి, భవనాలు, పని చేసే వారంతా ప్రభుత్వ ఉద్యోగులు. కానీ, నిర్వహణ మాత్రం ప్రైవేటువారిది. అంటే ఖర్చు ప్రభుత్వానిది. సంపద ప్రైవేటువారికి. ఒక మెడికల్ కాలేజీలో జీతాలు ఏడాదికి కనీసం రూ.60 కోట్లు. రెండేళ్లకు రూ.120 కోట్లు. అంటే ఆ లెక్కన 10 మెడికల్ కాలేజీల సిబ్బందికి రెండేళ్లపాటు జీతంగా కనీసం రూ.1200 కోట్లు అవుతుంది. ఇలాంటి స్కామ్‌లు దేశంలో ఎక్కడా ఉండవన్నారు. మా హయంలో ప్రతి చోట 50 ఎకరాలు ఉండేలా 17 మెడికల్ కాలేజీలకు శ్రీకారం చుట్టాం. వాటికి నాబార్డ్, ఇతర బ్యాంకులు, కేంద్ర ప్రభుత్వ నిధులు టైఅప్ చేశాం. వాటిలో 7 కాలేజీలు పూర్తి చేశాం. అవి ఇప్పుడు రన్నింగ్‌లో ఉన్నాయి. వాటి ద్వారా 800 మెడికల్ సీట్లు అందుబాటులోకి వచ్చాయి. మిగిలిన కాలేజీలు పూర్తి చేసేందుకు ఐదేళ్లలో రూ.5 వేల కోట్లు అవసరం. రూ.2 లక్షల కోట్ల బడ్జెట్ ఉన్న రాష్ట్ర ప్రభుత్వం కనీసం ఆ మాత్రం నిధులు ఖర్చు చేయలేదా అని ప్రశ్నించారు. పోనీ మీరు ఖర్చు చేయలేకపోతే వదిలేయండి. మేం వచ్చాక వాటిని పూర్తి చేస్తాం. చంద్రబాబుకు గట్టిగా తగిలేట్టుగా గవర్నర్ దృష్టికి అన్ని విషయాలు తీసుకెళ్లాం. మెడికల్ కాలేజీలు పూర్తి చేస్తే, మాకు క్రెడిట్ దక్కుతుందన్న అక్కసుతో చంద్రబాబు పేదలకు నష్టం చేస్తున్నారు. మరోవైపు ప్రైవేటీకరణతో స్కామ్‌లు చేస్తున్నారు. నిజానికి ఆ మెడికల్ కాలేజీలన్నీ భవిష్యత్‌లో లక్ష కోట్ల ఆస్తి అవుతాయి.

# ఎన్నిక ఏదైనా కారు గుర్తు గెలవాలి...

మొదటి పేజీ తరువాయి

యాదాద్రి భువనగిరి జిల్లాలో పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన భారత రాష్ట్ర సమితి సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌ల సన్మాన కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొని మాట్లాడారు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడానికి జనవరిలో కార్యాచరణ రూపొందిస్తామని ప్రకటించారు. సర్పంచి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అనేక దురాగతాలకు పాల్పడిందని, అయినా చెప్పుకోదగ్గ స్థానాల్లో గెలవలేకపోయారని విమర్శించారు. యాదాద్రి జిల్లాలో వచ్చిన ఫలితాల స్ఫూర్తితో రాబోయే జడ్పీటీసీ, ఎంపీటీసీ, అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థులు ఎవరు నిలిచినా.. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. రేవంత్ సర్కారు అవినీతిలో కూరుకుపోయిందని విమర్శించారు. భారత రాష్ట్ర సమితి సర్పంచ్‌లను వేధింపులకు గురిచేసినా.. అక్రమంగా తొలగించినా.. వారి తరఫున న్యాయపోరాటం చేయడానికి జిల్లా కేంద్రాలలో లీగల్ సెల్ ఏర్పాటు చేసి న్యాయపోరాటం చేస్తామని తెలిపారు. మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిషోర్, చిరుమర్తి లింగయ్య, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, కర్నె ప్రభాకర్ బూడిద బిక్షమయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమ వివాహం..

## కట్నం కోసం భార్యను హతమార్చిన భర్త

మొదటి పేజీ తరువాయి

పోలీసుల కథనం ప్రకారం.. పట్టణంలోని సాయిపూర్‌కు చెందిన పరమేశ్‌తో అనూష(22)కు 8 నెలల క్రితం వివాహమైంది. ఇద్దరూ ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. అనంతరం భర్త, అత్త మామలతో కలిసి ఉంటోంది. కొన్ని రోజులుగా కట్నం తేవాలని అత్త, మామ, భర్త వేధించడం ప్రారంభించారు. 3 రోజుల క్రితం భర్త పరమేశ్ దాడి చేయడంతో అనూషకు గాయాలయ్యాయి. తల్లి, సోదరుడు తీసుకెళ్లి చికిత్స చేయించారు. గురువారం సోదరుడితో కలిసి పుట్టింటికి వెళుతున్న అనూషను పరమేశ్ వచ్చి ఇంటికి తీసుకెళ్లాడు. ఇంటికి వెళ్లాక మరోసారి ఇద్దరూ గొడవ పడ్డారు. భర్త పరమేశ్ తీవ్రంగా కొట్టడంతో అపస్మారక స్థితికి చేరుకుంది. స్థానికులు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. బాధితురాలి సోదరుడి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ఢిల్లీలో ఘనంగా కేంద్రమంత్రి రామ్మోహన్ పుట్టినరోజు వేడుకలు

మొదటి పేజీ తరువాయి

ఈ కార్యక్రమంలో ఎంపీలు లావు శ్రీకృష్ణదేవరాయలు, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, సీఎం రమేశ్, మాగుంట శ్రీనివాసులురెడ్డి, బైరెడ్డి శబరి, శ్రీభరత్, కేశినేని చిన్ని, హరీశ్, అంబికా లక్ష్మీనారాయణ, బీకే పార్థసారథి, బాలశౌరి తదితరులు పాల్గొన్నారు.

# ఇంట గెలిచాం కాబట్టే.. రచ్చ గెలుస్తున్నాం: వెంకయ్యనాయుడు

మొదటి పేజీ తరువాయి

గుడివాడ: ఎవరి కర్తవ్యాన్ని వారు నిర్వర్తిస్తే మన దేశం మరింత ముందుకు వెళ్తుందని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. ఇప్పటికే గణనీయమైన అభివృద్ధిని సాధించిందని చెప్పారు. కృష్ణా జిల్లా గుడివాడలోని ఏఎన్నార్ కళాశాల వజ్రోత్సవ వేడుకల్లో ఆయన మాట్లాడారు.

"ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశం భారత్ అని ఐఎంఎఫ్ నివేదిక ఇచ్చింది. అమెరికాలోని ప్రముఖ వైద్యుల్లో సగం మంది భారతీయులే. ఇంట గెలిచాం.. కాబట్టే రచ్చ గెలుస్తున్నాం. సవాళ్లను గుర్తించి ముందుకెళ్లాలి. సంపద, సంక్షేమం అందరికీ అందాలి. 18 శాతం మంది ఇంకా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నారు.. వారిని ఆదుకోవాలి. ఆర్థికంగా, సామాజికంగా, దౌత్యపరంగా దేశం నూతన శకాన్ని ఆవిష్కరిస్తోంది. 9 ఏళ్ల క్రితం 15 శాతానికే పరిమితైన డిజిటల్ వినియోగం.. నేడు 'డిజిటల్ ఇండియా' కార్యక్రమంతో 48 శాతానికి చేరింది. విద్యార్థులు దీనిపై మరింత దృష్టిపెట్టాలి" అని వెంకయ్యనాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బట్టు దేవానంద్, మాజీ ఎంపీ కావూరి సాంబశివరావు ఎమ్మెల్యేలు వెనిగండ్ల రాము, కామినేని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ మద్యం కేసు..

## జోగి రమేశ్ సోదరులకు దక్కని ఊరట

మొదటి పేజీ తరువాయి

అమరావతి: నకిలీ మద్యం కేసులో వైకాపా నేత, మాజీ మంత్రి జోగి రమేశ్ సోదరులకు ఊరట దక్కలేదు. ఏ2 జగన్‌మోహన్‌రావు, ఏ18 జోగి రమేశ్, ఏ19 జోగి రాము బెయిల్ పిటిషన్లను విజయవాడలోని ఎక్సైజ్ కోర్టు తిరస్కరించింది. కొంతమంది నిందితులకు బెయిల్ మంజూరు చేసింది. నేటితో రిమాండ్ ముగియనుండటంతో జోగి రమేశ్, జోగి రాము సహా 13 మంది నిందితులను అధికారులు కోర్టుకు తీసుకొచ్చారు. ఈనెల 31 వరకు నిందితులకు న్యాయస్థానం రిమాండ్ పొడిగించింది.

# అనకాపల్లిలో పట్టపగలే బ్యాంకు దోపిడీకి విఫలయత్నం

మొదటి పేజీ తరువాయి

దుండగులు పట్టపగలే బ్యాంకులోకి ప్రవేశించి దోపిడీకి యత్నించడంతో ఖాతాదారులు, బ్యాంకు సిబ్బంది తీవ్ర భయాందోళనకు గురయ్యారు. సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా దుండగుల కోసం పోలీసులు గాలిస్తున్నారు.

# ఎంపీటీసీ, జేడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలపై త్వరలో నిర్ణయం

మొదటి పేజీ తరువాయి

బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లను సాధించడంపై శాసనసభ సమావేశాల్లో చర్చించి అన్ని పార్టీల అభిప్రాయం మేరకు ఎంపీటీసీ, జేడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలపై నిర్ణయానికి వస్తామని చెప్పారు. రాష్ట్రంలో 12,728 పంచాయతీలకు గాను 12,702 గ్రామ పంచాయతీలకు మూడు విడతల్లో ఎన్నికలు జరగ్గా, ప్రజాస్వామిక బద్ధంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడం, ప్రజలు స్వేచ్ఛగా తీర్పును ఇవ్వడం అభినందనీయమని అన్నారు. ఈ ఎన్నికల నిర్వహణలో అధికారులు స్వేచ్ఛగా పనిచేశారని అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించినందుకు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు, దామోదర రాజనర్సింహరు, ధనసరి అనసూయ సీతక్కలతో పాటు పలువురు ప్రజాప్రతినిధులతో కలిసి ముఖ్యమంత్రి మీడియా సమావేశంలో మాట్లాడారు.ప్రజా ప్రభుత్వం రెండేళ్ల పరిపాలన తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలతో ప్రజల ముందుకు వెళ్లగా, తమకు 7,527 గ్రామ పంచాయతీల్లో (66 శాతం) ప్రజలు అందించిన ఆశీర్వాదం..

# హెచ్-1బీ దరఖాస్తుదారులకు కష్టకాలం..

మొదటి పేజీ తరువాయి

అమెరికా తీసుకొచ్చిన కొత్త సోషల్ మీడియా వెట్టింగ్ పాలసీతో భారత హెచ్-1బీ దరఖాస్తుదారులకు కష్టకాలం ఎదురైంది. ఈ విధానం వల్ల వీసా కోసం దరఖాస్తుదారులు వచ్చే ఏడాది అక్టోబరు దాకా ఎదురుచూడాల్సిన పరిస్థితి తలెత్తింది. చాలామంది దరఖాస్తుదారుల వీసా అపాయింట్‌మెంట్లు 2026 అక్టోబరు నెలాఖరుకు వాయిదా పడినట్లు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. డిసెంబరు-జనవరిలో జరగాల్సిన హెచ్-1బీ, హెచ్-4 వీసా ఇంటర్వ్యూలను వచ్చే ఏడాది ఫిబ్రవరి-మార్చికి రీషెడ్యూల్ చేసినట్లు ఇటీవల అమెరికా ఎంబసీ అధికారులు వెల్లడించిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ ప్రక్రియ మరింత ఆలస్యమవుతున్నట్లు తెలుస్తోంది. వీరి ఇంటర్వ్యూ తేదీలను ఇప్పుడు అక్టోబరు నెలకు వాయిదా వేసినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. వీసా దరఖాస్తుదారుల సోషల్ మీడియా ఖాతాలను క్షుణ్ణంగా స్క్రీనింగ్ చేసేందుకు అదనపు సమయం పడుతోందని, అందువల్లే ఇంటర్వ్యూలను వాయిదా వేస్తున్నట్లు అమెరికా అధికారులు చెబుతున్నారు. దీంతో దరఖాస్తుదారుల పరిస్థితి గందరగోళంలో పడింది. ఇప్పటికే అమెరికాలో ఉద్యోగాలు సాధించి.. ప్రయాణాల కోసం టికెట్లు బుక్ చేసుకున్నవారు ఇబ్బందులు పడుతున్నారు.

**మరో 20 దేశాలపై ప్రయాణ నిషేధం**

డిసెంబరు 15వ తేదీ నుంచి హెచ్1బీ, హెచ్4 వీసా దరఖాస్తుదారులకు సోషల్ వెట్టింగ్‌ను అమెరికా ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఇందుకు వీలుగా దరఖాస్తుదారులు తమ సోషల్ మీడియా ఖాతాలను ప్రైవేటు నుంచి పబ్లిక్‌కు మార్చుకోవాలని అమెరికా విదేశాంగ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. జాతీయ భద్రతలో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు అగ్రరాజ్యం తెలిపింది.

# 'కర్మశ్రీ'కి మహాత్మా గాంధీ పేరు : మమతా బెనర్జీ

మొదటి పేజీ తరువాయి

జాతీయ ఉపాధి హామీ పథకం పేరును 'వీబీ-జీ రామ్ జీ'గా మార్చడంపై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్రంగా మండిపడ్డారు. కొన్ని రాజకీయ పార్టీలు జాతీయ నాయకులను గౌరవించకపోయినా తాము గౌరవిస్తామని భాజపాను పరోక్షంగా ఉద్దేశిస్తూ అన్నారు. ఈ క్రమంలో తమ రాష్ట్ర ప్రభుత్వ ఉపాధి హామీ పథకం 'కర్మశ్రీ'కి మహాత్మా గాంధీ పేరు పెట్టనున్నామని ప్రకటించారు.

"కేంద్ర ఉపాధి హామీ పథకం పేరు మార్చాలని నిర్ణయించినందుకు సిగ్గుపడుతున్నా. ఎందుకంటే.. నేనూ ఈ దేశ పౌరురాలినే. మనం ఇప్పుడు జాతిపితను కూడా మరచిపోతున్నాం" అని ఓ బిజినెస్ కాంక్లేవ్‌లో దీదీ వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో చేపడుతున్న కర్మశ్రీ పథకానికి మహాత్మా గాంధీ పేరు పెడుతున్నామన్నారు. ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏ స్థానంలో వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్-గ్రామీణ్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపిన నేపథ్యంతో దీదీ ఈ విధంగా మాట్లాడారు.

'జీ రామ్ జీ'కి లోక్‌సభ ఆమోదం.. బిల్లు ప్రతులు చించేసిన విపక్ష ఎంపీలు

జాతీయ ఉపాధి హామీ పథకం కింద రాష్ట్రానికి వచ్చే నిధులను కేంద్రం అడ్డుకుంటోందని ఆరోపించిన దీదీ.. కర్మశ్రీ పథకం కింద లబ్ధిదారులకు 75 రోజులపాటు పనిని కల్పిస్తున్నామన్నారు. భవిష్యత్తులో దీనిని 100 రోజులకు పెంచే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. కేంద్ర నిధులు ఇవ్వనప్పటికీ రాష్ట్ర నిధులతోనే దీనిని కొనసాగిస్తున్నామని చెప్పారు.

# వారికి తాగడానికి నీళ్లే లేవు..

## బాటిళ్లకు నాణ్యత కోసం పిటిషనా? : సుప్రీంకోర్టు

మొదటి పేజీ తరువాయి

దిల్లీ: మంచినీళ్ల బాటిళ్లకు అంతర్జాతీయ నాణ్యతా ప్రమాణాలను పాటించడం లేదంటూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. మన దేశంలోని చాలా ప్రాంతాల్లో ప్రజలకు కనీస తాగు నీరే అందడం లేదని అత్యున్నత న్యాయస్థానం తెలిపింది. ఇది కేవలం 'లగ్జరీ వ్యాజ్యమే' అంటూ పిటిషన్‌ను తిరస్కరించింది.


ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ నాణ్యతా ప్రమాణాలను మెరుగుపర్చేలా ఆదేశాలు జారీ చేయాలంటూ సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలైంది. దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చితో కూడిన ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. "ఇది అర్బన్-రిచ్ మనస్తత్వంతో వేసిన పిటిషనే. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ చాలా మందికి తాగు నీటి సరఫరా సరిగా లేదు. వారు శుద్ధి చేయని జలాలపై ఆధారపడుతున్నారు. ముందు వారి సంగతి ఆలోచిద్దాం. నీళ్ల బాటిళ్ల నాణ్యత గురించి తర్వాత చూద్దాం" అని ధర్మాసనం తెలిపింది.

ఆ గ్రామంలో జనాభా 1500.. 3 నెలల్లో జననాలు 27,000..!

"అమెరికా, జపాన్, ఈయూ మార్గదర్శకాలను మన దేశంలో ప్రవేశపెట్టగలమా? అనే విషయాన్ని మీరు ఆలోచించుకోవాలి. భారత్‌లోని వాస్తవిక పరిస్థితులను తెలుసుకోవాలి. గాంధీజీ దేశానికి వచ్చినప్పుడు.. ఆయన చాలా మారుమూల ప్రాంతాల్లో పర్యటించారు. మీరు కూడా అలా అభివృద్ధికి నోచుకోని ప్రాంతాలను సందర్శించండి. అక్కడి ప్రజలు తాగునీటి కోసం ఎలాంటి ఇబ్బందులు పడుతున్నారో చూడండి. అప్పుడు మీకు మన దేశం అంటే ఏంటో అర్థమవుతుంది" అని పిటిషనర్‌కు సుప్రీం కోర్టు ధర్మాసనం సూచించింది.

# ఛత్తీస్‌గఢ్‌లో ఎదురుకాల్పులు..

## ముగ్గురు మావోయిస్టుల మృతి



చర్ల: ఛత్తీస్‌గఢ్‌లో భద్రతాబలగాలు, మావోయిస్టుల మధ్య గురువారం ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. సుక్మా జిల్లా గొల్లపల్లి అటవీప్రాంతంలో చోటుచేసుకున్న ఈ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు. మృతులను మావోయిస్టు పార్టీ కిష్టారం ఏరియా కమిటీకి చెందినవారిగా గుర్తించారు. మృతి చెందిన వారిలో మద్వి జోగ, సోది బండి, నుప్పో భజ్జీ ఉన్నారు. ఎస్పీ కిరణ్ చవాన్ ఈ ఘటనను ధ్రువీకరించారు. గొల్లపల్లి ప్రాంతంలో మావోయిస్టు కార్యకలాపాలు కొనసాగుతున్నాయనే సమాచారం ఆధారంగా బలగాలు ఆపరేషన్ చేపట్టాయి. అటవీ పర్వత ప్రాంతాన్ని డీఆర్‌జీ సిబ్బంది చుట్టుముట్టారు. ఎదురుకాల్పులు ఇంకా కొనసాగుతున్నట్లు, అనేకమంది మావోయిస్టులు గాయపడినట్లు సమాచారం.

# స్వాధీన ధృవీకరణ పత్రాలు పంపిణీ

**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి (అనపర్తి/రామవరం):** ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆదేశాల మేరకు క్షేత్ర స్థాయిలో అన్ని శాఖల నుండి సమగ్ర సర్వే నిర్వహించి,పరిశీలన చేసి గత 20 ఏళ్ళుగా అనపర్తి మండలం రామవరం ఎస్ సి కాలనీలో నివాసముంటూ ఇళ్ల పట్టాలు పోగుట్టుకున్నవారికి నివేశన స్వాధీన ధృవీకరణ పత్రాలు అందజేయడం జరిగిందని తాహసిల్దార్ అనిల్ కుమార్ తెలిపారు.గురువారం నల్లమిల్లి మూలా రెడ్డి హయాంలో ఇచ్చిన రామవరం ఎస్సి కాలనీలో 20 ఏళ్ళుగా నివాసముంటున్న 32 మంది నివాసితులకు ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి నూతన పట్టాలు అందజేశారు.ఈ సందర్భంగా నూతన పట్టాలు పొందిన నివాసితులు మాట్లాడుతూ ఎటువంటి పత్రాలు లేక ఇబ్బంది పడుతున్న మాకు స్వాధీన ధృవీకరణ పత్రాలను అందజేయడం చాలా సంతోషంగా ఉందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి చేసిన మేలు ఎప్పటికీ మర్చిపోలేమని నిజమైన నాయకుడు,పనిచేసే నాయకుడు రామకృష్ణారెడ్డి అంటూ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గిరడా గంగాభవాని, మాజీ సర్పంచ్ తేనెల శ్రీను, నల్లమిల్లి సుబ్బారెడ్డి, నల్లమిల్లి గోపాలకృష్ణారెడ్డి,రావాడ నాగు తదితరులు పాల్గొన్నారు.





# మీరు బిఆర్ఎస్ లో కొనసాగుతున్నారా?

- అయితే 21న నిర్వహించనున్న బిఆర్ఎస్ సమావేశానికి హాజరు కావాలి
- బిఆర్ఎస్ బి ఫాంపై గెలుపొంది, కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నారు
- లేకపోతే మీ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి
- ఎన్నికలు వస్తే నీ సంగతి తెలుస్తుంది
- బిఆర్ఎస్ నాయకులు మాచర్ల భద్రయ్య



**తెలంగాణ తెలుగు వెలుగు కూకట్ పల్లి** భారత రాష్ట్ర సమితిలో ఎమ్మెల్యేగా గెలుపొంది కాంగ్రెస్ పార్టీలో చేరి ప్రజలను తప్పుదోవ పట్టించడమే కాక ఏకంగా స్పీకర్ ని తప్పుదోవ పట్టించిన ఘనత శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరికపూడి గాంధీకే దక్కుతుందని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాచర్ల భద్రయ్య అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత రాష్ట్ర సమితిలో గెలుపొందిన ఐదు మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరి కాంగ్రెస్ పార్టీలో చేరి అధికార పార్టీకి అడుగులకు మడుగులుతుండగా బిఆర్ఎస్ స్పీకర్ కి ఫిర్యాదు చేసిందని తెలిపారు. అయితే రాజ్యాంగ విలువలను, ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బతీసే విధంగా తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ కాంగ్రెస్ లో చేరిన ఆరికపూడి గాంధీకి కాంగ్రెస్ ప్రభుత్వం పిఏసి చైర్మన్ పదవి ఇచ్చిందన్నారు. ఆ పదవిలో కొనసాగుతూనే ఉండగా ఇంకా అరికెపూడి గాంధీ బిఆర్ఎస్ లోనే ఉన్నారని స్పీకర్ ప్రకటించడం ఎంతవరకు సమంజసం అన్నారు. ఆరికపూడి గాంధీకి నిజంగా చీము, రక్తం ఉంటే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసే గెలిచే దమ్ముందా అని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమకారులుగా తాము ఆరికపూడి గాంధీ విషయంలో ప్రజలకు వద్దకు వెళ్లి ఆయన నిజ స్వరూపాన్ని తెలియజేస్తామని రాబోయే గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో శేరిలింగంపల్లి నియోజకవర్గం లో అన్ని కార్పొరేటర్ సీట్లు టిఆర్ఎస్ పార్టీ గెలుపొందడం ఖాయమని మాచర్ల భద్రయ్య ధీమా వ్యక్తం చేశారు.

# ప్రతి పక్షానికి పని లేక కోటి సంతకాల సేకరణ

- తప్పుడు ప్రచారం తో రైతుల్లో గందరగోళం సృష్టిస్తున్న వైసిపి: ఎమ్మెల్యే నల్లమిల్లి



**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి/ రాజమహేంద్రవరం):** అసత్యాలు ప్రచారం చేయడంలో జగన్మోహన్ రెడ్డి దిట్టని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు.గురువారం రాజమహేంద్రవరం ప్రెస్ క్లబ్ లో ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ యూరియా సరఫరా లేదంటూ ప్రచారం లేదంటూ తప్పుడు ప్రచారం చేసి రైతుల్లో గందరగోళం సృష్టించడం,వైద్య కళాశాలలు పి పి పి పద్ధతిలో ప్రైవేటీకరణ చేస్తున్నారని, చక్కగా కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు అంశాన్ని కూడా తప్పుడుగా చిత్రీకరించడం జరుగుతుందని తెలిపారు. కోటి సంతకాల సేకరణ అంటూ మొదలెట్టి కుడి, ఎడమచేత్తో సంతకాలు పెట్టలేక చస్తున్నామంటూ వైసీపీ నేతలే విసుక్కుంటున్నారని ఎమ్మెల్యే చెప్పారు. 17 మెడికల్ కళాశాల లకు వార్షిక నిర్వహణకు ఒక్కొక్క కళాశాలకు రూ. 100 కోట్లు చొప్పున 17 మెడికల్ కాలేజీలకు 1700 ఓట్లు అవసరం అవుతుందని ఇంత మొత్తం ప్రభుత్వం భరించలేని పరిస్థితిలో ఉన్నందున ప్రైవేట్ భాగస్వామ్యం తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఎమ్మెల్యే వివరించారు. కేంద్ర ప్రభుత్వం, వైద్యారోగ్య శాఖ సాధ్యం కాదని చెప్పినా 2020 లో కళాశాలలకు అప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి శంకుస్థాపన చేశారని శంకుస్థాపన చేశారని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి విమర్శించారు. కనీసం రూ. 5 వేల కోట్లు అవసరం అవుతుందని అంత మొత్తం సేకరించడం సాధ్యం కాక నిపుణుల సలహా తీసుకుని రాష్ట్ర ప్రభుత్వం పిపిపి మోడల్ లో ముందుకి వెళ్లాలని నిర్ణయించిందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తెలిపారు. ఇన్ని విషయాలు స్పష్టంగా చెబుతున్నప్పటికీ ప్రతిపక్షానికి ఏ కార్యక్రమం లేక కోటీ సంతకాల సేకరణ అంటూ హడావిడి చేస్తుందని ఎమ్మెల్యే నల్లమిల్లి విమర్శించారు. ఇక రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు 50 లక్షల టన్నులు కొనుగోలు చేయాలనే లక్ష్యంతో ఉందని మంగళవారం నాటికి 25 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని ఎమ్మెల్యే వివరించారు. రైతాంగానికి ఇటువంటి యూరియా కొరత లేదని మీకు ఏ సమయానికి యూరియా అవసరమో ఆ సమయానికి అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎమ్మెల్యే చెప్పారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం, శాస్త్రవేత్తలు యూరియా,క్రిమిసంహారిక మందుల వాడకాన్ని తగ్గించాలని సూచించడం జరుగుతుందని తెలిపారు. నానో యూరియా కేంద్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువస్తుందని అందువలన రైతులు కూడా శాస్త్రవేత్తల సూచనలు గమనించి సేంద్రియ వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని ఎమ్మెల్యే నల్లమిల్లి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కూటమి నేతలు సిరసపల్లి నాగేశ్వరరావు,రావాడ నాగు,ఆళ్ళ గోవిందు,గొల్లు హేమ తులసి, గిరడా గంగాభవాని, ప్రసాద్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# మాజీ హెూం శాఖ మంత్రి సబిత ఇంద్రారెడ్డి నీ కలిసిన మహాలింగాపురం మాసన్న గారి రాఘవేందర్ రెడ్డి సర్పంచ్



**తెలుగు వెలుగు డిసెంబర్ 18**
మహాలింగాపురం గ్రామపంచాయతీ ఎన్నికల్లో టి ఆర్ ఎస్ పార్టీ తరపున ఎన్నికల పోటీ చేసి విజయం సాధించిన మాసన్నగారి రాఘవేందర్ రెడ్డి గెలిచిన సందర్భంగా ఈరోజు మాజీ మంత్రి సబితా ఇంద్ర రెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది కార్యక్రమంలో సర్పంచ్ ఆధ్వర్యంలో యువకులు 50 మంది టిఆర్ఎస్ పార్టీలో కలవడం జరిగింది మాజీ డైరెక్టర్ నల్లల శ్రీకాంత్ ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి ఏఎంసి చైర్మన్ బద్దం శశిధర్ రెడ్డిమాజీ ఎంపిటిసి యాదగిరి లక్ష్మీ నరసింహ రెడ్డి నాయకుడు కుమార్ మాజీ ఎంపీటీసీలు మరియునాయకులు పాల్గొన్నారు

# కెపిహెచ్బి కాలనీలో గబ్బర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన జనసేన నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్‌పల్లి నియోజకవర్గంలోని కేపీహెచ్‌బీ కాలనీ 5వ ఫేజ్ లోధా అపార్ట్మెంట్ ప్రక్కన ఉన్న జిహెచ్ఎంసి గ్రౌండ్ లో గబ్బర్ స్పోర్ట్స్ శేషబాబు, తుంగల నాయుడు, విష్ణు తేజ,శంకర్ , శ్రీకాంత్ మరియు విన్నకోట వారి ఆహ్వానం మేరకు, గబ్బర్ ప్రీమియర్ లీగ్ సీజన్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ జెఎన్‌టియు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ మౌనికారెడ్డి నందకుమార్ తదితరులు పాల్గొన్నారు. క్రికెట్ టోర్నమెంట్ ను ప్రేమకుమార్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం నిర్వాహకులు వారికి పూల గుచ్ఛం ఇచ్చి శాలువతో సత్కరించారు.
ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ యువతను క్రీడల వైపు ప్రోత్సహించే ఇలాంటి టోర్నమెంట్లు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉంచి ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చే మార్గమని అన్నారు. అలాగే కాలనీ స్థాయిలో నిర్వహించే ఇటువంటి జిపిఎల్ క్రీడా కార్యక్రమాలు, మరికొన్ని సంస్థలు వివిధ క్రీడలను నిర్వహిస్తూ సమాజంలో స్నేహభావం, సామాజిక బాధ్యతను పెంపొందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, వేముల మహేష్, కలిగినీడి ప్రసాద్, పోలేబోయిన శ్రీనివాస్, పులగం సుబ్బు, బండిరెడ్డి గోపి , పి. గోపి, క్రీడాభిమానులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిజెపి నేత దానబోయిన నర్సింగరావు పుట్టినరోజు వేడుకలు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
వివేకానంద నగర్ డివిజన్ బిజెపి మాజీ అధ్యక్షులు సీనియర్ నాయకులు దానబోయిన నర్సింగ్ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావుని మర్యాదపూర్వకంగా వారి కార్యాలయంలో కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం రాజేశ్వరరావు నర్సింగ్ రావును శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు నాగరాజు, శంకర్ రెడ్డి, ప్రశాంత రావు, మంజునాథ్, ఫణీంద్ర శర్మ, సాయి ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





# బెల్లంపల్లి ఎమ్మెల్యే సాక్షిగా బహిరంగంగా కొట్టుకున్న రెండు వర్గాలు.

## - మౌనం వహించిన ఎమ్మెల్యే



తెలుగు వెలుగు ప్రతినిధి మంచిర్యాల జిల్లా డిసెంబర్ 18
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన నూతనంగా ఎంపికైన సర్పంచుల సన్మాన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుల మధ్య ఓ వర్గం కాంగ్రెస్ నాయకులు తేజ పైకి వస్తుండగా మరొక వర్గం నాయకులు వారిని తోసేశారు ఎమ్మెల్యే నూతన సర్పంచులను సన్మానిస్తుండగా గొడవ జరగడంతో కార్యక్రమం కొద్దిసేపు ఆపేశారు. ప్రముఖ కాంగ్రెస్ నాయకులు వచ్చి వారితో మాట్లాడి ఇరువార్గాలతో మాట్లాడి గొడవను సది మనిగేలా చేశారు ఇలా రోడ్డుపై కాంగ్రెస్ నాయకులు కొట్లాడుకోవడం చూసిన జనాలు, సర్పంచులు కాకముందే ఇలా గొడవలు జరుగుతే రేపు గ్రామాల అభివృద్ధి ఎలా చేస్తారు అని చర్చించుకున్నారు

# రీసైక్లింగ్ తో చెట్లు పరిరక్షించుకోవచ్చు:ఎస్ ఆనందరావు



**తెలుగు-వెలుగు,తూ.గో జిల్లా ప్రతినిధి(అనపర్తి,కొమరిపాలెం)** పర్యావరణ పరిరక్షణకు చిన్నారులు క ృషి చేశారని ఏజీఎస్ ఐటీసీ వావ్ డిస్ట్రిక్ కో-ఆర్డినేటర్ ఎస్ ఆనందరావు అన్నారు. గురువారం బిక్కవోలు మండలం కొమరిపాలెం విద్యార్థులు పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సాయం అందించడానికి వారు సేకరించిన పాత పేపర్లు, పనికిరాని వస్తువులను ఏజిఎస్ నిర్వహకులకు అందజేశారు. ఈ సందర్రేగా ఆయన మాట్లాడుతూ ఒక టన్ను పేపరు తయారు కావాలంటే 17 చెట్లు అవసరం అని, ప్రతి ఒక్కరూ రీసైక్లింగ్ కు సహకరిస్తే చెట్లు కాపాడుకోవచ్చని అన్నారు.అనంతరం వివిధ అంశాల్లో ఉత్తమంగా నిలిచిన విద్యార్థులకు మెడల్,బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలోని కొమరిపాలెం శ్రీరామ ఇంగ్లీషు మీడియం పాఠశాల కరస్పాండెంట్ కర్రి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకింగ్ వ్యవస్థలో సహకార పట్టణ బ్యాంకుల పాత్ర కీలకం



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్ 18 :** భారతీయ బ్యాంకింగ్ వ్యవస్థలో సహకార పట్టణ బ్యాంకులు కీలకమైన పాత్ర వహిస్తున్నాయని బజరంగ్ సేన రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. ఆర్. లక్ష్మణ్ రావు అన్నారు. మహేష్ కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ కు జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన నూతన కార్యవర్గాన్ని ఆయన సత్కరించారు. కార్యక్రమంలో మహేష్ బ్యాంక్ మాజీ చైర్మన్ రమేష్ బంగ్, గోవింద్ రాఠీ, వై. క ృష?, శివలాల్, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

# విమర్శల "డోసు" పెంచిన డాక్టర్



**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి):** మండపేట రూరల్ మండలం ద్వారపూడి సమీపంలో గల వేములపల్లి లో సుమారు 10 ఎకరాల అసైన్డ్ భూమి అక్రమంగా కబ్జా చేసి పౌల్ట్రీ ఏర్పాటు చేయడం ద్వారా ఎమ్మెల్యే నల్లమిల్లి రామక ృషా?రెడ్డి వందల కోట్ల రూపాయలు సంపాదించుకున్నారని అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆరోపించారు.గురువారం మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దిన కాలేజీ పై ఆక్రమణలు జరిగాయంటూ బెదిరించడం ఎమ్మెల్యే కి తగదని హితవు పలికారు.అంతేకాక అక్కడ నాటిన నక్షత్ర మొక్కలపై కూడా పలు విషయాలు మాజీ ఎమ్మెల్యే ప్రస్తావించారు.కళాశాల,ఆసుపత్రి వద్ద ఆక్రమణలు ఉంటే అధికారంలో ఉన్నారు కదా చర్యలు తీసుకోమని సలహా ఇచ్చారు.అంతే కానీ అరిగిపోయిన గ్రామఫోన్ రికార్డులా రెండు సంవత్సరాల నుండి అవే ఆరోపణలు చేస్తున్నారంటూ మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు.అక్రమాలకు పాల్పడిన వ్యక్తి ఇప్పుడు నీతులు చెప్పడం విడ్డూరంగా ఉందని ఆయన వ్యాఖ్యానించారు.అధికార బలం ఉందని అబద్ధపు ప్రచారాలు తగవని మాజీ ఎమ్మెల్యే హితవు పలికారు.ఇలా ఎమ్మెల్యే పై మాజీ ఎమ్మెల్యే తీవ్ర విమర్శలు చేసి తమ విమర్శల డోస్ పెంచడం విశేషం.

# వార్డు మెంబర్‌గా గెలిచిన ట్రాన్స్ జెండర్

: ట్రాన్స్ జెండర్ అంటే.. గృహప్రవేశాలు, శుభకార్యాలలో, రోడ్లపై వాహనాలు ఆపి డబ్బులు వసూలు చేస్తారని అంతా భావిస్తారు. కానీ, తాము ప్రజా సేవలోనూ ముందుంటామని ఈ ట్రాన్స్‌జెండర్ నిరూపిస్తున్నారు. పంచాయితీ ఎన్నికల్లో నిలవడమే కాకుండా.. జయకేతనం ఎగురవేశారు.నాగర్ కర్నూల్ జిల్లా చారగొండ మండలంలో మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా చారకొండ గ్రామపంచాయతీకి ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో 11వ వార్డు అభ్యర్థిగా పోటీ చేసిన ట్రాన్స్ జెండర్ నందిని ఎన్నికయ్యారు. ఈ పంచాయతీలో 12 వార్డులకు గాను 11వ వార్డుకు ఎస్సీ జర్నరల్ కేటాయించారు. ఈ వార్డు నుంచి కాంగ్రెస్ మద్దతుతో నందిని, బీఆర్ఎస్ నుంచి పెద్దాపూర్ వెంకటయ్య, బీఎస్పీ నుంచి మల్లేష్ పోటీ పడ్డారు. ఈ వార్డులో మొత్తం 372 ఓటర్లు ఉన్నారు. బుధవారం వెల్లడైన ఫలితాలలో నందిని.. బీఆర్ఎస్ అభ్యర్థిపై 64 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఆమె గెలుపుపై
గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన నందిని.. ట్రాన్స్‌జెండర్ మహిళలు ఓన్లీ నూతన గృహప్రవేశాలప్పుడు, శుభకార్యాలలో డబ్బులు వసూలు చేస్తారనే భావన ప్రజల్లో ఉంటుంది. కానీ, డబ్బులు వసూళ్లకే పరిమితం కాకుండా అన్నిట్లో మేమున్నామని చాటిచెప్పాలనే తన లక్ష్యమన్నారు. తనను ఆదర్శంగా తీసుకొని ట్రాన్స్‌జెండర్ మహిళలు అన్నింట్లోనూ ముందుండాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ నా సేవలు గుర్తించి అవకాశం కల్పించిందని.. తనను గెలిపించిన గ్రామ ప్రజలకు నందిని కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచిన గ్రామ ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ.. గ్రామ అభివృద్ధి కోసం తోడ్పడతానన్నారు.

# బెల్లంపల్లి నియోజకవర్గం బోయపల్లి గ్రామానికి అందని మిషన్ భగీరథ నీళ్లు

- తాగునీరు లేక అవస్థలు పడుతున్న గ్రామ వాసులు

**మంచిర్యాల జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్ 18.**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రానికి సుమారు ఏడు కిలోమీటర్ల దూరంలో, జాతీయ రహదారి-363 సమీపంలో ఉన్న తాండూర్ మండలంలోని బోయపల్లి గ్రామ దళితవాడలో మిషన్ భగీరథ పథకం ద్వారా తాగునీరు అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.
లక్షల రూపాయలు వెచ్చించి మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్, ఇంటింటికీ పైప్‌లైన్లు, నల్లాలు ఏర్పాటు చేసినప్పటికీ చుక్క తాగునీరు సరఫరా కావడం లేదు. దీంతో దళితవాడ ప్రజలు ఇప్పటికీ బోరు నీరుపైనే ఆధారపడాల్సిన దుస్థితి నెలకొంది.
అధికారుల పర్యవేక్షణ లోపం, కింది స్థాయి సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా మిషన్



భగీరథ నీరు దళితవాడకు అందడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ వాడలో 50కి పైగా నివాస గ ృహాలు ఉండగా, సుమారు 250 మంది దళితులు నివసిస్తున్నారు. అయినప్పటికీ, మిషన్ భగీరథ 20 కిలోలీటర్ల సామర్థ్యంతో నిర్మించిన వాటర్ ట్యాంక్ ఉపయోగం లేకుండా వ ృథాగా నిలిచిపోయింది.
దళితవీధుల్లో మురికి కాలువల మధ్యగానే తాగునీటి పైప్‌లైన్లు అస్తవ్యస్తంగా వేయడంతో పాటు, వాటర్ ట్యాంక్‌ను చాలా కాలంగా శుభ్రపరచకపోవడం మరో సమస్యగా మారింది. ఒకవైపు పైప్‌లైన్ల నుంచి నీరు నల్లాల్లోకి రావడం లేదని, మరోవైపు ఇళ్లలో ఏర్పాటు చేసిన మిషన్ భగీరథ నల్లాలు నిరుపయోగంగా మూలన పడి ఉన్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
ఇక తప్పనిసరి పరిస్థితుల్లో గతంలో ఏర్పాటు చేసిన విద్యుత్ బోర్ల నుంచి వచ్చే నీటినే తాగుతుండటంతో అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని, మోకాళ్ల నొప్పులు, కీళ్ల వ్యాధులు తదితర రోగాల బారిన పడుతున్నామని దళితవాడ వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.
ఈ దురరే పరిస్థితులపై గతంలో మిషన్ భగీరథ అధికారులు, గ్రామపంచాయతీ అధికారులకు పలుమార్లు విన్నవించినప్పటికీ తమ వాడను పట్టించుకోలేదని దళితులు వాపోతున్నారు. దళితవాడతో పాటు గ్రామంలోని ఇతర వాడల్లో కూడా ఇదే పరిస్థితి నెలకొని ఉందని గ్రామస్తులు పేర్కొన్నారు.
ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి బోయపల్లి దళితవాడకు మిషన్ భగీరథ తాగునీరు సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని, మురికి కాలువల్లో వేసిన పైప్‌లైన్లను తొలగించి శాస్త్రీయంగా కొత్త పైప్‌లైన్లు ఏర్పాటు చేసి, శుద్ధమైన తాగునీరు అందేలా చూడాలని దళితవాడ ప్రజలు కోరుతున్నారు.

# ఎల్లమ్మబండ దీనబంధు కాలనీలలో ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

కూకట్‌పల్లి ఎల్లమ్మ బండ దీనబంధు కాలనీలో శ్రీనివాస్ గురుస్వామి, స్వామి వినోద్ గురుస్వామిల ఆధ్వర్యంలో నిర్వహించిన మహా పడిపూజ మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ పవిత్ర కార్యక్రమానికి భక్తులు భారీ సంఖ్యలో హాజరై అయ్యప్ప స్వామి నామస్మరణతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించారు. ఈ సందర్భంగా వారి ఆహ్వానం మేరకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు మహా పడిపూజ మహోత్సవంలో పాల్గొని అయ్యప్ప స్వామి దివ్య దర్శనం గావించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గురుస్వాముల ఆశీస్సులు తీసుకొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు.
ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ
ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో శాంతి ఐక్యతను పెంపొందిస్తాయని అయ్యప్ప స్వామి కృపతో ప్రతి భక్తుని జీవితంలో సుఖశాంతులు నెలకొనాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు, భక్తులు, కాలనీ పెద్దలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని మహా పడిపూజ మహోత్సవాన్ని విజయవంతం చేశారు.

# పేదల గుడిసెలపై ప్రతాపమా..

- ఎమ్మెల్యే గాంధీ తీరుపై మరో ఎమ్మెల్యే మాధవరం క ృషారావు నిప్పులు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

అభివ ృద్ధి పేరిట పేదల ఇళ్లను కూల్చివేయడం అమానుషమని, ఎమ్మెల్యేగా ఉండి ప్రజలను కాపాడాల్సింది పోయి దగ్గరుండి ఇళ్లను కూల్చివేయడం అరికెపూడి గాంధీ వైఫల్యానికి నిదర్శనమని కూకట్‌పల్లి ఎమ్మెల్యే, శేరిలింగంపల్లి బిఆర్ఎస్ ఇంచార్జ్ మాధవరం క ృషా?రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండలో 100 ఫీట్ల రోడ్డు విస్తరణలో భాగంగా కూల్చివేసిన ఇళ్లను గురువారం ఆయన 124 ఆల్విన్ కాలనీ డివిజన్ ఇన్చార్జి బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు



ఆధ్వర్యంలో బి.ఆర్.ఎస్ పార్టీ శ్రేణులతో కలసి సందర్శించారు. బాధితులను పరామర్శించి, వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.
ఈ సందరరేగా ఎమ్మెల్యే మాధవరం క ృషా?రావు మాట్లాడుతూ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ తీరుపై మండిపడ్డారు. ఎల్లమ్మబండ ప్రభుత్వ భూమి అని, అక్కడ నివసిస్తున్న వారు నిరుపేదలని గాంధీకి తెలియదా అని ప్రశ్నించారు.
గతంలో ఎన్నోసార్లు ఈ విషయాన్ని ఆయనే ప్రస్తావించారనీ ఇప్పుడు స్వయంగా ఆయనే రంగంలోకి దిగి నిరుపేదల నీడను దూరం చేయడం ఏ రకమైన రాజకీయం అని ప్రశ్నించారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉండి ప్రజలకు న్యాయం చేయాల్సింది పోయి, కక్షపూరితంగా వ్యవహరించడం సరికాదని అన్నారు.
రోడ్డు విస్తరణకు తాము వ్యతిరేకం కాదని, అయితే దానికి ఒక పద్ధతి ఉండాలని మాధవరం క ృషా?రావు స్పష్టం చేశారు.
సెంటర్ పాయింట్ ఎక్కడ, రోడ్డు మధ్య భాగాన్ని ప్రామాణికంగా తీసుకోకుండా, ఇష్టారాజ్యంగా మార్కింగ్‌లు ఇచ్చి ఇళ్లను కూల్చడం వెనుక అంతర్యమేమిటని నిలదీశారు. ముందుగా ప్రజాభిప్రాయం సేకరించి, బాధితులకు తగిన నష్టపరిహారం చెల్లించిన తర్వాతే పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఏమీ ఇవ్వకుండా పేదలను రోడ్డున పడేస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు.
స్థానిక ఎమ్మెల్యే, కార్పొరేటర్లు తమ పద్ధతి మార్చుకోకపోతే బిఆర్ఎస్ పార్టీ తరపున పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని మాధవరం క ృషా?రావు హెచ్చరించారు. అధికారులు కూడా అధికార పార్టీ నేతల ఒత్తిళ్లకు తలొగ్గి అక్రమంగా వ్యవహరిస్తే చట్టపరమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. పేదల జోలికి వస్తే సహించేది లేదనీ వారి బాగోగుల కోసం మేము ఎంతటి పోరాటానికైనా సిద్ధం అని స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రంగారావు, గొట్టిముక్కల భాస్కర్ రావు, రాములు గౌడ్, జనార్దన్ రావు, నాగేశ్వరరావు, కళ్యాణ్, సమ్మద్, జగదీష్, మాధవరెడ్డి, రాజన్న, ఖాజా, చాంద్, రహీం, శ్రీనివాస్, ఐలయ్య గౌడ్, రాజు, మున్నీర్, స్వరూప రాణి, గణిత, ధనలక్ష్మి, దేవి రెడ్డి, లక్ష్మి, మహముద తదితరులు పెద్ద సంఖ్యలో బాధితులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు కాలు జారిపడి మేస్త్రి మృతి

**తెలుగు వెలుగు డిసెంబర్ 18**





భవన నిర్మాణంలో పనిచేస్తున్న ఓ మేస్త్రి ప్రమాదవశాత్తు కాలు జారీ కిందపడి మృతి చెందిన సంఘటన గురువారం శంకర్ పల్లి పట్టణంలో చోటుచేసుకుంది. శంకర్పల్లి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం... పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన అనరులోహక్ (31) ఏడు నెలల క్రితం బతుకుదెరువు నిమిత్తం తన అన్న తో కలిసి శంకర్ పల్లి కి వచ్చాడు. అప్పటినుంచి మేస్త్రి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. గురువారం పట్టణంలోని శాంటమ్ హోమ్స్ ( sanctum homes ) లో సీలింగ్ పనులు చేస్తుండగా.. ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడ్డాడు. చికిత్స కోసం మొదట శంకర్పల్లిలోని లలిత హాస్పిటల్ కి తర్వాత మెరుగైన వైద్యం కోసం పటాన్చెరు తరలించారు. పరిశీలించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. భవన నిర్మాణంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా తన సోదరుడి మృతి కారణమైన యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని మృతుడి అన్న ఫిర్యాదు చేసాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఏసుక్రీస్తు బోధనలు మానవాళికి అనుసరణీయం...

- టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**



ఏసుక్రీస్తు బోధనలు ప్రపంచ మానవాళికి అనుసరణీయమని టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. భరత్ నగర్ కాలనీలోని యువసేన గ్రౌండ్ లో యునైటెడ్ క్రిస్టియన్ వెలేరే సొసైటీ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు బండిరమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ శాంతి కోసం ఏసు క్రీస్తు తన జీవితాన్ని త్యాగం చేశారని ఆయన జీవితం ప్రతి ఒక్కరికి అనుసరణీయమన్నారు. ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల్లో జరిగే అతిపెద్ద పండుగ క్రిస్మస్ అన్నారు. నిర్వాహకులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందరరేగా క్రిస్టియన్ సోదరులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు దీపక్ జాన్, తూము వేణు, నయీమ్, మోసిన్, జగదీష్ ,వెంకటేష్, జాస్పర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# బూచినేల్లి పారిశ్రామిక ప్రాంతంలో రోడ్లను తక్షణమే వేయాలి

- గుంతల మయంగా మారిన రోడ్లతో ప్రమాదాలకు గురవుతున్న కార్మికులు
- కనీస వసతులు కల్పించడంలో విఫలమవుతున్న పాలకులు

**జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్ :18**

జహీరాబాద్ మండలంలోని బూచినేల్లి పారిశ్రామిక ప్రాంతం మహీంద్రా వెండర్ పార్కులో పూర్తిస్థాయిలో రోడ్లు గుంతల మయంగా మారడంతో కార్మికులు డ్యూటీకి వెళ్లేందుకు వచ్చి వెళుతున్న కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నారని, ఇప్పటికే కొంతమంది కార్మికులు ప్రమాదాలకు గురై హాస్పిటల్ పాలయ్యారని, ఈ విషయమై అనేకసార్లు విన్నవించిన సమస్య పరిష్కరించకపోవడం సరైన పద్ధతి కాదని తక్షణమే కొత్త రోడ్లు వేయాలని సిఐటియు జహీరాబాద్ పారిశ్రామిక క్లస్టర్ కన్వీనర్




మహిపాల్ డిమాండ్ చేశారు. ఈరోజు ఈ సమస్యపై బుచినెల్లి ఇండస్ట్రియల్ ఏరియాలో సిఐటియు ఆధ్వర్యంలో పర్యటించడం జరిగింది. ఈ సందరరేగా సిఐటియు జహిరాబాద్ పారిశ్రామిక క్లస్టర్ కన్వీనర్ మహిపాల్ మాట్లాడుకు టీజీఐఐసీ పరిధిలోకి వచ్చే ఈ మహీంద్రా వెండర్ పార్కులో అనేక రకాల పరిశ్రమలు ఉన్నాయని వేల మంది కార్మికులు రోజువారిగా డ్యూటీలకు వస్తూ వెళ్తూ ఉంటారని ఫస్ట్ షిప్టు వచ్చే కార్మికులు సెకండ్ షిఫ్ట్ అయ్యి వెళ్లే కార్మికులు నైట్ షిఫ్ట్ కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని రోడ్లు పూర్తిగా గుంతల మయంగా మారడంతో కింద పడి కార్మికులు ప్రమాదాలకు గురై హాస్పిటల్ లో పాలవుతున్నారని అయినా టీజీఐఐసి అధికారులు పాలకులు పట్టించుకోకపోవడం సరైనది కాదని, ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకొని ఈ సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్య కొన్ని వేల మందిదీ అయినా కూడా పట్టించుకోకపోవడం దారుణమని, తక్షణమే సమస్య పరిష్కారం చేయాలని లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు ఉద ృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పరిశ్రమల %జ×ుఖ% నాయకులు సందీప్ రెడ్డి నరేష్ నారాయణ కిరణ్ బాలాజ్ మహా లింగ శివరామరాజు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎమ్మెల్యే క ృషారావుకు అధికారంలో ఉన్నప్పుడు ఐడిపిఎల్ భూ కబ్జా గుర్తుకు రాలేదా...

- మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఐడిపిఎల్ భూ కబ్జా బాగోతాలపై విచారణ జరగకుండా చేసింది కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం క ృషా?రావే అని ఇప్పుడు అధికారం పోయి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తన బండారం ఎక్కడ బయట పడుతుందోనని ముందుగానే గుమ్మడికాయల దొంగ ఎవరంటే సంకలు గుద్దుకున్నట్లు ఎమ్మెల్యే తానే ఐడిపిఎల్ భూములపై ముందుగా అధికారులకు లేఖ రాశానని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి



ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఐడిపిఎల్ భూ అక్రమాలపై మొదటగా ఫిర్యాదు చేసి విచారణ చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన అధికారులను కోరింది తానేనని పేర్కొన్నారు. భూ ఆక్రమణలు జోరుగా సాగుతున్న సమయంలోనే తేదీ 13-09-2021న అప్పటి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కు, తేదీ 22-10-2021న మల్కాజిగిరి రెవెన్యూ డివిజనల్ అధికారికి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చెయ్యడం జరిగిందని పేర్కొన్నారు. అధికారులు పూర్తిస్థాయి విచారణ చేపడితే ఎమ్మెల్యే భూభాగోతం బయటపడటం ఖాయమని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో ఉన్నప్పుడు కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం క ృషా?రావుకు ఎమ్మెల్సీ కవితకు మధ్య జరిగిన ఒప్పందాలు ఏమి జరిగాయో ఎమ్మెల్యేనే చెప్పాలని కోరారు. ఎమ్మెల్సీ కవిత ఐడిపిఎల్ భూకబ్జా విషయాన్ని అప్పుడు ఎందుకు ఎమ్మెల్యే బయటకు చెప్పలేదని పేర్కొన్నారు. ఇద్దరి మధ్యా బేరసారాలు బెడిసి కొట్టడంతోనే ఐడిపిఎల్ భూకబ్జా బండారం బయట పడిందని పేర్కొన్నారు.

# డి.సి.సి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ధర్నా కార్యక్రమము...

- నేషనల్ హెరాల్డ్ కేసులో గత పదేళ్ళుగా సోనియా, రాహుల్ లను వేధిస్తున్నందుకు నిరసన...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

సోనియాగాంధీ, రాహుల్ గాంధీలపై ఈడీ కేసులను కోర్టు తప్పు పట్టినందుకు గాను గురువారం గాంధీభవన్లో తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఖైరతాబాద్ డిసిసి అధ్యక్షులు మోతే రోహిత్ లతో కలిసి ధర్నా కార్యక్రమంలో టిపిసిసి ఉపాధ్యక్షుడు జహీరాబాద్ పార్లమెంటు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, టిపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేషన్ల చైర్మన్లు యువజన కాంగ్రెస్ నాయకులు,ఎన్.ఎస్.యు. ఐ నాయకులు, మైనార్టీ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మహాత్ముడిని అవమానించారు

- రాష్ట్రాలపై భారం మోపేలా బిల్లు: ప్రయాంక

**న్యూఢిల్లీ,డిసెంబర్18**

మహాత్మాగాంధీని అవమానించేందుకే కొత్తగా జి రామ్ జీ బిల్లును తీసుకుని వచ్చారని కాంగ్రెస్ ఎంపి ప్రియాంకగాంధీ ఆరోపించారు. సభ వాయిదా పడిన తరువాత పార్లమెంట్ వెలుపల ప్రియాంక గాంధీ వాద్రా మీడియాతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీ రామ్‌జీ బిల్లును ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయన్నారు. 'బిల్లులోని వివరాలను చదివిన ఎవరికైనా గ్రామీణ ఉపాధి హామీ పథకం ఎలా పూర్తి కాబోతోందో అర్థమవుతుంది. ఈ బిల్లు వలన రాష్ట్రాలపై మరింత ఆర్థిక భారం పడనుంది. రాష్ట్రాలు ఆర్థికంగా ఇబ్బంది పడే అవకాశం ఉంది. నరేగా పథకం పేదలకు అండగా ఉండేది. కానీ, ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన బిల్లు పేదలకు పూర్తి వ్యతిరేకంగా ఉంది.' అంటూ కేంద్ర ప్రభుత్వం తీరుపై ప్రియాంక తీవ్ర విమర్శలు చేశారు.

# విజయ డంకా మోగించిన అశోక్

**- కాంగ్రెస్ను ఖతం చేయడంలో ఫలించిన వ్యూహం**
**- అశోక్ అన్న గెలుపులో కీలక పాత్ర పోషించిన అరెల్లి రమేష్( బిఆర్ఎస్ యంగ్ లీడర్)**



**తెలుగు వెలుగు ఇల్లంతకుంట ప్రతినిధి, డిసెంబర్ 18, 2025.**
రాచపల్లి పంచాయతీ ఎన్నికల్లో ప్రత్యర్థులను దుమ్ము దులిపిన బిఆర్ఎస్. ప్రత్యర్థి పార్టీలకు ఊహ కందని మెజార్టీ ఇచ్చే కీలక పాత్ర పోషించిన రమేష్ మరియు అతని మిత్ర బృందం. ఇద్దరి ప్రత్యర్థుల డిపాజిట్ గల్లంతులో ముఖ్య భూమిక. కాంగ్రెస్ను ఖతం చేయడంలో కీలక పాత్ర. బిజెపిని కోలుకోలేని దెబ్బ కొట్టిన రమేష్ అనుచర బృందం. బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అశోక్ అన్నను గెలిపించిన ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపిన రమేష్ అన్న అతని అనుచర,మిత్ర బృందం.

# బాల్య వివాహాల నిర్మూలనకు 1098 కి ఫోన్ చేయండి







**తెలుగు వెలుగు కరీంనగర్ ప్రతినిధి, డిసెంబర్ 18.**
తేది :18.16.2025 గురువారం రోజు మహిళా శిశు సంక్షేమ శాఖ చైల్డ్ హెల్ప్ లైన్ 1098 విభాగం వారు బాల్ వివాహ ముక్త్ భారత్ అవగాహన కార్యక్రమం చొప్పడండి మండలం రాగంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు, ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ 1098 జిల్లా కో ఆర్డినెటర్ ఆవుల సంపత్ యాదవ్ పాల్గొని బాల్య వివాహల పైన పిల్లలకు అవగాహన కలిపించారు, బాల్య వివాహాలు జరుగుతున్నట్లు సమాచారం ఉంటే 1098 ఉచిత నెంబర్ కు కానీ 9490881098 కు కానీ సమాచారం ఇవ్వాలని అన్నారు, 18 నిండని అమ్మాయి కి 21 సంవత్సరాలు నిండని అబ్బాయి కి పెళ్లి చేసినట్లు అయితే అది చట్ట రీత్యా నేరం అని అన్నారు, కరీంనగర్ జిల్లా ను బాల్య వివాహ ముక్త్ జిల్లా గా బాలల స్నేహ పూర్వక జిల్లా గా మార్చడానికి అందరు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కేసు వర్కర్ మహేష్, ప్రధానోపాధ్యాయులు దీనక్, టీచర్స్ వెంకట్రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే ఏడాది చివరికి శాటిలైట్ టోల్ వసూళ్లు

**తెలుగు వెలుగు ఢిల్లీ ప్రతినిధి, డిసెంబరు 18, 2025.**
వచ్చే ఏడాది చివరి నాటికి దేశవ్యాప్తంగా శాటిలైట్ ప్రాతిపదిక టోల్ టాక్స్ వసూళ్లు విధానం అమలులోకి వస్తుంది. ఈ విషయాన్ని రాజ్యసభలో బుధవారం కేంద్ర జాతీయ రహదారులు, రవాణా , పోర్టుల మంత్రి నితిన్ గడ్కరి తెలిపారు. శాటిలైట్ ద్వారా వినూత్న అధునాతన సాంకేతికత వినియోగం వల్ల టోల్‌ప్లాజాల వద్ద పన్నుల వసూళ్లు జాప్యం తగ్గుతుంది. ప్రభుత్వ ఆదాయం పెరుగుతుందని ఆయన వివరించారు. నూతన సాంకేతిక పరిజ్ఞానం ఇప్పుడు తుదిరూపంలో ఉంది. శాటిలైట్ల ద్వారా



పనిచేసే ఈ విధానంలో ఎఐ వాడకం కూడా ఉంటుంది. దీని వల్ల టోల్ టాక్స్‌ల వసూళ్లు వేగవంతం అవుతాయని వివరించారు. ఇంధనం వనరులు రూ 6000 కోట్ల మేర ఆదా అవుతుంది. ప్రభుత్వ రాబటి పెరుగుతుంది. పైగా టోల్ ప్లాజా వద్ద క్షణకాలంలో వసూళ్లు జరిగిపోతాయని వివరించారు. 2026 చివరి నాటికి ఈ విధానం అమలులోకి వస్తుందని చెప్పారు.

## బీసీల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి

**కలెక్టర్ కార్యాలయ ఏవో రాజేశ్వర్ కు వినతి**

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 18 (తెలుగు వెలుగు ):**
కేంద్ర ప్రభుత్వం బీసీల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో గురువారం కలెక్టర్ కార్యాలయంలోని ఏవో రాజేశ్వర్ కు వినతి పత్రం అందజేశారు.



ఈ సందర్భంగా జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు మాట్లాడుతూ, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని తెలిపారు. కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, రెండు లక్షల కోట్లతో బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం లాగే బీసీల సామాజిక రక్షణ భద్రతకై బీసీ యక్ట్ ఏర్పాటు చేయాలని తెలిపారు. 50 శాతం సీలింగ్ రిజర్వేషన్ ఎత్తివేయాలని, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు రద్దు చేయాలని, బీసీ ఉద్యోగులకు పదోన్నతులలో రిజర్వేషన్లు అమలు చేయాలని అన్నారు. బీసీల్లో రోస్టర్ విధానాన్ని అమలు చేసి ఎస్సీ, ఎస్టీ లాగే బ్యాక్లాగ్ పోస్టులు బీసీ వర్గాలకు వర్తింపచేయాలని, అత్యాచార నిరోధక చట్టాన్ని బీసీలకు సైతం వర్తింపచేయాలని, జస్టిస్ రోహిణి కమిషన్ నివేదికను అమలు చేయాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, కాంట్రాక్టు పారిశ్రామిక రంగాలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, బిపి మండల్ కమిషన్ సిఫార్సు అమలు చేయాలని తెలిపారు. తమ న్యాయమైన డిమాండ్లను కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు గజ్జెల్లి వెంకటయ్య, శాఖ పూరి భీమ్సేన్, వేముల అశోక్, చంద్రగిరి చంద్రమౌళి, అంకం సతీష్, కొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యలో క్రమశిక్షణ దిశగా 'ఫేషియల్ రికగ్నిషన్ హాజరు' సంస్కరణ

**తెలుగు వెలుగు హైదరాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 18,2025.**
పాఠశాల నుంచి విశ్వవిద్యాలయం వరకు అన్ని విద్యాలయాల్లో 'ఫేషియల్ రికగ్నిషన్ హాజరు' వైపు మార్పును అమలు చేయాలన్న దిశగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారిక ఆదేశాలు జారీ చేయడం ద్వారా ఒక కీలకమైన చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ రాష్ట్రం ముందడుగు వేసి అమలు చేస్తున్న ఈ సంస్కరణ భారతీయ విద్యా రంగంలో ఇతర రాష్ట్రాలకు మార్గదర్శిగా నిలుస్తుంది. ఇది కేవలం ఒక సాంకేతిక మార్పు మాత్రమే కాక, విద్యా వ్యవస్థలో క్రమశిక్షణ, పారదర్శకత, నాణ్యతలకు కొత్త ప్రమాణాలను స్థాపించే విప్లవాత్మక సంస్కరణగా భావించాలి. ఈ విధానం సమర్థవంతంగా అమలైతే, విద్యా రంగంలో చోటుచేసుకునే మార్పులు, వాటి ఫలితాలు ఇప్పుడే పూర్తిగా అంచనా వేయలేనంత విస్తృతంగా ఉండి, దీర్ఘకాలిక ప్రభావాన్ని చూపనున్నాయి.
విద్యా వ్యవస్థలో "హాజరు" అనేది ఒక సాధారణ గుర్తింపుకాదు. అది విద్యార్థి విద్యాభ్యాసానికి, వ్యక్తిత్వ నిర్మాణానికి, బాధ్యతాయుత జీవనశైలికి ప్రతిబింబం. హాజరు అనేది క్రమశిక్షణకు అద్దం పట్టే ప్రమాణం మాత్రమే కాక, ప్రతి విద్యాసంస్థలో నాణ్యత, నిర్వహణ, శిక్షణా ప్రక్రియల దృఢత్వాన్ని కొలిచే కీలక సూచిక. చిన్న పదంలా కనిపించిన ఈ "హాజరు" వెనుక సమయపాలన, బాధ్యత, ఆత్మ నియంత్రణ, నైతిక విలువలు, పట్టుదల, మరియు జీవన శైలిని రూపుదిద్దే శిక్షణ వంటి అనేక మౌలిక అంశాలు దాగి ఉన్నాయి. విద్యార్థిని పాఠశాలకు తీసుకువచ్చేది శారీరక హాజరే కాక, నేర్చుకోవాలనే తపన, లక్ష్యబద్ధత కూడా అదే సమయంలో రూపుదిద్దుకుంటాయి. అందువల్ల హాజరు పరిపాలనా అంశం మాత్రమే కాక, విద్యార్థి భవిష్యత్తు దిశను నిర్ణయించే విలువాధారిత సంస్కృతిగా మారింది.

**హాజరు విధానంలో మార్పు చారిత్రాత్మకం**

హాజరు విధానం 'హాజరు పట్టిక'ల నుంచి 'వేలిముద్ర' దశను దాటి, ఇప్పుడు 'ముఖ గుర్తింపు ఆధారిత హాజరు' అనే ఆధునిక సంస్కరణకు చేరుకుంది. పాఠశాల నుంచి విశ్వవిద్యాలయం వరకు ఈ విధానాన్ని అమలు చేయాలన్న దిశగా తెలంగాణ ప్రభుత్వం అధికారిక ఆదేశాలు జారీ చేయడం ఒక చారిత్రాత్మక నిర్ణయం. ప్రస్తుతం ఇంటర్మీడియట్ స్థాయిలో అమలులో ఉన్న ఈ సంస్కరణ, ఇతర రాష్ట్రాలకు మార్గదర్శిగా నిలవగలదు. ఇది సాంకేతిక మార్పు మాత్రమే కాక, విద్యా వ్యవస్థలో క్రమశిక్షణ, పారదర్శకత, నాణ్యతలకు కొత్త ప్రమాణాలను స్థాపించే విప్లవాత్మక సంస్కరణగా భావించాలి. ఈ విధానం సమర్థవంతంగా అమలైతే, విద్యా రంగంలో చోటుచేసుకునే మార్పులు, వాటి ఫలితాలు ఇప్పుడే పూర్తిగా అంచనా వేయలేనంత విస్తృతంగా ఉండి, దీర్ఘకాలిక ప్రభావాన్ని చూపనున్నాయి.

**మార్పు దిశకై ..**

పాఠశాల నుంచి విశ్వవిద్యాలయం వరకు విద్యా వ్యవస్థ బలంగా ఉండాలంటే విద్యాసంస్థలు, విద్యార్థులు, తల్లిదండ్రులు, సమాజం ఈ నాలుగు స్తంభాలు క్రమశిక్షణతో ఒకే దిశలో సాగాలి. ఈ సమన్వయానికి కేంద్రబిందువే హాజరు. కాలక్రమంలో గురుకులాల కఠిన శిష్టాచారం నుంచి నేటి సడలింపు సంస్కృతివరకు విద్యా వ్యవస్థ మార్పులు చెందింది. ఒకప్పుడు గురువు కఠినంగా శిక్షిస్తే విద్యార్థి మారేవాడు. నేడు ఉపాధ్యాయుల మాటకే తల్లిదండ్రులు సవాలు చేసే పరిస్థితి ఏర్పడింది. శిక్ష తగ్గడంతో క్రమశిక్షణ క్షీణించి, హాజరు విలువ తగ్గింది. ఫలితంగా విద్యార్థుల ప్రమాణాలు పడిపోవడంతో పాటు హాజరు విధానాల్లో అవకతవకలు పెరిగాయి. ఈ నేపథ్యంలో విద్యలో క్రమశిక్షణను పునరుద్ధరించడం అత్యవసరం. హాజరు వ్యవస్థల్లోని మానవ తప్పిదాలు, పారదర్శకత లోపాలు, నిర్వహణ సమస్యలను తొలగించాల్సిన అవసరం ఉంది.

**సాంకేతిక వినియోగం.. విధానపరమైన సవాళ్లు**

డిజిటల్ యుగంలో ప్రతి రంగంలో సాంకేతికత వేగంగా విస్తరిస్తోంది. విద్యా సంస్థల హాజరు వ్యవస్థలో పారదర్శకత, ఖచ్చితత్వం, వేగం అవసరం పెరుగుతున్న నేపథ్యంలో ఫేషియల్ రికగ్నిషన్ అటెండెన్స్ మెషిన్ సమర్థవంతమైన ఆధునిక పరిష్కారంగా నిలుస్తోంది. ఈ పరికరం హాజరును నమోదు చేయడంతో పాటు నిర్వహణ సౌలభ్యాన్ని అందించి, మానవ తప్పిదాలను తగ్గిస్తుంది. ఈ మెషిన్ పూర్తిగా శాస్త్రీయ సాంకేతికతపై ఆధారపడి నాలుగు దశల్లో పనిచేస్తుంది.కెమెరా ముఖాన్ని స్కాన్ చేయడం, కీలక పాయింట్లను అల్గారిథమ్‌లు విశ్లేషించి కోడ్‌లుగా మార్చడం, వాటిని డేటాబేస్‌తో సరిపోల్చడం, సరిపోలిక విజయవంతమైతే వెంటనే హాజరు నమోదు చేసి సర్వర్‌కు పంపడం. మొత్తం ప్రక్రియ కొన్ని సెకన్లలోనే పూర్తవుతుంది. మానవ జోక్యం లేకుండా జరిగే ఈ విధానం నిష్పాక్షికత, పారదర్శకతను పెంచుతుంది.అయితే అమలుకు ఆర్థిక వనరులు, పరికరాల సాంకేతికత, శక్తివంతమైన నెట్‌వర్క్ కనెక్టివిటీ అవసరమైనవి.ముఖ్యంగా గ్రామీణ, గిరిజన, మారుమూల ప్రాంతాల్లో నెట్‌వర్క్ కనెక్టివిటీ, విద్యుత్ సరఫరా సమస్యలు వ్యవస్థ సజావు అమలుకు ఆటంకంగా మారవచ్చు. పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఒకేసారి హాజరు నమోదు చేసినప్పుడు క్యూలైన్లు, ఆలస్యాలు సంభవించవచ్చు. అదనంగా, ముఖ డేటా భద్రత, ప్రైవసీ అంశాలు కూడా కీలకంగా పరిగణించాల్సినవి.

**సిబ్బంది నియామకాలు తప్పవు..**

ఈ విధానం అమల్లోకి రావడం ద్వారా, పాఠశాలల నుండి ఉన్నత విద్య సంస్థల వరకు సిబ్బంది హాజరు, సమయపాలన, పనితీరుపై పూర్తి స్థాయి పారదర్శకత నెలకొంటుంది. ఫలితంగా, నిబంధనల్లో పేర్కొన్న విధంగా ప్రతి విద్యాసంస్థలో విద్యార్థుల నిష్పత్తికి తగినంత బోధన, బోధనేతర సిబ్బందిని నియమించడం తప్పనిసరి అవుతుంది. ఇప్పటివరకు పేపర్‌పై చూపించే హాజరు, పేరుకే ఉన్న పోస్టులు, తాత్కాలిక సవరణలు వంటి వ్యవహారాలకు ముగింపు పలుకుతూ, విద్యా వ్యవస్థలో సమగ్రమైన మానవ వనరుల బలోపేతానికి ఇది దారితీస్తుంది. నిజంగా అవసరమైన చోట ఉపాధ్యాయులూ, సిబ్బందీ నియమించబడితేనే ఈ ప్రక్రియ అసలు లక్ష్యమైన విద్యా నాణ్యత, క్రమశిక్షణ, బాధ్యతా నిర్వహణను సాధించగలదు.

# నవరిలో మునిసిపల్ ఎన్నికలు?!

**తెలుగు వెలుగు హైదరాబాదు ప్రతినిధి, డిసెంబర్ 18, 2025.**
**- 'పంచాయతీ' జోష్‌లో కాంగ్రెస్**
**- పట్టణాల్లోనూ పట్టు చాటుకునే యోచన**
**- క్యాబినెట్ భేటీలో బీసీ రిజర్వేషన్లపై చర్చ**
**- పార్టీ పరంగా 42% సీట్లపై తుది నిర్ణయం**
**-- మునిసిపోల్స్ తర్వాత పరిషత్ ఎన్నికలు**

పంచాయతీ ఎన్నికల్లో మెజారిటీ సీట్లు దక్కించుకున్న అధికార కాంగ్రెస్ పార్టీ.. ఇదే వేడిలో మునిసిపల్ ఎన్నికలనూ నిర్వహించాలని యోచిస్తోంది. గ్రామీణ ప్రాంతాలే కాదు.. పట్టణ ప్రాంతాల్లోనూ పార్టీకి, ప్రభుత్వానికి పట్టు ఉందని చాటేందుకు ఇదే మంచి అవకాశమని భావిస్తోంది. అన్నీ కుదిరితే.. జనవరిలోనే మునిసిపల్ ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందని పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అయితే, పార్టీ పరంగా జరిగే మునిసిపల్ ఎన్నికలకు ముందే బీసీ రిజర్వేషన్‌పై ఎలాంటి నిర్ణయం తీసుకోవాలన్న అంశంపై కసరత్తు చేస్తోంది. వాస్తవనికి పంచాయతీ ఎన్నికల్లోనే బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌ను అమలు చేసేందుకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రయత్నించింది. ఇందుకోసం ప్రత్యేకంగా జీవో 9 జారీ చేసింది. అయితే, మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించరాదని, పాత రిజర్వేషన్ ప్రకారమే స్థానిక ఎన్నికలను నిర్వహించుకోవచ్చని స్పష్టం చేసిన కోర్టులు.. ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోను నిలిపేశాయి. మరోవైపు.. పంచాయతీలకు పాలక వర్గాలు లేకపోవడంతో కేంద్రం నుంచి రావాల్సిన రూ.3వేల కోట్లు ఆగిపోయాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా ఆ నిధులు రాబట్టుకోవాలని నిర్ణయించిన ప్రభుత్వం.. పాత రిజర్వేషన్ ప్రకారమే పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు వీలుగా మరో జీవో విడుదల చేసింది. మునిసిపల్, పరిషత్ ఎన్నికలు పార్టీ గుర్తుపై నిర్వహించే ఎన్నికలు కావడంతో బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వం ఒక నిర్ణయానికి రావాల్సి ఉంటుందని చెబుతున్నారు. మొత్తం రిజర్వేషన్లు 50శాతానికి మించకూడదని కోర్టులు ఇప్పటికే స్పష్టం చేసిన నేపథ్యంలో బీసీలకు పార్టీ పరంగా 42 శాతం సీట్లు ఇచ్చి ఎన్నికలకు వెళ్లాలన్న ఆలోచనలో కాంగ్రెస్ ఉంది. వచ్చే క్యాబినెట్ సమావేశంలో ఈ అంశంపై చర్చించి ఒక నిర్ణయానికి వచ్చే ఆస్కారం ఉన్నట్లు తెలిసింది. ముందుగా మునిసిపల్ ఎన్నికలు, ఆ తర్వాత పరిషత్ ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.

# పుష్కర ఏర్పాట్లు సమర్థవంతంగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 18 (తెలుగు వెలుగు ):**
2027లో గోదావరి, 2028లో క ృషా? పుష్కరాలను పురస్కరించుకొని నది తీర ప్రాంతాలలో భక్తులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమర్థవంతంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని వీడియో కానారేన్స్ హాల్ నుండి పుష్కరాల నిర్వహణపై రాష్ట్ర దేవాదాయ శాఖ, ఎర్నెస్ట్ అండ్ యంగ్ సంస్థ ప్రతినిధులతో జరిగిన వీడియో కానారేన్స్ లో ఉమ్మడి జిల్లా దేవాదాయ శాఖ అధికారి నవీన్ కుమార్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు ఇతర అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పుష్కరాల నిర్వహణపై రాష్ట్ర



అధికారులు పలు సూచనలు చేశారని, ఏర్పాట్లు, సమన్వయ చర్యలపై సమీక్షించారని తెలిపారు. గోదావరి పుష్కరాలు%--%2027, క ృషా? పుష్కరాలు%--%2028 లను సురక్షితంగా, సవ్యంగా, భక్తులకు అనుకూలంగా నిర్వహించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో పుష్కరాల ప్రణాళిక, సమన్వయం, అమలు బాధ్యతలను ఎర్నెస్ట్ అండ్ యంగ్ సంస్థకు అప్పగించినట్లు తెలిపారు. దేవాదాయ శాఖకు అవసరమైన సమగ్ర వివరాలను అందిస్తామని, పుష్కర ఘాట్లపై క్షేత్ర స్థాయి పరిశీలనలు ఇప్పటికే నిర్వహించామని తెలిపారు. పుష్కరాల ఏర్పాట్లను సమర్థవంతంగా అమలు చేసేందుకు జిల్లా స్థాయిలో చర్యలు చేపట్టడం జరిగిందని, పుష్కరాల ఏర్పాట్లకు సంబంధించి రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ ను జిల్లా నోడల్ అధికారిగా నియమించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో మొత్తం 11 ప్రాంతాల్లో పుష్కర ఘాట్లు ఉన్నాయని, భక్తుల సందర్శన సంఖ్య ఆధారంగా ఈ ఘాట్లను 3 టియర్స్‌గా విభజించడం జరిగిందని తెలిపారు. ఆయా ఘాట్ల అభివ ృద్ధి పనులు, మౌలిక సదుపాయాల కల్పనను పుణ్యక్షేత్రాల అభివ ృద్ధి, ఆలయాల పునరుద్ధరణ, స్నానఘాట్ల అభివ ృద్ధి, రహదారులు, త్రాగునీరు, పారిశుధ్యం, విద్యుత్, ఆరోగ్యం, భద్రత వంటి అంశాలపై సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్‌లో గాంధీ పేరును తొలగించడం దేశ చరిత్రలో చీకటి రోజు

**- పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీక ృషా?**

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 18 (తెలుగు వెలుగు ):**
పార్లమెంట్‌లో గాంధీ పేరును తొలగించడం దేశ చరిత్రలో చీకటి రోజుగా భావిస్తున్నామని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీక ృషా? తెలిపారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఎంపీ వంశీక ృషా? మాట్లాడుతూ, పార్లమెంట్‌లో మహాత్మా గాంధీ పేరును తొలగించడం ద్వారా బీజేపీ ప్రభుత్వం గాంధీని చరిత్ర నుంచే చెరిపివేసే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. 1948లో గాడ్సే



మహాత్మా గాంధీని శారీరకంగా హత్య చేశాడని, అయితే ఈ రోజు మోడీ ప్రభుత్వం ఆయన ఆలోచనలతో పాటు ఆయన పేరునే చంపే ప్రయత్నం చేస్తోందని తెలిపారు. కోట్లాది పేదలకు జీవనాధారంగా నిలిచిన ఉపాధి హామీ పథకం నుంచి గాంధీ పేరును తొలగించడం ఎంత మాత్రం సరికాదని స్పష్టం చేశారు. ఈ ప్రభుత్వం పేదల కోసం పనిచేయడం లేదని, మోడీ సర్కార్ కేవలం అంబానీ, అదానీ లాంటి కార్పొరేట్ల ప్రయోజనాల కోసమే పనిచేస్తోందని విమర్శించారు. ప్రజా సంక్షేమాన్ని విస్మరించి, కార్పొరేట్ శక్తులకు దేశాన్ని తాకట్టు పెడుతోందని ఆరోపించారు. ఆర్ఎస్ఎస్ అజెండాను దేశంపై బలవంతంగా అమలు చేస్తున్నారని, 2047లో వికసిత్ భారత్ లక్ష్యంగా కాకుండా, గాంధీ ముక్త భారత్ 2047 చేయాలనే ఉద్దేశంతోనే మోడీ ప్రభుత్వం ముందుకెళ్తోందని అన్నారు. గాంధీ ఆలోచనలు, విలువలు భారత ప్రజాస్వామ్యానికి పునాదులని, వాటిని ఎవరూ చెరిపివేయలేరని ఆయన స్పష్టం చేశారు.

# పూర్వ విద్యార్థులకు ప్రపంచ శ్రామిక వర్గానికి ద్రోహం తలపెట్టిన ద్రోహి గొంతుకతో విషపు కౌగిలి జేజేలు !!

మరోపక్క నిజమైన శ్రామిక వర్గ నాయకత్వంపై భూస్వామ్య ఫ్యూడల్ పచ్చి బ్రోకసి ధోరణితో బెదిరింపులు నీ పిల్లి కూతల రాతలకు తెలంగాణ విప్లవాకర శక్తులు వ్యవస్థలు వ్యక్తులు ఎవరు భయపడరు !!
ప్రజాస్వామ్య దేశములో స్వేచ్ఛ బావ ప్రకటన జీవించే హక్కు మాట్లాడే హక్కు హరించి వేస్తున్న సోను దాదా , ఈ మాటలు
అని వేణుగోపాల్ ఎక్కడ కూర్చుండి ఎవరు పెట్టిన తిండి తినుకుంటూ మాట్లాడుతున్నాడు ? అంటే

**మత రాజ్యం పోలీసు పహారాలో మోడీ అమిత్ షా ల**

ఆదేశాల మేరకే కేంద్ర ప్రభుత్వం కేంద్ర ఇంటెలిజెన్స్ రాసి పంపిన చిత్తు కాగితాలు చదువుతున్న మల్లోజుల వేణుగోపాల్ !
సోను దాదాకు నేను సూటిగా ప్రశ్నిస్తున్నాను కరీంనగర్ జిల్లా ప్రస్తుతం పెద్దపెల్లి పూర్వ పీపుల్ వార్ మావోయిస్టు పార్టీ కరీంనగర్ జిల్లా ఈస్ట్ డివిజన్ జిల్లా కమిటీ సభ్యుడు దేవన్న !
విషయం నువ్వు ఉద్యమంలో ఉన్నప్పుడు తెలుగు రాష్ట్రాలలో అన్ని రకాల ప్రజలను పార్టీ అవసరాల కోసం ఉపయోగించుకున్నారు ప్రజా సంఘాల శక్తి మెరకే వాళ్లు పని చేస్తారు వారు చేసే చిన్న పని అయినా అది సమాజానికి ఉపయోగపడింది , ఆ
విషయాలు మరిచిపోయి వారిపై బెదిరింపుల దాడి ఎందుకు చేస్తున్నారు ?
ఇంకొక్క విషయాన్ని విషయం గుర్తు చేస్తున్నాను రచయితల సంఘాలు హక్కుల సంఘాలు పార్టీ సానుభూతిపరులు నక్సలైట్లు చనిపోతే శివాలను పట్టుకొని ఊరేగుతున్నారు అని సిగ్గు లేకుండా మాట్లాడడం మీలో ఎలాంటి ప్రజాస్వామిక కనీసం బూర్జ్వ ప్రజాస్వామిక విలువలు కూడా కనబడడం లేదు !
మీరు దేశంలో సాయుధ పోరాటం పనికిరాదు విరమణ చేయడమే మరో విప్లవానికి నాంది అనేకమైన శిరీషకలు రాస్తున్నారు మీరు ఫస్ట్ అమలు చేయండి ఆ పని మీరు వెంటనే మొదలు పెట్టండి మీరు జంపన్న ఆశన్నలు రాజ్యాంగ హక్కులు రక్షించండి , నీకు చేతనైతే చీము నెత్తురు ఉంటే మధ్య భారత్ ప్రాంతంలో మీరు చెబుతున్న మృదువైన రాజ్యాంగ బద్ధంగా రాయబడ్డ 5 -6 షెడ్యూల్ 107 పీసా చట్టాలను అమలు చేయమని మీ నాయకుడిని మోడీని అమిత్ షా ను అడగండి అడిగి రక్షించండి ఆదివాసులను తప్పుడు మీ నిజాయితీ కొంతైనా ప్రజలు నమ్ముతారు !
ఇంకొక్క విషయం హైదరాబాదులో అర్బన్ లో ఉన్న మేధావులు సాయుధ పోరాటాని చెయ్యాలి అని మావోయిస్టు పార్టీని బలవంతం చేస్తున్నారని హైదరాబాదులో ఉన్న రాజకీయంగా దిగజారి రాజ్యానికి లొంగిపోయిన నరసింహారెడ్డి రోజు తెలుగు మేధావులపై భరించరాని దూషణలు రోజు లేస్తనే చేస్తున్నారు , అంటే విషయం వింటుంటే ఆశ్చర్యం కలిగిస్తుంది మావోయిస్టు పార్టీ ఎవరో చెప్తే ఎవరో సూచిస్తే గుడ్డిగా అడవిలో ఉండి చనిపోతారా ?
జంపన్న ఇంకో విషయం గుర్తుపెట్టుకోండి చరిత్ర నీవు చెప్పున్నట్టు నడవదు ఒకవేళ మీ వ్యక్తిగత అభిప్రాయం చట్ట పర్తి పోరాటాలు చెయ్యాలనుకుంటే చేయండి , కార్మికుల కదిలించు ఉద్యమాలు చేయండి సోషలిజం రిజర్మించండి ఆ పని చేయకుండా అన్నలపై ఎందుకు కోపం ఆలోచించు !
మరో విప్లవం తీసుకొస్తాను అని బడాయి రాతలు రాస్తున్న మల్లోజుల వేణుగోపాల్ ఆ పని చేయకుండా అందరూ లొంగిపోండి అని ఎందుకు రోజు అడవిలో ఉన్న అన్నలకు ఫోన్ నెంబర్ ఎందుకు ఇస్తున్నావు ?
అంటే ఈ ప్రపంచ భూమండలం మీద సామ్రాజ్యవాదుల అమెరికా , భారత పాలకవర్గాల వద్ద ఆయుధం ఉండాలి అనే అక్కస్తో ఈ ఆలోచన అంతా కొనసాగుతుంది , ఇంకొకటి గుర్తుపెట్టుకోండి శత్రు ఆయుధాల కోటలు ప్రజాగిరిల్లాల ఆయుధాలుగా ఏదో ఒక రోజు మారు తాయి , వేణుగోపాల్ తక్కల్లపెల్లి వాసుదేవరావు జంపన్న లు రాసి పెట్టుకోండి !

ఇంకొక్క విషయం ప్రస్తావిస్తూ విరసం నాయకుడిని బెదిరిస్తూ బ్లాక్ మెయిల్ రాజకీయాలకు పాల్పడుతున్న మల్లోజుల వేణుగోపాల్ –
జులై 20 2024 మావోయిస్టు పార్టీ డాక్యుమెంట్ మీకు తెలువదా అని బెదిరింపుల దబాయింపుగ వ్యవహరిస్తున్న తీరు మల్లోజుల వేణుగోపాల్ మూర?పు విధానానికి దర్శనం , ఈ హక్కుల నాయకుల గొంతులు నొక్కడం అందరూ వ్యతిరేకించండి !
20 -25 ఏళ్లు కేంద్ర కమిటీలో ఉంటూ ఉద్యమాన్ని విజయం వైపు నడిపించడంలో ఫెయిల్ అయిన సోను ఇప్పుడు లైన్ కరెక్ట్ గా లేదు అని చిలుక పలుకులు పలకడం మానేసుకోండి !
దేశంలో ప్రపంచంలో మార్పులు జరుగుతుంది అందరికి తెలుసు అదేదో కొత్తగా కనుగొన్నట్టు ఉబ్బిపోకండి , పరిస్థితులు మారినప్పుడు మారుతున్నప్పుడు నినాదాలు పోరాట రూపాలు మార్చుకోవడంలో నిన్ను ఎవరు వద్దన్నారు సిద్ధాంతకర్తవు కదా ?
నీకు తెలవదా ప్రజాస్వామ్యం విధానములో మాట్లాడినందుకు కవితలు రాసినందుకు భారతదేశంలో వేలాదిమందిని ఆర్ఎస్ఎస్ బజరంగ్దళ్ మూకలు నరికి చంపారు ఈ ఈ చట్టం మీరు నమ్ముతున్న రాజ్యాంగం పరిధిలో చంపిన వారిపై ఏ ఒక్క ఎఫ్ ఐ ఆర్ కాలేదు !
ఇంకో విషయం ప్రధాన వైద్యం మార్చుకోవాలి మాట్లాడుతున్నారు ప్రధాన వైరుధ్యం మారినప్పుడు దేశంలో భూస్వామ్య వ్యవస్థ రంగస్థలం మీద లేనట్టే కదా ?
అంటే నా ఆలోచన దేశంలో 2000 సంవత్సరం నుంచి తీవ్రమైన మార్పులు జరుగుతున్నాయి ఆ మార్పులు కనుగుణంగా మీరు పార్టీలో ఉన్నప్పుడు జంపన్న పార్టీలో ఉన్నప్పుడు అన్ని వైపులా కార్మికుల , రైతుల కార్మికుల వ్యవసాయ కూలీల పట్టణ , అడ్డ కూలీలను , బిల్డింగ్ కార్మికులను కార్మికులను దళిత పేదల విషయాలు పట్టించుకోని ఉంటే అన్ని వైపుల పోరాడి ఉంటే ఈ స్థితి ఉండేది కాదు ఈ స్థితికి మల్లోజులదే కారణం !
మీ జీవితం 80% ప్రజల కోసం పని చేశారు అది అందరికీ తెలుసు కానీ ఇకనుండి చరిత్రకు విరుద్ధంగా వ్యవహరించకండి భారత కార్మిక వర్గానికి వ్యతిరేకంగా మీరు ఉండద్దని. ప్రజలందరూ కోరుకుంటున్నారు !
ఇంకొకటి మీరు భారత నూతన ప్రజాస్వామిక విప్లవానికి వ్యతిరేకంగా గొంతు మార్చారు అంటే ఒక రకంగా నాడు స్వతంత్ర భారత పోరాటానికి వ్యతిరేకంగా నిలబడ్డ వ్యక్తుల చరిత్రలో కలిసిపోకండి
ప్రజాస్వామిక ఉద్యమాల మిత్రుడు దేవన్న

# న్యాయవాదుల రక్షణ చట్టం కోసం కృషి చేస్తా.

**బార్ కౌన్సిల్ కు పోటీచేయు అభ్యర్థి పోలు వెంకట రాజ్ కుమార్**

**కోరుట్ల ,తెలుగు వెలుగు ప్రతినిధి ,డిసెంబర్ 18:** న్యాయవాదుల సంక్షేమానికి ఎల్లవేళలా అందుబాటులలో ఉండి క ృషి చేస్తానని కరీంనగర్ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు, పోలు వెంకట రాజ్ కుమార్ అన్నారు.గురువారం కోరుట్ల బార్ అసోసియేషన్ న్యాయవాదులతో సమావేశమైన రాజ్ కుమార్ రాబోయే తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఈ సందర్భంగా న్యాయవాదులను అభ్యర్థించారు. రాజ్ కుమార్ మాట్లాడుతూ మన ఉమ్మడి జిల్లా చెందిన న్యాయవాది వామణారావు దంపతుల హత్య నడి రోడ్డు పై పట్టపగలు జరిగిన తీరు తెలిసిందే అదే విదంగా రాష్ట్రం లోని పలు ప్రాంతాలలో న్యాయ వాదుల పై దాడు లు జరుగుతున్నాయి.కావున తనను గెలిపిస్తే న్యాయవాద రక్షణ చట్టం కొరకు రాష్ట్రంలోని న్యాయవాదులను కలుపుకొని పోరాటం చేస్తానని ప్రతిజ్ఞ చేసారు ..సంక్షేమ నిధి ద్వారా



న్యాయవాదులకు ఇప్పుడు ఇస్తున్న డెత్ బెనిఫిట్ ను రూ.లు 10 లక్షల నుండి 20 లక్షలకు పెంపుదలకు క ృషి చేస్తానని అన్నారు. న్యాయవాదులకు ఆరోగ్య భీమా సౌకర్యాన్ని 2 లక్షల నుండి 5 లక్షలకు పెంచేందుకు,మరియు హెల్త్ కార్డు లేని వారికీ మరియు నూతన న్యాయ వాదులకు కొత్త కార్డు లు ఇచ్చుటకు మరియు 5 సంవత్సరాల లోపు స్టాండింగ్ కలిగిన జూనియర్ న్యాయవాదులకు స్టైఫండ్ ఇప్పించేందుకు, న్యాయవాదుల శిక్షణ శిబిరాలు నిర్వహించడానికి హైద్రాబాద్ తగిన వసతులతో శాశ్వత భవన నిర్మాణం ఏర్పాటు చేసేందుకు క ృషి చేస్తానని అన్నారు. జిల్లాల పరిధిలో 41 %ఎతీజూఎ% వలన న్యాయవాధులకు ఆర్థికంగా నష్టం ఉన్నందువలన దాని సవరణ కొరకు కేంద్ర మరియు



రాష్ట్ర ప్రభుత్వలపై ఒత్తిడి తెస్తానాని తెలుపుతూ బార్ కౌన్సిల్ సభ్యులుగా ఎన్నిక కావటానికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి తనను గెలిపించాలని న్యాయవాదులను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాదులు అధ్యక్షులు బైరి విజయ్ ,ప్రధానకార్యదర్శి కొంపల్లి సురేష్, మాజీ అధ్యక్షులు కోరుట్ల బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బైరీ విజయ్ ప్రధాన కార్యదర్శి కొంపెల్లి సురేష్ సీనియర్ న్యాయవాదులు తన్నీరు శ్రీనివాసరావు, బద్ది నరసయ్య, సదాశివరాజు, ఓటారీకారి, నరేందర్,శ్రీనివాస్,ఫాసద్దీన్, భీమనాతి రఘు, చాప వందన, ఫాసుద్దీన, నరేందర్,అనాస్, రోజా, వందన, లతో పాటు చాలా మంది న్యాయవాదులు పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగి రక్షణలో భాగస్వామి కావాలి






**మందమర్రి, డిసెంబర్ 18 (తెలుగు వెలుగు ):** సింగరేణిలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి రక్షణలో భాగస్వామి కావాలని రక్షణ కమిటీ కన్వీనర్, కార్పొరేట్ జీఎం (ఈఅండ్ఎం) సిడబ్ల్యుఎస్, కార్పొరేట్ ఎన్ దామోదర్ రావు, ఏరియా జీఎం ఎన్ రాధాక ృష? లు సూచించారు. 56వ రక్షణ పక్షోత్సవాల్లో భాగంగా సేఫ్టీ కమిటీ బ ృందం గురువారం ఏరియాలోని ఏరియా వర్క్ షాప్ ను తనిఖీ చేశారు. ఈ సందరరేగా రక్షణ కమిటీ కన్వీనర్, కార్పొరేట్ జీఎం (ఈఅండ్ఎం) సిడబ్ల్యుఎస్, కార్పొరేట్ ఎన్ దామోదర్ రావు, ఏరియా జీఎం ఎన్ రాధాక ృష? లు మాట్లాడుతూ, అధికారులు ఇచ్చిన సేఫ్టీ ఆపరేషన్ ప్రొసీజర్స్ ను తప్పనిసరిగా పాటించాలని, దీంతో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ఉండి, సంస్థకి, దేశ భవిష్యత్తుకి మంచి పేరు వస్తుందన్నారు. సంస్థ మనుగడ ఉండాలంటే వంద శాతం పనిగంటలు ప్రతి ఉద్యోగి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రక్షణ కోసం ఉద్యోగులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తయారు చేసిన రక్షణ పరికరాలను, పనిముట్లను వాడి, రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని పిలుపునిచ్చారు. అందుకు ప్రతి ఒక్కరూ తమవంతు క ృషి చేయాలన్నారు. ప్రతి ఉద్యోగి ఆరోగ్యంగా ఉన్నప్పుడే సంస్థ బాగుంటుందని, మంచి ఆహారపు అలవాట్లను ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని సూచించారు. సింగరేణి లక్ష్యం రక్షణతో కూడిన ఉత్పత్తి అని స్పష్టం చేశారు. ఏరియా వర్క్ షాప్ లో పనిచేసే ప్రతి ఉద్యోగి సైనికుడిగా విధులు నిర్వహించాల్సి ఉంటుందని, ప్రతి ఒక్కరు విధి నిర్వహణలో అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నూతనంగా ఉద్యోగంలో చేరిన వాళ్ళందరూ సీనియర్ ఉద్యోగుల సలహాలు, సూచనలు తీసుకొని, రక్షణ సూత్రాలను విధి నిర్వహణలో తప్పక పాటించాలన్నారు. అనంతరం పని స్థలాల్లో అనుకోకుండా ప్రమాదాలకు ఉద్యోగులు గురైనప్పుడు ఉద్యోగికి అందించే ప్రథమ చికిత్స గురించి ఫస్ట్ ఎయిడ్ మెంబర్స్ ఉద్యోగులకు వివరించారు. ఈ సందరరేగా ఏరియా కమ్యూనికేషన్ సెల్ వారిచే రక్షణ జాగ్రత్తల గురించి వివరిస్తూ, ఉద్యోగులకు అర్థమయ్యే రీతిలో లఘు నాటికను ప్రదర్శించగా, నాటిక వీక్షకులను విశేషంగా అలరించింది. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జీఎం జీఎల్ ప్రసాద్, సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, బెల్లంపల్లి రీజనల్ సేఫ్టీ జీఎం రఘు కుమార్, ఏరియా రక్షణ అధికారి భూశంకరయ్య, సేఫ్టీ కమిటీ సభ్యులు కే వెల్దారి, జి దామోదర్, కేకే 1 డిస్పెన్సరీ మెడికల్ సూపరింటెండెంట్ కే నాగేశ్వరరావు, కే సుధాకర్, జి నాగసాయి సందీప్, ఏరియా ఇంజనీర్ ఈ అండ్ ఎం బాలాజీ భగవతి జా, ఏరియా వర్క్ షాప్ డిజిఎం ఈ అండ్ ఎం దూప్ సింగ్, ఏరియా సీనియర్ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డు లబ్ధిదారులు ఈ-కేవైసీ తప్పనిసరిగా చేసుకోవాలి

**– జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య**



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 18 (తెలుగు వెలుగు ):** జిల్లాలోని రేషన్ కార్డు లబ్ధిదారులు ఈ-కేవైసీ తప్పనిసరిగా చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య గురువారం ప్రకటనలో తెలిపారు. జాతీయ ఆహార భద్రతా చట్టం (ఎన్ఎఫ్ఎస్ఏ) కింద ఈ కేవైసీ ప్రక్రియను రేషన్ కార్డు లబ్దిదారులకు తప్పనిసరి పూర్తి చేసుకోవాలని తెలిపారు. పారదర్శకతను నిర్ధారించడానికి, నకిలీని నిరోధించడానికి, సజావుగా సబ్సిడీ కేటాయింపును సులభతరం చేయడానికి ఈ కేవైసీ అవసరమని, జిల్లాలోని లబ్ధిదారులందరూ ఈ కేవైసీ చేసుకోవాలని సూచించారు. రేషన్ కార్డు లబ్దిదారులను గుర్తించి, జిల్లాల్లో 100 శాతం ఈ కేవైసీ ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు.

# ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలపై అసెంబ్లీలో చర్చిస్తాం: సీ ఎం రేవంత్




**తెలుగు వెలుగు హైదరాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 18,2025.** తెలంగాణలో సర్పంచ్ ఎన్నికలు పూర్తి కావడంతో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణపై చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఈ ఎన్నికల నిర్వహణపై సీఎం రేవంత్ తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఇవాళ జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో మీడియాతో మాట్లాడిన సీఎం.. ఈ ఎన్నికల నిర్వహణపై తొందరలోనే అసెంబ్లీ సమావేశం నిర్వహించి అందరి అభిప్రాయం తీసుకుంటామన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల అంశం ఉన్నందునా ఈ ఎన్నికల నిర్వహణ విషయంలో ప్రతిపక్షాలతో చర్చించి ఓ నిర?యానికి వస్తామన్నారు.

# ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేయాలి

**– చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్**





**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 18 (తెలుగు వెలుగు ):** నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ అభివ ృద్ధికి ఎల్లవేళలా క ృషి చేయాలని చెన్నూరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బాల్క సుమన్ తెలిపారు. గురువారం జిల్లాలోని మందమర్రి మండలం క్యాతనపల్లిలోని ఆయన నివాసంలో మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా బీఆర్ఎస్ పార్టీ బలపరిచి నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లను బాల్క సుమన్ సన్మానించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ, నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ అభివ ృద్ధికి ఎల్లవేళలా క ృషి చేయాలన్నారు. పార్టీ బలపరిచిన అభ్యర్థుల విజయానికి క ృషిచేసిన నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. రానున్న ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల్లో పార్టీ కేటాయించిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని అన్నారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, ఎన్నికల్లో ఓడిన వారికి పార్టీ మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో మళ్లీ ఎన్నికలు!

**తెలుగు వెలుగు , హైదరాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 18,2025.**

**– ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సర్కారు కసరత్తు**

పంచాయతీ ఎన్నికలు ముగియడంతో ఇక మండల పరిషత్ (ఎంపీటీసీ), జిల్లా పరిషత్ (జడ్పీటీసీ) ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని రాష్ట్ర ఎన్నికల సంఘం కూడా ప్రభుత్వా నికి చెప్పింది. పంచాయతీ ఎన్నికల్లో సానుకూల ఫలితాలు రావడంతో వారంలోగా ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సిద్ధం కావాలని ఈసీకి రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిం ది. దీంతో ఈ నెలాఖరులోగా ఎంపీ టీసీ, జడ్పీటీసీ ఎన్నికల ప్రక్రియ రాష్ట్రంలో ప్రారంభం కానుంది. ఈ నెల చివరలో కేబినెట్ సమావేశం కానుంది. కాగా.. ఎంపీటీసీ, జడ్ పీటీసీ ఎన్నికల ఫైలును పంచాయతీ రాజ్ శాఖ సీఎం రేవంత్ రెడ్డి కి పంపింది. పంచాయతీ తరహాలోనే ఎంపీటీసీ, జడ్ పీటీసీ స్థానాలకు రిజర్వేషన్లను ఖరారు చేసింది. సీఎం ఆమోదిస్తే ఈ నెల 25లోపు ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉంది. వచ్చే ఏడాది జనవరిలో ఎన్నికలు జరిగే అవకాశం ఉంది.

# ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్కు రూ.10వేలు డిమాండ్

**– ఏసీబీకి చిక్కిన కారేపల్లి రెవెన్యూ ఇన్ ఇన్స్పెక్టర్**



**ఖమ్మం,తెలుగు వెలుగు ప్రతినిధి, డిసెంబర్ 18:** కారేపల్లి రెవెన్యూ ఇన్స్పెక్టర్(ఆర్ఐ) దౌలూరి శు భకామేశ్వరిదేవి ఏసీబీ వలలో చిక్కారు. కారేపల్లి మండలానికి చెందిన ఓ వ్యక్తి దగ్గర ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ ఇచ్చేందుకు రూ.10వేలు డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో అత డు ఆమె ఇంటి వద్ద డబ్బులు ఇస్తుం డగా ఏసీబీ డీఎస్పీ వై.రమేష్ ఆధ్వ ర్యంలో సిబ్బంది రెడ్ హ్యాండెడ్ గా పట్టకున్నారు.

# పీ.డీ.ఎస్.యూ రాష్ట్ర 23వ మహాసభల గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న పి.డి.ఎస్.యూ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు.

**యూనివర్సిటీ క్యాంపస్, తెలుగు వెలుగు రిపోర్టర్ డిసెంబర్ 18:**
జనవరి 05,06,07 తేదీలలో వరంగల్ జిల్లా కేంద్రంలో నిర్వహించబోయే పీ.డీ.ఎస్.యూ రాష్ట్ర 23వ మహాసభల గోడ పత్రికలను ఈరోజు కాకతీయ విశ్వవిద్యాలయం గేట్ నెంబర్ 1 ముందు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించిలి పి.డి.ఎస్.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు లు మాట్లాడుతూ 1970వ దశకంలో జార్జిరెడ్డి ప్రేరణతో ఆవిర్భవించిన పీ.డీ.ఎస్.యు 50 సంవత్సరాలుగా దేశంలో శాస్త్రీయమైన,సమానమైన విద్య విధానం కోసం నిరంతరం అలుపెరగని పోరాటాలు నిర్వహించిన చరిత్ర పి.డి.ఎస్.యూ కు ఉంది అన్నారు. నేడు దేశంలో బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిజం రోజురోజుకు పేచరిల్లిపోతుంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగంలో తమకు అనుకూలమైనటువంటి పాఠ్యాంశాలను చేర్చి సైన్స్ ను తొలగిస్తున్నారు. సమానమైన,నాణ్యమైన విద్యను అందించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందుతున్నాయని ఆరోపించారు.విద్యను వ్యాపార



సరుకుగా మారుస్తూ విదేశీ, ప్రైవేటు యూనివర్సిటీలకు విచ్చలవిడిగా అనుమతులు ఇస్తు ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను నిర్వీర్యం చేస్తున్నారు. దీనివలన పేద,బడుగు,బలహీన వర్గాల విద్యార్థులు నేడు ఉన్నత విద్యకు దూరమవుతునారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల్లో ప్రగతిశీల ఉద్యమంలో భాగస్వాములై విద్య పరిరక్షణ కోసం పీ.డీ.ఎస్.యు రాష్ట్రవ్యాప్తంగా బలమైన విద్యార్థి ఉద్యమాలు నిర్మించవలసిన తెలిపారు. జనవరి 05,06,07 తేదీలలో వరంగల్ జిల్లా కేంద్రంలో నిర్వహించబోయే రాష్ట్ర 23వ మహాసభలను జయప్రదం చేయవలసిందిగా విద్యార్థులకు,




మేధావులకు,ప్రజాస్వామికవాదుల పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యూ రాష్ట్ర నాయకులు ఎం.గణేష్, పీ.డీ.ఎస్.యు ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి గుర్రం అజయ్,మర్రి మహేష్,నాయకులు దత్తాత్రి,నితేష్,శ్వేత,శోభిత,పవన్,రమణ,సన్నీ.లు పాల్గొన్నారు.

# రిటైర్డ్ కార్మికుల పెన్షన్ చెల్లింపులో అన్యాయం

**- తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు నారాయణరెడ్డి**
**- అసోసియేషన్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక**



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 18 తెలుగు వెలుగు :**
సింగరేణి, ఈపీఎస్ రిటైర్డ్ కార్మికులకు పెన్షన్ చెల్లింపులో అన్యాయం జరుగుతుందని తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు నారాయణరెడ్డి ఆరోపించారు. జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని బైపాస్ రోడ్ లో గల హరిత ఫంక్షన్ హాల్లో గురువారం నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందరరేగా నారాయణరెడ్డి మాట్లాడుతూ, రానున్న రోజుల్లో నూతన కమిటీ చురుగ్గా పాల్గొని, పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వర్గాన్ని పట్టించుకోవడంలేదని ఆరోపించారు. సింగరేణి కార్మికులు కనీసం 10 వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేసిన పెడచెవిన పెట్టుతున్నారని మండిపడ్డారు. అదేవిధంగా ఈపిఎస్ లో దిగిపోయిన కార్మికులు పెన్షన్ పెరగటం లేదన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం చొరవ చూపి, సింగరేణి, ఈపీఎస్ కార్మికులకు పెన్షన్ పెంచాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఫిబ్రవరి, 2018 లోపు దిగిపోయిన సింగరేణి కార్మికులకు 20 లక్షలు గ్రాట్యుటీ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈసందరరేగా ఆదివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో పెన్షనర్స్ డే ను ఘనంగా నిర్వహించుకోవాలని సమావేశంలో తీర్మానం చేశారు. అనంతరం అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అసోసియేషన్ నూతన జిల్లా అధ్యక్షునిగా కే ప్రభాకర్, డిప్యూటీ ప్రధాన కార్యదర్శిగా ఎస్ వెంకటస్వామి, జిల్లా ప్రచార కార్యదర్శిగా జి చక్రధర్ రావు, ఉపాధ్యక్షులుగా బోనగిరి రాజారెడ్డి, కేఎంసి రెడ్డి, బి కుమారస్వామి, ఎం పాండురంగ, జోగిడి బాబు, కార్యదర్శులుగా కే ముజారక్, కే జగన్మోహన్ లను ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కే ప్రభాకర్, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి వెంకటస్వామి లు మాట్లాడుతూ, పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అసోసియేషన్ నాయకులు కే ప్రభాకర్, జి చక్రధర్ రావు, ఏ శంకరయ్య, ఎస్ వెంకటస్వామి, భువనగిరి, రాజారెడ్డి, బి కుమారస్వామి, ఎం పాండురంగ, ఏఎంఎస్ రెడ్డి, జాకెట్ బాబు, జగన్మోహన్, కేబీ ముబారక్ లు పాల్గొన్నారు.

# రెవెన్యూ విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలి

**- రెవెన్యూ విశ్రాంత ఉద్యోగుల విజ్ఞప్తి**

**కరీంనగర్, తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్ 18:**
జాతీయ పొన్షన్ డే సందర్భంగా కరీంనగర్లో ని రెవెన్యూ క్లబ్ లో విశ్రాంత ఉద్యోగులకు రెవెన్యూ క్లబ్ నేతృత్వంలో ఘనంగా సన్మానించారు.వారికి శాలువాలతో సత్కరించి మెమోంటోలను బహుకరించారు. ముందుగా డిఎస్ నఖారి కి సమావేశం శ్రద్ధాంజలి ఘటించి నివాళ్ళు అర్పించారు.
ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మోసం అంజయ్య మాట్లాడుతూ అపరిష్కృతంగా ఉన్నా విశ్రాంత ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, డిమాండ్ చేశారు. ప్రభుత్వం అందించే పెన్షన్ అనేది బిక్షం కాదని,అది ఉధ్యోగుల హక్కు అని ఆయన



నినదించారు..చాలాకాలంగా పెండింగ్లో ఉన్నా విశ్రాంతి ఉధ్యోగుల సమస్యలు పరిష్కారం కాకపోవడం వలన వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రెవెన్యూ విశ్రాంత ఉధ్యోగుల పెండింగ్లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించి ఆదుకోవాలని కోరారు. కరీంనగర్ రెవెన్యూ క్లబ్ సహకారంలో రెవెన్యూ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. విశ్రాంత ఉధ్యోగుల వివరాలతో కూడిన సంక్షిప్త సమాచారాన్ని అందించాలని, తదనంతరం ఒక సావనీర్ ను ముద్రించనున్నట్లు సమావేశం తీర్మాణించింది.
మొట్టమొదటి సారీ కరీంనగర్ రెవెన్యూ క్లబ్ లో అధ్యక్షుడు సుధాకర్ నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో రెవెన్యూ విశ్రాంత ఉధ్యోగులు టి ఈశ్వర్,పి.కేశవరెడ్డి, పి.విశ్వముఖచారీ,వి,సురేశ్, వి.పద్మయ్య,ఏ.సత్యనారాయణ,ఎంఏ హమీద్, ఎంఏ మజీద్,బి.రాందాస్, మహమూద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలి - ఏ.ఐ.ఎస్.బి

**విజయవాడ, తెలుగు వెలుగు ప్రతినిధి,డిసెంబర్ 18:**
ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని అఖిల భారత విద్యార్థి బ్లాక్ (ఏ.ఐ.ఎస్.బి) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సగిలి రాజేంద్ర ప్రసాద్, పాపిరెడ్డిపల్లి ప ృథ్వీ లు డిమాండ్ చేశారు.గురువారం విజయవాడ గాంధీ నగర్ లోని ప్రెస్ క్లబ్ నందు వారు విలేఖరులతో మాట్లాడుతూ...
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తూ కార్పోరేట్, ప్రైవేట్ యాజమాన్యాలకు రెడ్ కార్పెట్




పరుస్తుందన్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో మెడికల్ కళాశాలలను నిర్వహించకుండా వాటి బాధ్యతను ప్రైవేట్ కు అప్పచెప్పడం దారుణమన్నారు. మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడం వల్ల పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు ప్రభుత్వ రంగంలో ఉచితంగా మెడికల్ విద్య చేయొచ్చు అనే కలలను నిర్వీర్యం చేయడమేనని వారు అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వేల కోట్ల రూపాయలు ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను విడుదల చేయకుండా కూటమి ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. యువగళం పాదయాత్ర సందరరేగా లోకేష్ విద్యార్థులకు ఇచ్చిన హామీ మేరకు జీ ఓ నెంబర్ 77 రద్దు చేసి పీజీ చదివే విద్యార్థులకు రీయింబర్స్ మెంట్ కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హాస్టల్స్, ప్రభుత్వ కళాశాలలు, యూనివర్సిటీ లలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు. విభజన హామీల అమలుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తారు. నాణ్యమైన విద్య, ఉపాధి కోసం రాబోవు రోజుల్లో కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలకు విద్యార్థులను సన్నద్ధం చేస్తామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వంశి, రాష్ట్ర నాయకులు అఖిల్, విజయ్, శుక్రుత్, మంజు, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

# కరా?టక తీరంలో చైనా జీపీఎస్ ట్రాకర్‌తో సముద్ర పక్షి

- కరా?టకలోని కార్వార్ తీరంలో గాయపడిన సముద్ర పక్షి
- పక్షి శరీరానికి అమర్చిన జీపీఎస్ ట్రాకర్ గుర్తింపు
- చైనా సైన్స్ అకాడమీకి చెందినదిగా భావిస్తున్న అధికారులు
- కీలకమైన నావికా స్థావరం వద్ద ఘటనతో భద్రతా సంస్థల అప్రమత్తం




కరా?టకలోని ఉత్తర కన్నడ జిల్లా కార్వార్ తీరంలో ఓ వలస పక్షి కలకలం సృష్టించింది. దేశంలో అత్యంత కీలకమైన నావికా స్థావరం ఉన్న ఈ ప్రాంతంలో, చైనాకు చెందిన జీపీఎస్ ట్రాకర్ అమర్చిన సముద్రపు పక్షి (సీగల్) గాయపడిన స్థితిలో కనిపించడం ఆందోళనకు కారణమైంది.
మంగళవారం కార్వార్‌లోని రవీంద్రనాథ్ ఠాగూర్ బీచ్‌లో కోస్టల్ మెరైన్ పోలీసులు ఈ పక్షిని గుర్తించారు. గాయపడి ఉన్న దానిని వెంటనే అటవీ శాఖ అధికారులకు అప్పగించారు. అధికారులు పక్షిని పరిశీలించగా, దాని శరీరానికి ఒక జీపీఎస్ ట్రాకింగ్ పరికరం కట్టి ఉండటాన్ని గమనించారు. ఈ పరికరానికి ఒక చిన్న సోలార్ ప్యానెల్ కూడా ఉంది.
ట్రాకర్‌పై ఒక ఈమెయిల్ ఐడీతో పాటు "ఈ పక్షి కనిపిస్తే దయచేసి ఈ ఐడీకి సమాచారం ఇవ్వండి" అనే సందేశం కూడా ఉంది. పోలీసులు ఆ ఈమెయిల్ ఐడీని పరిశీలించగా, అది చైనా అకాడమీ ఆఫ్ సైన్సెస్‌కు చెందిన 'రీసెర్చ్ సెంటర్ ఫర్ ఎకో-ఎన్విరాన్‌మెంటల్ సైన్సెస్' అనే సంస్థదిగా తేలింది. దీంతో అధికారులు స్పష్టత కోసం సదరు సంస్థను సంప్రదించే ప్రయత్నాలు ప్రారంభించారు.
"వలస పక్షుల కదలికలను అధ్యయనం చేసే శాస్త్రీయ పరిశోధనలో భాగంగా దీన్ని అమర్చారా? లేక మరేదైనా కోణం ఉందా? అని అన్ని విధాలుగా దర్యాప్తు చేస్తున్నాం" అని ఉత్తర కన్నడ ఎస్పీ దీపన్ ఎంఎన్ తెలిపారు. వ్యూహాత్మకంగా కీలకమైన నావికా స్థావరం సమీపంలో ఈ ఘటన జరగడంతో భద్రతా ఏజెన్సీలు అప్రమత్తమయ్యాయి.

# ఇంటర్ లోకల్ క్యాడర్ బదిలీలకు ఓకే

**తెలుగు వెలుగు హైదరాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 18, 2025.**

**జీవో 317 బాధితులు, డీఎంఈ పరిధిలోని వారికే..**
జీవో నంబరు 317 బాధిత ఉద్యోగుల సమస్యలపై ఏర్పాటు చేసిన క్యాబినెట్ ఉప సంఘం సిఫారసుల మేరకు వైద్యవిద్య సంచాలకుల పరిధిలో ఇంటర్-లోకల్ క్యాడర్ తాత్కాలిక బదిలీలు, డిప్యూటేషన్స్‌కు అనుమతినిస్తూ డీఎంఈ నరేంద్ర కుమార్ సర్క్యులర్ జారీ చేశారు. ఈ మేరకు అన్ని ప్రభుత్వ వైద్య కాలేజీలు, నర్సింగ్ కాలేజీలు, బోధనాస్పత్రుల ప్రిన్సిపాళ్లు, సూపరింటెండెంట్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఉద్యోగుల వ్యక్తిగత సమస్యలను దృష్టిలో పెట్టుకుని రెండేళ్ల పాటు తాత్కాలిక బదిలీలను డిప్యూటేషన్ పద్ధతిలో అనుమతించనున్నారు. 317 బాధిత ఉద్యోగులు ఈనెల 20లోగా దరఖాస్తు చేసుకోవాలని డీఎంఈ సర్క్యులర్‌లో కోరారు. కాగా, తాత్కాలిక బదిలీలు కేవలం ఖాళీలున్న క్యాడర్లలోనే అమలు చేస్తారు. గరిష్ఠంగా మూడేళ్ల వరకే అవకాశముంటుంది. గడువు పూర్తయితే వెంటనే ఆ ఉద్యోగి తన సొంత క్యాడర్‌కు తప్పనిసరిగా వెళ్లాలి.

# ఎన్‌పీఎస్‌లో 80% సొమ్ము వెనక్కి తీసుకోవచ్చు

**తెలుగు వెలుగు ఢిల్లి ప్రతినిధి, డిసెంబర్ 18, 2025.**

**ప్రభుత్వేతర చందాదార్లకు అనుమతి: పీఎఫ్ఆర్‌డీఏ**
: జాతీయ పింఛను వ్యవస్థ (ఎన్‌పీఎస్)లో ప్రభుత్వేతర చందాదార్లు బయటకు వచ్చే సమయం (ఎగ్జిట్)లో అప్పటి వరకు జమ అయిన మొత్తంలో (కార్పస్) 80% వరకు నిధులు వెనక్కి తీసుకోవచ్చని పింఛను నిధి నియంత్రణ, అభివృద్ధి ప్రాధికార సంస్థ (పీఎఫ్ఆర్‌డీఏ) వెల్లడించింది. ఇంతకు ముందు ఉపసంహరణ పరిమితి 60 శాతంగా ఉండేది. మిగిలిన మొత్తాన్ని యాన్యుటీలు కొనుగోలు చేయడానికి వినియోగించాలి. దీనిపై నెలవారీ, పీరియాడికల్ పెన్షన్ అందించే సదుపాయం ఉండేది. ఎగ్జిట్ వయసు కూడా గతంలో ఉన్న 70 ఏళ్లను ప్రస్తుతం 85 ఏళ్లకు పెంచింది. 2025 డిసెంబరు 12న తీసుకొచ్చిన పీఎఫ్ఆర్‌డీఏ (ఎగ్జిట్స్ అండ్ విత్‌డ్రాయల్స్ అండర్ ది నేషనల్ పెన్షన్ సిస్టమ్ అమెండ్‌మెంట్) రెగ్యులేషన్స్ 2025 ప్రకారం, నియంత్రిత ఆర్థిక సంస్థల నుంచి పీఎఫ్ఆర్‌డీఏ నిర్దేశించిన పరిమితి మేరకు ఎన్‌పీఎస్ ఖాతాలపై రుణాలు తీసుకునే సదుపాయం కల్పించింది.
ప్రభుత్వేతర చందాదార్ల పెన్షన్ కార్పస్ రూ.8 లక్షల్లోపు ఉంటే, చందాదారు మొత్తం వెనక్కి తీసుకునే అవకాశం కల్పించింది. ఒకవేళ వద్దనుకుంటే క్రమానుగత ఉపసంహరణకు అవకాశముంది. పాక్షిక ఉపసంహరణలు గతంలో 3 సార్లు కాగా, దాన్ని నాలుగుసార్లకు పెంచింది. పదవీ విరమణ వయసు 60 ఏళ్లు దాటిన తర్వాత పాక్షిక ఉపసంహరణలు మూడేళ్ల వ్యవధితో 3 సార్లు చేసుకోవచ్చు. యాన్యుటీ భాగాన్ని 20 శాతానికి తగ్గించడంతో నియంత్రణ సంస్థ ఎన్‌పీఎస్ చందాదార్లకు ప్రయోజనం కలిగించింది.
ప్రభుత్వ రంగంలోని ఎన్‌పీఎస్ చందాదార్లకు ఎగ్జిట్ వయసు 75 నుంచి 85 సంవత్సరాలకు పెంచింది. వారు మాత్రం పదవీ విరమణ సమయంలో ఎన్‌పీఎస్ మొత్తం 60% ఉపసంహరించుకోవచ్చు. మిగిలిన 40 శాతంతో యాన్యుటీలు కొనుగోలు చేయాలి. 60% ఉపసంహరణ మొత్తాన్ని కూడా ఒక్కసారిగా లేదా క్రమానుగత ఉపసంహరణ విధానంలో వెనక్కి తీసుకునే అవకాశం ఉంది. ఒకవేళ ఉపసంహరణ మొత్తం రూ.5 లక్షలు లేదా అంతకంటే తక్కువగా ఉంటే, ఎగ్జిట్ సమయంలో పూర్తిగా ఏక మొత్తంలో వెనక్కి తీసుకోవచ్చు.

తెలుగు-వెలుగు

శుక్రవారం డిసెంబర్ 19 2025

# రైల్వే మెగా డిపో పై తక్కెళ్ళపల్లి రవీందర్రావు ని కలసి కృతజ్ఞతలు తెలిపిన అఖిలపక్ష నేతలు

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు న్యూస్ డిసెంబర్ 18**

మహబూబాబాద్ జిల్లా
హైదరాబాదులో, ఢిల్లీ స్థాయిలో రాజకీయ లాబింగ్ ఒకవైపు ప్రజాక్షేత్రంలో మరోవైపు పోరాటం ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు సూచన రైల్వే మెగా డిపో ప్రారంభం అయ్యేవరకు ఐక్య ప్రయత్నాలు మరియు పోరాటాలకు అండగా ఉంటాం అఖిలపక్ష నేతలు రైల్వే మెగా పరిశ్రమ సాధనకు అనునిత్యం తోడ్పాటు అందిస్తూ ఉద్యమంలో పాల్గొంటున్న ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు కి నేడు వారి క్యాంపు కార్యాలయానికి వెళ్లి అఖిలపక్ష నేతలు ప్రజాసంఘాల నేతలు కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు మాట్లాడుతూ రైల్వే మెగా పరిశ్రమ కోసం ఎప్పుడు పిలిచినా తన



వంతు కృషి చేస్తానని మీతో కలిసి వస్తానని సాధించే వరకు అందరం ఐక్యంగా ఉండి ఉద్యమం చేస్తామన్నారు ఒకవైపు హైదరాబాద్ మరియు ఢిల్లీలో లాబింగ్ చేస్తూ మరియు జిల్లా కేంద్రంలో ప్రజాక్షేత్రంలో ఉద్యమం చేద్దామన్నారు ఈ సందర్భంగా ఈ రైల్వే పరిశ్రమ వస్తే ఈ ప్రాంతంలో సుమారు 5000 మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు వస్తాయని తక్కలపల్లి రవీందర్రావు అన్నారు సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి సిపిఎం జిల్లా కార్యదర్శిసాధుల శ్రీనివాస్ కోఆర్డినేటర్ మైస శ్రీనివాస్ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నేత మండల వెంకన్న ప్రజాసంఘాల నాయకులు గుగ్గిళ్ల పీరయ్య పిల్లి సుధాకర్ కొండ్ర ఎల్లయ్య బీమా నాయక్ రమేష్ నాయక్ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకుడు కొత్తపెల్లి రవి బీఎస్పీ రాష్ట్ర నాయకుడు దార్ల శివరాజ్ టిడిపి నాయకుడు ప్రేమ్చంద్ వ్యాస్, ఎం సి పి ఐ నేత కంచె వెంకన్న మైనార్టీ నేత ఇక్బాల్ సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అజయ్ సారధి సిపిఎం మాజీ ఫ్లోర్ లీడర్ సూర్యపు సోమయ్య ఆకుల రాజు గుణగంటి రాజన్న పెరుగు కుమార్ దేశ పల్లి నవీన్ చింతకుంట్ల వెంకన్న మామిళ్ల సాంబలక్ష్మి వీరవెల్లి రవి జలగం ప్రవీణ్ తండా శ్రీనాథ్ పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోనగిరి మధు పి వై ఎల్ జిల్లా కార్యదర్శి బట్టు చైతన్య, సామ పాపయ్య మనోజ్, సాయి కుమార్, బీమా నాయక్, సూర్య ప్రకాష్, దేవేందర్ ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

# మహేందర్ ను పరామర్శించిన మాజీ ఎంపీటీసీ

**●నా భర్తను బతికించండి**
**●మానవత హృదయంతో స్పందించండి.**

**తెలుగు వెలుగు రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (డిసెంబర్ 18)**

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రం కు చెందిన బాల మహేందర్ (43) ఇటీవల కాలంలో దుబాయ్ కి వెళ్లి అక్కడ అనారోగ్యానికి గురికాగా కొంతమేరకు చికిత్స పొంది తిరిగి స్వగ్రామానికి చేరుకున్నాడు చికిత్స కోసం కరీంనగర్ లోని ప్రతిమ హాస్పిటల్ లో చికిత్స చేయించుకుని ఇటు సిరిసిల్ల ప్రాంతీయ వైద్యశాలలో చికిత్స పొంది ఇంటికి రాగ మహేందర్ ను స్థానిక మాజీ ఎంపీటీసీ ఒగ్గు బాలరాజు యాదవ్ పరామర్శించారు మహేందర్ భార్య బీడీలు చూడుతూ ఇద్దరు




పిల్లలను పోషిస్తుంది. ప్రస్తుతం మహేందర్ అనారోగ్యంతో మంచానికి పరిమితమై ఉన్నాడు. ప్రతిరోజు ఆక్సిజన్ మీటర్ తో మహేందర్ కు అతడి భార్య సంధ్య ఆక్సిజన్ ను అందిస్తుంది. ఆక్సిజన్ మీటర్ కు ప్రతినెలకు పదివేల రూపాయల చొప్పున కిరాయి చెల్లిస్తున్నట్లు ఆమె తెలిపింది. ప్రస్తుతం అట్టి డబ్బులు తెలిసిన వారి వద్ద అప్పు తెస్తూ తన భర్తను బతికించుకునే ప్రయత్నం చేస్తుంది. మహేందర్ కు ఎడమచేతు పూర్తిగా పనిచేయడం లేదని ఫిజియోథెరపీ చేయిస్తే చేతు కొంతమేరకు పనిచేస్తుందని వైద్యులు తెలిపారని మహేందర్ భార్య సంధ్య బాలరాజు యాదవ్ తో చెప్పగా . మహేందర్ కు ఫిజియోథెరపీ ఉచితంగా చేయాలని ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ప్రముఖ ఫిజియోథెరపిస్టు రజితను మాజీ ఎంపిటిసి ఒగ్గు బాలరాజ్ యాదవ్ అభ్యర్థించారు. అందుకు ఫిజియోథెరపిస్టు రజిత అంగీకరించారు. ఆక్సిజన్ మీటర్ కొనుగోలు చేయడానికి సుమారు 50,000 రూపాయలు ఖర్చవుతుందని మానవ వాధులు ఎవరైనా మానవత హృదయంతో 96400 48582 ఫోన్ పే చేయాలని సంధ్య వేడుకున్నారు

# ప్రజాభద్రతే లక్ష్యంగా జిల్లా పోలీస్ కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగాలి

**●మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్..**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు న్యూస్ డిసెంబర్ 18**

మహబూబాబాద్ జిల్లా లో
గ్రామపంచాయతీ ఎన్నికల బందోబస్త్ లో విధులు నిర్వహించిన పోలీస్ అధికారులకు ప్రశంసా పత్రాలు, సిబ్బందికి రివార్డులు అందచేసిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్..

జిల్లాలో మూడు విడతలుగా నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా విజయవంతంగా పూర్తి అయిన నేపథ్యంలో టౌన్ పోలీస్ స్టేషన్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎస్పీ డా. శబరీష్ అందరూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ముందుగా జిల్లా పోలీసింగ్ కార్యాచరణ ప్రణాళికపై విస్తృతంగా చర్చించారు. ప్రజా పిటిషన్లు, ఫిర్యాదుల పరిష్కారం, నివారణాత్మక పోలీసింగ్, కమ్యూనిటీ ఎంగేజ్మెంట్ అంశాలపై సమీక్షించారు. సైబర్ నేరాలు, పోకసో కేసులు, మాదక ద్రవ్యాలు, అక్రమ మద్యం,




ట్రాఫిక్ మరియు రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంచాలని ఎస్పీ సూచించారు.

అలాగే సీసీటీవీ సర్వైలెన్స్, సిసిటిఎన్ఎస్ వంటి ఆధునిక సాంకేతికత వినియోగం, మద్యం మత్తులో వాహనాల నడపడం, మైనర్ డ్రైవింగ్, హెల్మెట్ ఉల్లంఘనలు, నంబర్ ప్లేట్లు లేని వాహనాలు, వాహనాలు నడుపుతూ మొబైల్ ఫోన్ వినియోగంపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆటో, టాక్సీ డ్రైవర్లకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.

ఆస్తి నేరాలు, మాదక ద్రవ్యాలు, అక్రమ మద్యం, జూదం, ఆర్థిక మోసాలు, భూవివాదాలు, చట్టసువ్యవస్థ సమస్యలు, రైతులకు సంబంధించిన యూరియా పంపిణీ వంటి అంశాల్లో ముందస్తు నివారణ చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

పోలీస్ సిబ్బంది ప్రవర్తన, క్రమశిక్షణ,



బాధ్యతతో పాటు దర్యాప్తు ప్రక్రియలు మరియు కోర్టు మానిటరింగ్ను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.

అనంతరం మూడు విడతలుగా నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా, విజయవంతంగా పూర్తిచేసినందుకు గాను జిల్లా ఎస్పీ డా. శబరీష్ పోలీస్ అధికారులు, సిబ్బందిని అభినందించారు. ఎన్నికల విధుల్లో నిబద్ధతతో, సమర్థవంతంగా విధులు నిర్వహించిన అధికారులకు ప్రశంసా పత్రాలను అందజేశారు.

అదేవిధంగా గ్రామ పంచాయతీ ఎన్నికల బందోబస్తు, భద్రతా చర్యల్లో విశిష్ట సేవలు అందించిన అన్ని స్థాయిల పోలీస్ సిబ్బందికి రివార్డులను మంజూరు చేశారు. టీమ్ వర్క్ వలన ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని ఎస్పీ ప్రత్యేకంగా ప్రశంసించారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన శిక్షలు విధిస్తాం

**●బి టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి**

**మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు న్యూస్ (డిసెంబర్ 18)**

మహబూబాబాద్ జిల్లా లో
సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేయడం, రాజకీయ ఉద్రిక్తతలను సృష్టించే చర్యలకు పాల్పడటం చట్ట విరుద్ధమని, ఇటువంటి చర్యలను పోలీసులు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించ బోరని , భవిష్యత్తులో ఎవరైనా శాంతి భద్రతలకు భంగం కలిగించే ప్రయత్నాలు చేస్తే, వారిపై కఠినమైన, చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి హెచ్చరించారు. బుధవారం రాత్రి సమయంలో గుర్తు తెలియని కొంతమంది వ్యక్తులు రాజకీయ ఉద్రిక్తతలను రెచ్చగొట్టే ఉద్దేశంతో, మహబూబాబాద్ మాజీ డిసిసి అధ్యక్షులు జిన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి నివాస గేటుకు బీజేపీ పార్టీ జెండాలను కట్టారు, అదే విధంగా రాజకీయ వర్గాల మధ్య




విబేధాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలను ప్రచారం చేసినట్లు పోలీసుల దృష్టికి వచ్చినందున ఈ ఘటన కారణంగా శాంతి భద్రతలకు విఘాతం కలిగే అవకాశం ఉండటంతో, సంబంధిత ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి ఒక ప్రకటన ద్వారా తెలపడం జరిగింది. ప్రజలు ఎలాంటి తప్పుడు ప్రచారాలను నమ్మకుండా, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.

# ఎంపీ నిధులతో సైడ్ డ్రెయిన్ నిర్మాణ పనులు ప్రారంభం

**4 లక్షల రూపాయలతో నిర్మాణ పనులు ప్రారంభం**

**ఆనందం వ్యక్తం చేసిన బీజేపీ యువనాయకులు అశోక్**

**తెలుగు వెలుగు న్యూస్ ప్రతినిధి పెద్దేముల్ (డిసెంబర్ 19)**





వికసిత భారత్ లక్ష్యంగా గ్రామాల అభివృద్ధికి కట్టుబడి గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధిని కోరుకుని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ద్వారా పెద్దేముల్ మండలం బుద్దారం గ్రామంలో 4 లక్షల రూపాయలతో మురుగు నీటి కాలువ (మోరీ) నిర్మాణం పనులు ప్రారంభించారు.

ఈ సందర్భంగా గ్రామంలోని బీజేపీ యువ నాయకులు అశోక్ మాట్లాడుతూ మా గ్రామ అభివృద్ధి కోసం 4 లక్షల వ్యయంతో సైడ్ డ్రెయిన్ నిర్మాణం చేయడం చాలా ఆనందదాయకం అని భవిష్యత్తులో కూడా ఎంపీ చొరవతో గ్రామంలో మరిన్ని అభివృద్ధి పనులు చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.

గ్రామంలో అభివృద్ధికి గ్రామస్థుల సహకారం కూడా చాలా అవసరం అని అన్నారు.ఈ సందర్భంగా ఎంపి విశ్వేశ్వర్ రెడ్డికి మరియు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేష్ కుమార్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, శివకుమార్,రాంరెడ్డి,శ్రీనివాస్, బాలు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దేముల్ లో అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి మహా పడి పూజ

**డాక్టర్ శంకర్ (గురుస్వామి) ఆధ్వర్యంలో ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి మహా పడి పూజ**

**మారుమోగిన అయ్యప్ప స్వాముల భజన కీర్తనలు**

**తెలుగు వెలుగు న్యూస్ ప్రతినిధి పెద్దేముల్ (డిసెంబర్ 19)**

పెద్దేముల్ మండల కేంద్రంలో గురువారం దర్మశాస్త్ర అయ్యప్ప స్వామి మహా పడి పూజ అంగరంగ వైభవంగా సాగింది.పెద్దేముల్ గ్రామానికి చెందిన డాక్టర్ రంగారావు కుమారుడు డాక్టర్ శంకర్ (గురు స్వామి) నివాసంలో జరిగిన అయ్యప్ప స్వామి మహా పడి పూజ కార్యక్రమానికి మాలదారణ వేసుకున్న అయ్యప్ప స్వాములు పెద్దఎత్తున్న పాల్గొన్నారు.డాక్టర్ రంగారావు కుమారుడు డాక్టర్ శంకర్ (గురుస్వామి) మాలధారణ వేసుకున్న సందర్బంగా అయ్యప్ప స్వామి మహా పడి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు.





అయ్యప్ప స్వామిని కీర్తిస్తూ అయ్యప్ప స్వాములు,భక్తులు భజన కీర్తనలతో శరణు గోషను మారు మ్రోగించారు.డాక్టర్ శంకర్ స్వామి కుటుంబ సభ్యులు స్వామి వారికి అభిషేకాలు,పుష్పాభిషేకం నిర్వహించారు.అనంతరం స్వామి వారిని పల్లకిలో ఊరేగించారు.అయ్యప్ప స్వామికి ధూప దీప నైవేద్యాలు సమర్పించారు.అనంతరం స్వాములకు సద్దిని ఏర్పాటు చేసి సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాలాధారణ స్వాములు,భక్తులు,మాత స్వాములు,గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలి : జిల్లా ప్రధాన న్యాయమూర్తి.

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు న్యూస్ డిసెంబర్ 18**





మహబూబాబాద్ జిల్లా కోర్టు ప్రాంగణంలో గురువారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎండి అబ్దుల్ రఫీ పోలీస్ శాఖ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ నెల 21 న జరగబోయే జాతీయ లోక్ అదాలత్ లో ఎక్కువ కేసులు పరిష్కారమయ్యేలా పోలీస్ శాఖ కృషి చేయాలన్నారు.లోక్ అదాలత్లో కేసులు ఎక్కువగా పరిష్కారమవడం వలన బాధితులకు త్వరితగతిన న్యాయం లభిస్తుందని వివరించారు.ఈ కార్యక్రమం లో సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి షాలిని షాకెల్లి,అబ్కారీ శాఖ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ టి కిరణ్, జూనియర్ సివిల్ జడ్జి లు, స్వాతి మురారి, ధీరజ్ కుమార్ దామెర, అదనపు జూనియర్ సివిల్ జడ్జి అర్వపల్లి కృష్ణ తేజ్, డీస్పీలు తిరుపతి రావు, కృష్ణ కిషోర్, జిల్లా పరిధిలోని అన్నీ స్టేషన్ ల సీఐ లు, ఎస్సై లు, జిల్లా కోర్టు పరిపాలనాధికారి మంత్రి ప్రగడ క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

# యాదాద్రి జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ షాక్..

**భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన సర్పంచ్ నాగపురి సువర్ణ కృష్ణ.**

**తెలుగు వెలుగు న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**

యాదాద్రి భువనగిరి జిల్లాలో కాంగ్రెస్ లో చేరిన బీఆర్ఎస్ సర్పంచ్..యాదాద్రి జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ షాక్..లిభువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన సర్పంచ్ నాగపురి సువర్ణ కృష్ణ.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటనలో ఉండాగానే కాంగ్రెస్ లో చేరిన భువనగిరి మండలం హన్మాపురం గ్రామ సర్పంచ్ చేరినారు.



# పుష్కర ఏర్పాట్లు సమర్థవంతంగా నిర్వహించాలి

● మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

తెలుగు వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ డిసెంబర్ 18, 2025:





2027లో గోదావరి, 2028లో కృష్ణా పుష్కరాలను పురస్కరించుకొని నది తీర ప్రాంతాలలో భక్తులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమర్థవంతంగా ఏర్పాట్లు చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి పుష్కరాల నిర్వహణపై రాష్ట్ర దేవాదాయ శాఖ, ఎర్నెస్ట్ %ఒ% యంగ్ సంస్థ ప్రతినిధులతో జరిగిన వీడియో కాన్ఫరెన్స్ లో ఉమ్మడి జిల్లా దేవాదాయ శాఖ అధికారి నవీన్ కుమార్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు ఇతర అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ పుష్కరాల నిర్వహణపై రాష్ట్ర అధికారులు పలు సూచనలు చేశారని, ఏర్పాట్లు, సమన్వయ చర్యలపై సమీక్షించారని తెలిపారు. గోదావరి పుష్కరాలు%-%2027, కృష్ణా పుష్కరాలు%-%2028 లను సురక్షితంగా, సవ్యంగా, భక్తులకు అనుకూలంగా నిర్వహించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో పుష్కరాల ప్రణాళిక, సమన్వయం, అమలు బాధ్యతలను ఎర్నెస్ట్ %ఒ% యంగ్ సంస్థకు అప్పగించినట్లు తెలిపారు. దేవాదాయ శాఖకు అవసరమైన సమగ్ర వివరాలను అందిస్తామని, పుష్కర ఘాట్లపై క్షేత్ర స్థాయి పరిశీలనలు ఇప్పటికే నిర్వహించామని తెలిపారు. పుష్కరాల ఏర్పాట్లను సమర్థవంతంగా అమలు చేసేందుకు జిల్లా స్థాయిలో చర్యలు చేపట్టడం జరిగిందని, పుష్కరాల ఏర్పాట్లకు సంబంధించి రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ ను మంచిర్యాల జిల్లా నోడల్ అధికారిగా నియమించడం జరిగిందని తెలిపారు. మంచిర్యాల జిల్లాలో మొత్తం 11 ప్రాంతాల్లో పుష్కర ఘాట్లు ఉన్నాయని, భక్తుల సందర్శన సంఖ్య ఆధారంగా ఈ ఘాట్లను 3 టియర్స్‌గా విభజించడం జరిగిందని తెలిపారు. ఆయా ఘాట్ల అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల కల్పనను పుణ్యక్షేత్రాల అభివృద్ధి, ఆలయాల పునరుద్ధరణ, స్నానఘాట్ల అభివృద్ధి, రహదారులు, త్రాగునీరు, పారిశుధ్యం, విద్యుత్, ఆరోగ్యం, భద్రత వంటి అంశాలపై సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న నరేంద్ర మోడీ

● ప్రభుత్వానికి సరైన బుద్ధి చెప్తాం

● జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య

తెలుగు వెలుగు న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా





కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ గారిపై లోక్ సభ ప్రతిపక్ష నేత శ్రీ రాహుల్ గాంధీ గారి పై నేషనల్ హెరాల్డ్ కేసులో గత పదేళ్లుగా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలపై అక్రమాలపై తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపుమేరకు ఈరోజు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తాలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య గారి ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించి నిరసన కార్యక్రమం చేపట్టి బిజెపి కార్యాలయం ముట్టడికి బయలుదేరే సందర్భంలో పోలీసులు అక్రమ అరెస్టులు చేసి యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య గారు మాట్లాడుతూ భారతదేశంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి భారతదేశానికి స్వాతంత్రం తెచ్చి ప్రాణ త్యాగాలు చేసి దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడుతున్న గాంధీ కుటుంబాన్ని దోషులుగా చిత్రీకరించడానికి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం ఈడి సిబిఐ ఈసీని అడ్డుపెట్టుకొని ఈదేశం కోసం ప్రాణ త్యాగం చేసిన కుటుంబ సభ్యులైన శ్రీమతి సోనియా గాంధీ గారిని శ్రీ రాహుల్ గాంధీ గారిని నేషనల్ హెరాల్డ్ కేసులో ఈరోజు చార్జి షీట్ వేయడాన్ని చాలా దురదృష్టకరం రాబోయే రోజుల్లో నరేంద్ర మోడీకి బిజెపి కేంద్ర ప్రభుత్వానికి దేశ ప్రజలంతా సరైన బుద్ధి చెప్తారని గాంధీ కుటుంబం దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసి దేశం కోసం సర్వత్యాగాలు చేసి కుటుంబాన్ని ఈరకంగా మీచేతిలోకి రాజ్యాంగాన్ని తీసుకొని మీ చేతిలోకి ఈడి ఈసి సిబిఐ ప్రజాస్వామ్య పద్ధతిలో చట్టాలను అమలు చేసే వాళ్లను మీ చేతిలో పెట్టుకొని గాంధీ కుటుంబాన్ని బదలాం చేయడం కోసం ప్రయత్నాలు చేస్తున్నారు మీరు చేసే యొక్క ప్రయత్నం కూడా దేశ ప్రజలను నమ్మరని బాబాసాహెబ్ అంబేద్కర్ గారు రాసిన రాజ్యాంగాన్ని అమలు చేయాలి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలినీ శ్రీమతి సోనియా గాంధీ గారు లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గారు పోరాడుతూ ఉంటే బిజెపి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలో భాగంగా గత పది ఏళ్ల నుండి నేషనల్ హెరాల్డ్ కేసును అడ్డుపెట్టుకొని ఈ విధమైన చర్యలు చేస్తే భారతదేశంలో ఉన్న పౌరులందరూ వ్యతిరేకిస్తున్నారు. ఈరోజు నరేంద్ర మోడీ వచ్చిన తర్వాత నిరుద్యోగం పెరిగిపోతూ సామాన్య ప్రజలకు నిత్యావసర సరుకులు ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి మతాన్ని అడ్డుపెట్టుకొని కులాన్ని అడ్డుపెట్టుకొని మోడీ గారు ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్నారు ఈరోజు దేశవ్యాప్తంగా కాంగ్రెస్ సైనులు చేస్తున్న ధర్నాలో భాగంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారి ఆదేశానుసారం యాదాద్రి భువనగిరి జిల్లాలో బిజెపి కార్యాలయం ముట్టడి చేస్తాం అన్నారు ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ బర్రె జహంగీర్ తంగేళ్లపల్లి రవికుమార్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు కూర వెంకటేష్ పడిగెల ప్రదీప్ ఈరపాక నరసింహ దర్గాయి హరిప్రసాద్ పిట్టల బాలరాజ్ శివకుమార్ రాచమల్ల రమేష్ మంచి కంటి కృష్ణమూర్తి బీస్కుంట్ల సత్యనారాయణ చిన్నగారి బాలరాజ్ తదితరులు పాల్గొనడం జరిగింది

## గాంధీజీ పేరుపై ద్వేషంతో దేశంలోని నిరుపేద ప్రజలపై కక్ష సాధించడం మోడీ ప్రభుత్వం అమానుష రాజకీయానికి పరాకాష్ట అని టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి తీవ్రస్థాయిలో మండిపడ్డారు

తెలుగు వెలుగు న్యూస్ డిసెంబర్ 19 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం రిపోర్టర్ అలవాల రవి.



హుజూర్‌నగర్‌లో ఉపాధి హామీ కూలీలు, కార్మికులతో నిర్వహించిన సమావేశంలో రోషపతి మాట్లాడుతూ

సంపద సృష్టించే కార్మిక వర్గాన్ని లేబర్ కోడ్‌ల పేరుతో బానిసలుగా మార్చి, పెట్టుబడిదారులకు లాభాలు కట్టబెట్టిన కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు పేద ప్రజల జీవనాధారమైన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పూడ్చిపెట్టేందుకు కంకణం కట్టుకుందని తీవ్రంగా విమర్శించారు. పేదలకు పట్టెడన్నం పెట్టే ఈ చట్టం పేరును మార్చడం వెనుక గాంధీజీ పట్ల ఉన్న రాజకీయ ద్వేషమే తప్ప మరో ఉద్దేశం లేదని రోషపతి స్పష్టం చేశారు. ఇది ఉపాధి పథకం కాదు, కోట్లాది పేదల జీవన హక్కు అని ఆయన అన్నారు. ఆ హక్కునే కాలరాస్తూ మోడీ ప్రభుత్వం పేదల ఉపాధిని, ఉపాధితో పాటు వారి జీవనాన్ని కూడా దోచుకునే కుట్రకు తెరలేపిందని ఆరోపించారు. పార్లమెంటులో ప్రతిపక్షాల నిరసనలను లెక్కచేయకుండా కేంద్ర మంత్రి సురాజ్ సింగ్ చౌహాన్ ఈ చట్టం పేరు మార్పు ప్రతిపాదనను ప్రవేశపెట్టడం ప్రజాస్వామ్యంపై దాడిగా పేర్కొన్నారు. దీనికి వ్యతిరేకంగా వామపక్ష ఎంపీలు, ప్రతిపక్ష సభ్యులు సభలో చేసిన నిరసనలు పేదల గొంతుకగా నిలిచాయని తెలిపారు. ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయడం అంటే దేశంలోని పేద ప్రజల పొట్టలో కత్తి పొడవడమేనని రోషపతి హెచ్చరించారు.

ఈ పథకంపై చెయ్యి వేస్తే దేశవ్యాప్తంగా కార్మికులు, కూలీలు రోడ్డెక్కి కేంద్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు. మోడీ ప్రభుత్వం ఈ కుట్రను వెంటనే విరమించుకోకపోతే, దీని రాజకీయ మూల్యం అత్యంత భారీగా చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరికలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కోటమ్మ, స్వరూప, లక్ష్మి, నాగమణి, రామయ్య, రాము, నాగరాజు, వెంకటేశ్వర్లు, అజముద్దీన్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన హౌస్ వైరింగ్ ప్రారంభం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు న్యూస్ డిసెంబర్ 18



మహబూబాబాద్ జిల్లా లో నూతన ఆవిష్కరణలో సిఆర్ఐ పంప్స్ దూసుకెళ్తుందని రైతులకు మరియు నూతన గృహ వినియోగదారులకు మెరుగైన నాణ్యత ప్రమాణాలతో నూతన ఆవిష్కరణలు చేపడుతున్నట్లు దేశంలో ఏ పంప్స్ వారు చేయని విధంగా చేస్తున్నట్లు ప్రకాశ్ ఎలక్ట్రికల్స్ అధినేత నాళ్ల వీరన్న ఒక ప్రకటనలో తెలిపారు మానుకోట జిల్లా కేంద్రంలోని తన ప్రకాష్ ఎలక్ట్రికల్స్ దుకాణ సముదాయంలో సిఆర్ఐ పంప్స్ ఉద్యోగి కన్నన్ ఆధ్వర్యంలో నూతన హౌస్ వైరింగ్ వైభవంగా లాంచింగ్ చేయడం జరిగింది ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని సిఆర్ఐ పంప్స్ ఉద్యోగి కన్నన్ మాట్లాడుతూ క్వాలిటీ కోరుకునే వారి కోసం సిఆర్ఐ పంప్స్ వారి నుండి వచ్చిన సిఆర్ఐ హౌస్ వైరింగ్ కేబుల్స్ అత్యాధునిక టెక్నాలజితో కూడుకొని తక్కువ ధరకే అందిస్తున్నట్లు అలాగే గత కొన్ని సంవత్సరాలుగా అందరికి మెరుగైన సేవలందిస్తూ వినియోగదారుల మన్ననలు పొందుతున్నట్లు వైరింగ్ కేబుల్స్ కూడా తయారు చేస్తూ వినియోగ దారులకు మంచి క్వాలిటీ కాపర్ తో తయారు చేసి అందుబాటు ధరల్లో నాణ్యమైనా వైర్స్ అందిస్తున్నారు.

## బాలికను గర్భవతి చేసిన యువకుడిపై ఫోక్సో కేసు నమోదు.

పినపాక, డిసెంబర్ 18,తెలుగు వెలుగు న్యూస్.

- తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్న ఎస్ఐ సురేష్.



పినపాక మండలంలో ఓ పాఠశాలలో చదువుతున్న 15 ఏళ్ల బాలికకు ఓ యువకుడు మాయ మాటలు చెప్పి, భయపెట్టించి గర్భవతి చేసిన యువకుడిపై పోలీసులు ఫోక్సోకేసు నమోదు చేశారు. గురువారం ఈ బయ్యారం ఎస్ఐ సురేష్ తెలిపిన వివరాల ప్రకారం పినపాక మండలం లో ఓ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న 15 ఏళ్ల మైనర్ బాలికను మాయమాటలు చెప్పి, భయపెట్టించి పినపాక మండలానికి చెందిన వ్యక్తి పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఆ బాలిక ప్రస్తుతం ఆ బాలిక గర్భవతి అయిందన్నారు. ఈ విషయం ఆలస్యంగా బాలిక తల్లికి తెలియడంతో స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిందన్నారు. బాలిక తల్లి ఫిర్యాదు మేరకు ఫోక్సో చట్టం క్రింద కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## రైతులకు మొబైల్ యాప్ ద్వారా యూరియా సరఫరా.

పినపాక, డిసెంబర్ 18,తెలుగు వెలుగు న్యూస్.



ఈ నెల 20 నుంచి రైతులు ఇంటి నుంచే ప్రత్యేక మొబైల్ యాప్ ద్వారా యూరియా బుక్ చేసుకొనేలా ప్రభుత్వం ప్రయోగాత్మక కార్యక్రమం చేపడుతుందని వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం పినపాక రైతు వేదికలో పెర్టిలైజర్ షాపులు, డీలర్లు, రైతులకు ప్రొజెక్టర్ ద్వారా అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. యూరియా కోసం ఎరువుల షాపులకు, సహకార సంఘాలకు వెళ్లి క్యూలో నిల్చోవడం వంటి సమస్యలకు చెక్ పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈనెల 20 తర్వాత రాష్ట్రమంతటికీ విస్తరించనుందన్నారు. యూరియా పంపిణీ ఏటేటా సమస్యాత్మకమవుతోందని ఈ ఏడాది ఆరంభంలో యూరియా కొరత వల్ల రైతులు ఇబ్బందులు పడ్డారన్నారు. ఈ అంశంపై అధ్యయనం చేసిన వ్యవసాయశాఖ ప్రత్యేక మొబైల్ యాప్ ను రూపొందించిందన్నారు. ఇందులో యూరియా సమాచారం ఉంటుందని, రైతు తన పంటలకు అవసరమైన పరిమాణాన్ని, తనకు అనుకూలమైన ఏ డీలరు వద్ద నుంచైనా ముందుగా ఆన్లైన్లో బుక్ చేసుకుని తీసుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రమేష్,లలిత కుమారి, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## సమాచారం లేఖలో ఆర్టిఐ సెక్షన్ 2(జె)(ఎఫ్) ధ్రువీకరణ లేకుండానే పంపించిన పౌర సమాచార అధికారి సూపరిటెండెంట్ రవికుమార్

**- ఆర్టిఐ నిబంధనలు పాటించని పెద్దపల్లి మండల ప్రజా పరిషత్ సూపరిటెండెంట్ రవికుమార్**

**- మరొక అధికారిని పౌర సమాచార అధికారిగా నియమించాలి**

తెలుగు వెలుగు న్యూస్ : డిసెంబర్ 18 (పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్)



పెద్దపల్లి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలకు సంబంధించిన పలు అంశాలపై తేదీ : 9 డిసెంబర్ 2025 ఆర్టిఐ సెక్షన్ 6(1) దరఖాస్తు చేయగా కోరిన సమాచారం పై పెద్దపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయం సూపరిటెండెంట్ పౌర సమాచార అధికారి రవికుమార్ లేఖను పంపించారు. కానీ ఆ లేఖలో ఆర్టిఐ సెక్షన్ 2(జె)(ఎఫ్) ప్రకారం ఇచ్చే సమాచారంలో ప్రభుత్వ కార్యాలయం లేదా పౌర సమాచార అధికారి స్టాంప్ ధ్రువీకరణ వేయకుండా సమాచారం పంపించారని బొబ్బిలి సత్యనారాయణ తెలియజేస్తూ ఒక ప్రభుత్వ అధికారి సమాచార హక్కు చట్టం పై ఇచ్చే సమాచారం లో నియమ నిబంధనలు పాటించకుంటే ఎలా ? కోరిన ఆర్టిఐ దరఖాస్తులో స్పష్టంగా సెక్షన్ ను రాసిన కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఎలా ? ప్రభుత్వ వ్యవస్థలో పనిచేస్తూ సమాచార హక్కు చట్టం పై పెద్దపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పనిచేసే సూపరిటెండెంట్ రవికుమార్ కు అవగాహన లేకపోతే ఎలా ? ఆర్టిఐ దరఖాస్తుల పై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న రవికుమార్ స్థానంలో మరొక అధికారిని నియమించాలని బొబ్బిలి సత్యనారాయణ అసహనాన్ని వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన కోనరావుపేట మండల అధ్యక్షుడు

తెలుగు వెలుగున్యూస్ డిసెంబర్ 18 రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ రిపోర్టర్ రెడ్డిమల్ల నర్సయ్య



కోనరావుపేట మండలంలో బహుజన్ సమాజ్ పార్టీ కి భారీ షాక్ తగిలింది బిఎస్పి మండల అధ్యక్షుడు కుమ్మరి దేవదాస్ ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు గురువారం వేములవాడలో జరిగిన ఒక కార్యక్రమంలో వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో ఆయన కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు దేవదాస్‌కు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పార్టీ కండువా కప్పి ఘనంగా పార్టీలోకి ఆహ్వానించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితుడనై పార్టీలో చేరినట్లు తెలిపారు నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామిని అవుతానని ఆయన పేర్కొన్నారు కష్టపడి పనిచేసే కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీలో ఎప్పుడూ సముచిత స్థానం ఉంటుందని ఆది శ్రీనివాస్ తెలిపారు ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అందరం కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల్లో చదివే బాల బాలికలు చదువుతోపాటు క్రీడలలో రాణించడానికి వారికి సకల సౌకర్యాలు కల్పిస్తున్నామని భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తెలిపారు.



తెలుగు వెలుగు న్యూస్ డిసెంబర్ 18 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం
గురువారం నాడు తన ఛాంబర్ లో ఈనెల 29, 30, 31 తేదీలలో ఏటూరు నగరంలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో పాల్గొనే విద్యార్థినీ విద్యార్థులకు క్రీడలకు సంబంధించిన మెటీరియల్ ఎంపిక చేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ఐటీడీఏల పరిధిలోని గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థులు ఈ నెలలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనుచున్నందున, ఐటీడీఏ భద్రాచలం పరిధిలోని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న గిరిజన విద్యార్థినీ విద్యార్థులను వారికి నచ్చిన క్రీడలలో పాల్గొనే విధంగా వారికి ఈ నెల 21వ తేదీ నుండి 28వ తేదీ వరకు ప్రత్యేక శిక్షణ అందించి క్రీడలకు సంబంధించిన తర్ఫీదు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొనే 248 మంది విద్యార్థినీ విద్యార్థులకు దాదాపు మూడు లక్షల రూపాయల విలువగల సెగ షూస్, నీ క్యాప్స్, స్పోర్ట్స్ కిట్ సరఫరా చేయడం జరుగుతుందని అన్నారు. ఈ పోటీలలో పాల్గొనే గిరిజన విద్యార్థిని విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, క్రీడలు మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయని అన్నారు. విద్యార్థినీ విద్యార్థులకు వారికి నచ్చిన క్రీడలలో శిక్షణ అందించే పి డి, పి ఈ టి లు సెలెక్షన్ ట్రయల్స్‌లో ప్రతి విద్యార్థిని విద్యార్థుల యొక్క ప్రతిభ పాటవాలు, నైపుణ్యాలు పెంచుకునేలా చేసి వారిని జాతీయస్థాయి క్రీడా పోటీలలో పాల్గొనే స్థాయికి సన్నద్ధం చేయాలని, అందుకు క్రీడా కోచులు, పీఈటీలు విద్యార్థులకు మంచి క్రమశిక్షణతో సాధన చేయించాలని ఆయన అన్నారు.
ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని అశోక్, స్పోర్ట్స్ అధికారి గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏఐసీసీ, పీసీసీ పిలుపు మేరకు కార్యకర్తలతో నిరసన..





తెలుగు వెలుగు న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ అలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య ఇతర జిల్లా స్థాయి నాయకులు ,కార్యకర్తలు,పాల్గొన్నారు.
భువనగిరి పట్టణంలో ప్రిన్సికర్నార్ చౌరస్తాలో నిరసన చేసి బీజేపీచెప్పారు.కేంద్రంలో కార్యాలయం ముట్టడి కోసం ర్యాలీగా వెళ్తున్న సందర్భంగా పోలీసులు అడ్డుకొని బీర్ల అయిలయ్య గారితో పాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులను అదుపులోకి తీసుకొని భువనగిరి పట్టణ పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ.. బీజేపీ చేస్తున్న తప్పులను ప్రశ్నిస్తూ, పార్లమెంట్ సాక్షిగా ప్రజలకు తెలియజేస్తున్న రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీపై తప్పుడు కేసులు పెడుతూ వారిని ఇబ్బంది పెట్టాలని కుట్రలు చేస్తున్నారని చెప్పారు ఇలా ప్రశ్నించే వారిని భయపెట్టాలని కుట్రలు చేస్తున్న బీజేపీ పార్టీని హెచ్చరిస్తున్నట్లు చెప్పారు.కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం దేశంలో చేస్తున్న అరాచకాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదన్నారు.సాక్షాత్తు నేషనల్ హెరాల్డ్ కేసులో రాజ్యాంగబద్ధంగా, సాక్షాలను నిరూపిస్తూ కేసును నమోదు చేయలేదని, కోర్టుకు ఈడీకి మొట్టికాయలు వేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీకి, రాహుల్ గాంధీ, సోనియా గాంధీకి అండగా ఉన్న దేశ ప్రజలందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. అనంతరం బీర్ల అయిలయ్యను, కాంగ్రెస్ పార్టీ శ్రేణులను అరెస్ట్ చేసి యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్‌ఆయా పోలీస్ స్టేషన్లకు తరలించారు. కార్యక్రమంలో పిసిసి నాయకులు పోతన ప్రమోద్ కుమార్ తంగళ్ళపల్లి రవికుమార్ బర్రె జహంగీర్ పోత్తంశెట్టి వెంకటేశ్వర్లు కూర వెంకటేష్ రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి పిట్టల బాలరాజ్ %ఎ% సోమయ్య జిల్లా నాయకులు ఎండి నజీర్ తాయారు రమేష్ బర్రె నరేష్ జిల్లా అధ్యక్షులు సామర్ల రవీందర్ షేక్ వాజిద్ దర్గా హరిప్రసాద్ మాజీ కౌన్సిలర్ పడగల ప్రదీప్ వీరపాక నరసింహ కృష్ణ యాదవ్ భరత్ మాజీ జెడ్పిటిసి శంకర్ నాయక్ మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి ఎండిల్ హై కైమాద్ అన్ని మండల అధ్యక్షులు టౌన్ అధ్యక్షులు బ్లాక్ అధ్యక్షులు సర్పంచులు ఎంపీటీసీలు జడ్పిటిసిలు మాజీ సింగిల్ విండో డైరెక్టర్ మరియు అనుబంధ సంఘ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ సమావేశాల్లో తెలంగాణ లో ఉన్న బొగ్గు బ్లాక్ లను సింగరేణి కే దక్కే విధంగా కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి చేయండి

- పెద్దపల్లి ఎంపి వంశీ ని కోరిన ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్



తెలుగు వెలుగు న్యూస్ : డిసెంబర్ 18 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )
తెలంగాణ లో ఉన్న ఏకైక పెద్ద ప్రభుత్వ రంగ సంస్థ ఐన సింగరేణి ని తెలంగాణ బిజెపి కి చెందిన పార్లమెంటు సభ్యులు పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేయడం తెలంగాణ ప్రజలను, నిరుద్యోగులను, సింగరేణి కార్మికులను అవమానపరచడమేనని, వెంటనే తెలంగాణకు చెందిన బిజెపి ఎంపి లు కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి చేసి సింగరేణి యాజమాన్యం కోట్ల రూపాయలు ఖర్చు చేసి గుర్తించిన బొగ్గు బ్లాక్ లను సింగరేణి కి దక్కె విధంగా చర్యలు తీసుకోవాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ ఒక ప్రకటన లో డిమాండ్ చేశారు. తెలంగాణలో ఉన్న బొగ్గు గనులు ఎంఎండిఆర్ చట్టం ద్వారా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన టెండర్ ప్రక్రియ ద్వారా ప్రైవేటు సంస్థలు దక్కించుకోవడం వల్ల కార్మికులు, ఉద్యోగులు మరియు దీని పై ఆధారపడి జీవిస్తున్న వేల మంది కుటుంబాలు తీవ్రంగా నష్టపోతారని, నిరుద్యోగుల కు ఉపాధి అవకాశాలు రావని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఆర్థికంగా సామాజికంగా నష్టం వాటిల్లే అవకాశం ఉందని ఆయన తెలిపారు. కనుక తెలంగాణ లో ఉన్న బిజెపి ఎంపి లు కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి చేసి ఎంఎండిఆర్( మైన్స్ అండ్ మినరల్స్ డెవలప్మెంట్ రెగ్యులేషన్ యాక్ట్) చట్టం సెక్షన్ 17 కింద సింగరేణి కి బొగ్గు గనుల ను కేటాయించి తెలంగాణ ప్రాంత నిరుద్యోగుల కు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ అంశంపై పెద్దపల్లి ఎంపి వంశీ క్రిష్ణ ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి చేసి తెలంగాణా లో ఉన్న బొగ్గు బ్లాక్ లను సింగరేణి కి దక్కె విధంగా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఇట్టి విషయంలో కేంద్ర ప్రభుత్వం స్పందించి సింగరేణి కి బొగ్గు గనులు దక్కే విధంగా చర్యలు తీసుకోవాలని, లేనిచో అన్ని ప్రజా సంఘాల ను కలుపుకొని బిజెపి ఎం పి ల ఇండ్లను ముట్టడి కార్యక్రమం కు పిలుపు నిస్తామని ఆయన హెచ్చరించారు.

## అధికారులు పనితీరు సరిలేదని అమిలినేని ఆగ్రహం.

- అధికారులు నిర్లక్ష్యాన్ని మార్చుకోకపోతే కఠిన చర్యలు తప్పవు.
- అధికారుల పనితీరు సరిగా లేదని
- కార్యక్రమాన్ని బహిష్కరిస్తున్నా ఎమ్మెల్యే అమిలినేని.





కుందుర్పి డిసెంబర్, 18 తెలుగు వెలుగు న్యూస్:
కళ్యాణదుర్గం నియోజకవర్గం లోని ప్రభుత్వ అధికారులు పనితీరు సరిలేదని ఎమ్మెల్యే సురేంద్రబాబు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తిరిగి ఎప్పుడైతే నియోజకవర్గంలోనే అన్ని పంచాయితీ లకు పారిశుద్ధ పరికరాలు అందించిన తర్వాతే కార్యక్రమానికి వస్తానని తెలియజేశారు.జిల్లాలో ప్రతి పంచాయతీ కి పారిశుధ్య నిర్వహణకు అవసరమైన పరికరాలు అందిస్తుంటే మన నియోజకవర్గంలో మాత్రం అధికారుల సమన్వయ లోపం, పనితీరు సరిగా లేకపోవడం కారణంగా అన్ని పంచాయతీలకు రాకపోవడాన్ని నిరసిస్తూ కార్యక్రమాన్ని బహిస్కరిస్తున్నానని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు తెలిపి కార్యక్రమం నుంచి తిరిగి వచ్చేసారు. ఇకనైనా అధికారుల పనితీరు సరిగా లేకపోతే కఠిన చర్యలు తప్పవని ఎమ్మెల్యే సురేంద్రబాబు హెచ్చరించారు అటు ప్రభుత్వానికి ఇటు ఎమ్మెల్యేకి మూట కట్టుకుంది. స్థానిక మండల ఆఫీసుల్లో అధికారులు ఒకరోజు పనిని నెల రోజులు గా నిర్లక్ష్యం వహిస్తున్నారు. నేడు మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పలు పంచాయతీలకు వచ్చిన పారిశుధ్య పరికరాలు, టాబ్బులు, ట్రాలిల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు , మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ చౌలం మల్లికార్జున, మార్కెట్ యార్డు చైర్మన్ గోళ్ళ లక్ష్మీదేవి రమేష్, మున్సిపల్ చైర్మన్ తలారి గౌతమి సోమశేఖర్, ఎంపీపీ మారుతమ్మ, డీడీఓ నాగేశ్వర్ అధికారులు పాల్గొన్నారు.

## లక్కిరెడ్డిపల్లె సీఐ గా బాధ్యతలు స్వీకరించిన కృష్ణంరాజు నాయక్ ను కలిసిన రామాపురం టీడీపీ నాయకులు



రామాపురం తెలుగు వెలుగు న్యూస్ డిసెంబర్ 18
లక్కిరెడ్డిపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన కృష్ణంరాజు నాయకులు మర్యాదపూర్వకంగా కలిసిన రామాపురం మండల టీడీపీ అధ్యక్షుడు గాలివీటి సురేంద్ర రెడ్డి సిఐ కృష్ణంరాజుని శాలువా కప్పి బొకే ఇచ్చి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆగ్రో వెంకటరామిరెడ్డి,నాగిరెడ్డి దేవదర్శన్ రెడ్డి నేర్సుపల్లి సహదేవరెడ్డి,డివిఎంసి మెంబర్ గంపాల వెంకటరమణ ప్రదీప్ కుమార్ రెడ్డి బండపల్లి రాంబస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## మాస శివరాత్రి పూజా యజ్ఞంలో పోలవరం ఎమ్మెల్యే చిర్రి దంపతులు





తెలుగు వెలుగు న్యూస్ పోలవరం ప్రతినిధి
మాస శివరాత్రి పవిత్ర సందర్భాన్ని పురస్కరించుకొని పోలవరం నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు, సుఖసంతోషాలు, ఆరోగ్య ఐశ్వర్యాల కోసం పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు దంపతులు గురువారం తమ నివాసంలో ప్రత్యేక హోమం కార్యక్రమాన్ని అత్యంత భక్తి భావంతో నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితుల ఆధ్వర్యంలో శివపంచాక్షరి మంత్రోచ్చారణలు, రుద్రాభిషేకాలు, హోమ పూజలు ఘనంగా నిర్వహించబడినాయి. నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగవంతంగా సాగాలని, ప్రజల సమస్యలు తొలగిపోవాలని, రైతులు, మహిళలు, యువత సుభిక్షంగా ఉండాలని శివపరమేశ్వరుని ఆశీస్సులు కోరుతూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, ప్రజల సేవే తమ ప్రధాన ధ్యేయమని, ఆధ్యాత్మిక శక్తితో ప్రజా సేవ మరింత బలపడుతుందని పేర్కొన్నారు. దేవుడి కృపతో నియోజకవర్గం అన్ని రంగాల్లో ముందుకు సాగాలనే ఆకాంక్షను వ్యక్తం చేశారు.

## గోపాలపురం అభివృద్ధిపై ఎంపీతో ఎమ్మెల్యే మద్దిపాటి చర్చ.



తెలుగు వెలుగు న్యూస్ ఏలూరు జిల్లా డిసెంబర్ 18 ద్వారకాతిరుమల.
ఢిల్లీ పర్యటనలో భాగంగా గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు గురువారం ఏలూరు ఎంపీ పుట్ట మహేష్ యాదవ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ద్వారకాతిరుమల మండలంలో చేపట్టనున్న పలు అభివృద్ధి పనుల గురించి ఎంపీకి వివరించారు. గోపాలపురం నియోజకవర్గంలో బీసీల అభ్యున్నతి, సంక్షేమానికి తాము రూపొందించిన ప్రత్యేక ప్రణాళికలను తెలియజేస్తూ వాటి అమలకు ఎంపీగా పూర్తి సహకారం అందించాలని ఆయన కోరారు. ఇందుకు ఎంపీ సానుకూలంగా స్పందించారు.

## శ్రీ భ్రమరాంబమల్లేశ్వరస్వామికి రుద్రాభిషేకం.





తెలుగు వెలుగు న్యూస్ ఏలూరు జిల్లా డిసెంబర్ 18 ద్వారకాతిరుమల .
ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఉపాలయమైన క్షేత్రపాలకుని గా విరాజిల్లుతున్న శ్రీ భ్రమరాంబమల్లేశ్వర స్వామి ఆలయంలో ముందుగా ఆలయాన్ని మామిడి తోరణాలతో అరటి బోదెలు పచ్చి పూల తో సర్వాంగ సుందరంగా అలంకరించారు.
మాస శివరాత్రి సందర్భంగా స్వామివారికి గురువారం మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. ఉదయాన్నే గణపతి పూజ అనంతరం స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. రాత్రి ఆలయం ఆవరణలో నంది వాహనంపై స్వామి, అమ్మవార్లను ఉత్సవ మూర్తులను ఉంచి అర్చకులు ప్రత్యేక పుష్పాలంకరణ చేసి హారతులు ఇచ్చారు. అనంతరం పురవీధుల్లో మేళ తాళాలు, మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి గ్రామోత్సవం కనుల పండువగా జరిగింది. భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో స్వామివారిని

# శబరిమలలో సౌకర్యాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన బీసీవై పార్టీ అధినేత బోడె రామచంద్రయాదవ్

- ●భక్తులతో మమేకమవుతూ కాలినడకన పంబ నుంచి శబరిమల సన్నిధానంకు చేరుకున్న రామచంద్రయాదవ్
- ●వసతులు మెరుగుపరచాలని ఆలయ అధికారులకు వినతిపత్రం అందజేసిన బిసివై పార్టీ అధినేత

విజయవాడ తెలుగు వెలుగు ప్రతినిధి సురేష్

కోట్లాది మంది హిందువుల ఆరాధ్య దైవమైన శబరిమల అయ్యప్ప క్షేత్రంలో భక్తులు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేసే లక్ష్యంతో భారత చైతన్య యువజన పార్టీ జాతీయ అధ్యక్షుడు బోడె రామచంద్రయాదవ్ రెండు రోజుల పాటు శబరిమలలో పర్యటించారు. రాజకీయాలకు అతీతంగా, ఒక సామాన్య భక్తుడిగా ఆయన ఈ యాత్రను చేపట్టారు. ఈనెల 17న, బుధవారం ఉదయం పుంగనూరు నుండి రోడ్డు మార్గాన బయలుదేరిన



రామచంద్రయాదవ్, రాత్రికి శబరిమల సన్నిధానం చేరుకున్నారు. ఈ సందర్భంగా, పంబ నుండి పవిత్ర సన్నిధానం వరకు ఉన్న కష్టతరమైన నడక మార్గంలో భక్తులతో కలిసి ప్రయాణించారు. మార్గమధ్యంలో భక్తులతో ముఖాముఖిగా సంభాషిస్తూ, వారికి అందుతున్న వసతులు, బస, పారిశుధ్యం, వైద్య సదుపాయాల గురించి ఆరా తీశారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు పడుతున్న ఇబ్బందులను గమనించి చలించిపోయారు.

### స్వామివారి దర్శనం - సేవా కార్యక్రమాలు

బుధవారం ఉదయం, ఆయన స్వామి వారి అభిషేక సేవలో పాల్గొన్నారు. తన భక్తిని చాటుకుంటూ స్వామివారికి వెండి దీపపు స్తంభాలను సమర్పించారు. శబరిమలలో నిరంతరం భక్తులకు సేవ చేస్తున్న ఆలయ సిబ్బంది సేవలను గుర్తించి, వారికి వెయ్యి టీ-షర్టులను అందజేసి తన సేవాభావాన్ని చాటుకున్నారు.

### అధికారులకు వినతి

పర్యటన అనంతరం, తాను క్షేత్రస్థాయిలో గుర్తించిన సమస్యలతో కూడిన ఒక సమగ్ర నివేదికను రూపొందించి, శబరిమల ఆలయ అధికారులకు వినతిపత్రం రూపంలో సమర్పించారు. భక్తులకు మెరుగైన వసతులు కల్పించాలని, ముఖ్యంగా పారిశుధ్య నిర్వహణ, వైద్య సదుపాయాలను పెంచాలని, నడకదారిలో విశ్రాంతి ప్రదేశాలను ఏర్పాటు చేయాలని ఆయన అధికారులను కోరారు.ఈ సందర్భంగా రామచంద్రయాదవ్ మాట్లాడుతూ, "భక్తుల సేవయే భగవంతుని సేవ. అయ్యప్ప స్వామి దీక్ష తీసుకుని ఎంతో కఠోర నియమాలతో ఇక్కడికి వచ్చే భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించడం మనందరి బాధ్యత. ఇక్కడి సమస్యలను కేరళ ప్రభుత్వాం దృష్టికి తీసుకెళ్లి, శాశ్వత పరిష్కారం లభించే వరకు మా పార్టీ తరపున కృషి చేస్తాం" అని తెలిపారు. ఆయన చొరవను పలువురు భక్తులు అభినందించారు.

# నేడు ప్రజా దర్బార్ నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కార వేదిక

●చైర్మన్. రూపానంద రెడ్డి

రైల్వే కోడూరు తెలుగు వెలుగు న్యూస్ డిసెంబర్ 19,

ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం19/12/2025 శుక్రవారం టీడీపీ పార్టీ ఇంచార్జ్ %ఆ% కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా .రూపానంద రెడ్డి గారి కార్యక్రమం రైల్వే కోడూరు నియోజకవర్గ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా వినేందుకు ప్రజా దర్బార్ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. నేడు ఉదయం 9:00 గంటల నుంచి మధ్యాహ్నం 01:00 గంటల వరకు రైల్వే కోడూరు రాఘవరాజుపురం టి.డి.పి ,పార్టీ




ఆఫీస్ వద్ద రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జ్ మరియు కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి ప్రజలను స్వయంగా కలుసుకుని వారి విన్నపాలను స్వీకరిస్తారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ సమస్యలను ప్రత్యక్షంగా తెలియజేయవలసిందిగా కోరడమైనది. అనంతరం ముక్కా రూపానంద రెడ్డి గారి ఆధ్వర్యంలో మధ్యాహ్నం 3:30 గంటలకు రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఓబులవారిపల్లి మండల టీడీపీ నాయకులతో, కార్యకర్తలతో ప్రత్యేక మీటింగ్ , ఓబులవారిపల్లి మండల నాయకులు కార్యకర్తలు తో ప్రత్యేక సమావేశం , ఏర్పాటు చేస్తున్నట్లు కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా.రూపానంద రెడ్డి ప్రత్యేకంగా తెలిపారు.

# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో

- ●వీబీ జీ రామ్ జీ' బిల్లుకు లోక్‌సభ ఆమోదం
- ●లోక్‌సభలో ప్రతులు చించి నిరసన తెలిపిన విపక్షం
- ●వెల్‌లోకి దూసుకెళ్లి పప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన
- ●మహాత్ముడి పేరు మార్పు దుర్మార్గమని విమర్శలు
- ●గాంధీ ఆశయాలను ముందుకు తీసుకు వెళుతున్నమన్న శివరాజ్‌సింగ్

న్యూఢిల్లీ,డిసెంబర్18: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో 'వీబీ జీ రామ్ జీ' పేరుతో తీసుకువచ్చిన బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. ప్రతిపక్ష ఎంపీల ఆందోళనలు, నిరసనల మధ్య ఈ బిల్లును ఆమోదించారు. అయితే, బిల్లును స్టాండింగ్ కమిటీకి పంపించాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్ష సభ్యులు వెల్‌లోకి దూసుకొచ్చి నిరసన వ్యక్తం చేశారు. విపక్ష సభ్యుల నిరసనలపై స్పందించిన స్పీకర్.. ఓం బిర్లా బిల్లుపై సుదీర్ఘంగా చర్చించారని చెప్పారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం' ఎంజీనరేగాను రద్దు చేసి దాని స్థానంలో కొత్త చట్టం తీసుకొచ్చేందుకు ఉద్దేశించిన 'వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్-గ్రామీణ్' (వీబీ జీ రామ్ జీ) బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. ఈ బిల్లుపై చర్చ సందర్భంగా విపక్షాలు పెద్దఎత్తున నిరసన వ్యక్తంచేశాయి. వారి ఆందోళన నడుమ స్పీకర్ ఓటింగ్ నిర్వహించగా.. బిల్లు కు ఆమోదం లభించింది. ఈ సమయంలో విపక్ష ఎంపీలు వెల్‌లోకి వచ్చి నిరసన చేపట్టాయి. కొందరు ప్రతిపక్ష నేతలు 'వీబీ జీ రామ్ జీ' బిల్లు ప్రతులను చించి విసిరేశారు. ఈ గందరగోళం నేపథ్యంలో లోక్‌సభ శుక్రవారానికి వాయిదా పడింది.అంతకుముందు బిల్లు తీరుపట్ల మరింత ఆగ్రహానికి గురైన విపక్ష సభ్యులు.. బిల్లు ప్రతులను చించి పడేశారు. వీరి ఆందోళనల మధ్యే బిల్లు ఆమోదం పొందినట్లు స్పీకర్



ప్రకటించారు. ఇక లోక్‌సభలో బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో.. ఈ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టనున్నారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా, డీఎంకే నాయకులు టీఆర్ బాలు, సమాజ్‌వాదీ పార్టీ నాయకులు ధర్మేంద్ర యాదవ్ సహా పలువురు విపక్ష పార్టీల సభ్యులు.. జీ రామ్‌జీ బిల్లును తీవ్రంగా వ్యతిరేకించారు. బిల్లుకు వ్యతిరేకంగా సభలో ఆందోళన చేపట్టారు. ఈ పథకానికి మహాత్మాగాంధీ పేరును తొలగించడం అంటే జాతిపితను అవమానించడమేనని, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ బిల్లుతో రాష్ట్రాలపై మరింత భారం పడుతుందని ఆరోపించారు. మరోవైపు జీ రామ్‌జీ బిల్లును కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సమర్థించారు. బిల్లుపై లోక్‌సభలో మాట్లాడిన శివరాజ్ సింగ్.. కాంగ్రెస్ ప్రభుత్వం అనేక పథకాలకు నెహ్రూ పేరును పెట్టిందని గుర్తుచేశారు. ఇప్పుడు ఎన్డీయే ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తోందని విమర్శించారు. ప్రభుత్వానికి పేర్లు మార్చాలనే దురుద్దేశం ఉందంటూ ప్రియాంక గాంధీ చేసిన వ్యాఖ్యలను సైతం ఆయన ఖండించారు. పేర్లు మార్చాలనే ఉద్దేశం కేవలం ప్రతిపక్ష పార్టీలకు మాత్రమే ఉందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని తమ ప్రభుత్వం కేవలం పనిపై మాత్రమే దృష్టి పెడుతోందని చెప్పుకొచ్చారు. అందరితో చర్చించిన తర్వాతే కొత్త చట్టాన్ని తీసుకువచ్చామని కేంద్రమంత్రి ఉద్ఘాటించారు. కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కామెంట్స్‌పై ప్రతిపక్ష సభ్యులు మరింత ఆగ్రహం వ్యక్తం చేశారు. పలువురు ఎంపీలు సభ వెల్‌లోకి ప్రవేశించి.. బిల్లుకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. బిల్లు ప్రతులను చించేశారు. ఈ సందర్భంగా స్పీకర్ ఓం ప్రకాశ్ బిర్లా మాట్లాడుతూ.. 'కాగితాలను చించివేయడానికి ప్రజలు మిమ్మల్ని ఇక్కడికి పంపలేదు. దేశం మిమ్మల్ని చూస్తోంది.' అని విపక్ష సభ్యులను హెచ్చరించారు. అంతకుముందు బిల్లుపై చర్చ సందర్భంగా విపక్షాల ఆరోపణలకు కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ బదులిచ్చారు. మహాత్మాగాంధీ సిద్ధాంతాలకు అనుగుణంగానే మోదీ ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోందన్నారు. బాపూ సిద్ధాంతాలను కాంగ్రెస్ సర్కారు చంపేసింది. కానీ, ఎన్డీయే ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పనిచేస్తోంది. పీఎం ఆవాస్ యోజన, ఉజ్వల యోజన, స్వచ్ఛభారత్ మిషన్, ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలతో గాంధీజీ కలలను మేం సాకారం చేస్తున్నాం అని తెలిపారు. ఈ సందర్భంగా గత కాంగ్రెస్ పాలనపై ఆయన విరుచుకుపడ్డారు. తొలుత ఉపాధి హామీ పథకానికిఎన్ఆర్‌జిఏ అనే పేరు ఉండేది. ఆ తర్వాత 2009లో లోక్‌సభ ఎన్నికల సమయంలో ఓటర్లను ఆకర్షించేందుకు నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకానికి మహాత్మాగాంధీ పేరు చేర్చింది. అంతేకాదు.. వారి హయాంలో ఈ పథకం అమలులో అనేక లోటుపాట్లు చోటుచేసుకున్నాయి. కూలీలపై ఎక్కువ ఖర్చు చేసి.. మెటీరియల్ కొనుగోలుకు తక్కువ వెచ్చించారని చౌహాన్ మండిపడ్డారు. పేరు మార్పుపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ విమర్శలను ప్రస్తావిస్తూ.. గతంలోనే అనేక పథకాలకు కాంగ్రెస్ గాంధీ-నెహ్రూ పేర్లు పెట్టిన విషయాన్ని గుర్తుచేశారు. పల్లె ప్రాంత నిరుపేదలకు ఉపాధి కల్పించడం ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడం, గ్రామీణ ప్రాంతాల్లో సుస్థిర ఆస్తుల కల్పన, వనరుల ఉత్పాదకత, అభివృద్ధి లక్ష్యాలుగా దాదాపు రెండు దశాబ్దాల కిందట 'ఎన్ఆర్ఈజీఏ' చట్టాన్ని 2005లో అప్పటి యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చింది. తర్వాత 2009లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంగా పేరు మార్చారు. అనంతరం సభను వాయిదా వేశారు.

# డిసెంబర్ 27వ తేదీన శ్రీ అనంతపురం గంగమ్మ తల్లి దేవస్థానం బహిరంగ వేలం పాట



లక్కిరెడ్డిపల్లి తెలుగు వెలుగు న్యూస్ డిసెంబర్ 18

లక్కిరెడ్డిపల్లి మండలం అనంతపురంలో వెలసిన శ్రీ అనంతపురం గంగమ్మ తల్లి దేవస్థానం నందు అంగరంగ వైభవంగా జరిగే గంగమ్మ జాతరకు డిసెంబర్ 27వ తేదీన 11 గంటలకు బహిరంగ వేలం పాట జరుగుతుందని దేవస్థానం కార్యనిర్వాహక కార్యదర్శి కే శ్రీనివాసులు ప్రకటనలో తెలియజేశాడు జాతర మూడు రోజులు మాత్రమే వుంటాయి టోల్గేట్ వసూలు చేసుకునే హక్కు, తలనీలాలకు వసూలు హక్కు, టెంకాయలు విక్రయించుకునే హక్కు జాతర మూడు రోజులు కాకుండా సంవత్సర కాలం అంతా విడుదినాలలో అంగళ్ళ టోల్గేట్, తలనిలాల సేకరణ, టెంకాయలు పూజాసామాగ్రి, పూలదండలు అమ్ముకొనుట, ఐస్ క్రీమ్స్ పై హక్కులన్నీకి బహిరంగ వేలం పాట జరుగుతుందని కే శ్రీనివాసులు తెలియజేశాడు

# పర్యవరణ పరిరక్షణకు చిన్నారుల కృషి

తెలుగు వెలుగున్యూస్:బిక్కవోలు, కర్రిదుర్గారెడ్డి, డిసెంబర్:18



తూర్పుగోదావరిజిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం కోమరిపాలెం గ్రామంలో చిన్నారులుతో పర్యావరణం పరిరక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఏజీఎస్ ఐటీసీ వావ్ డిస్ట్రిక్ కో-ఆర్డినేటర్ ఎస్ ఆనందరావు మాట్లాడుతూ పర్యవరణ పరిరక్షణకు చిన్నారుల కృషి అభినందనీయమని ఆయన అన్నారు. గురువారం బిక్కవోలు మండలంలోని

కొమరిపాలెం గ్రామంలోని విద్యార్థులు పర్యావరణ పరిరక్షణకు తమవంతు సాయం మందించాడనికి వారి సేకరించిన పాత పేపర్లు, పనికిరాని వస్తువులను ఏజీఎస్ నిర్వహకులుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడూతూ ఒక టన్ను పేపరు తయారు కావాలంటే 17 చెట్లు అవసరం అన్నారు. ప్రతి ఒక్కరూ రీసైక్లింగ్ కు సహకరిస్తే చెట్లు కాపాడుకోవచ్చునన్నారు. అనంతరం కొమరిపాలెంలో సుమారు ఒక టన్ను వరకు పాత వస్తువులు,పేపర్లు విద్యార్థులు సేకరించారు. అనంతరం వివిధ అంశాల్లో ఉత్తమంగా నిలిచిన విద్యార్థులుకు మెడల్స్,బహుమతులు,మరియు ధ్రువపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలోని కొమరిపాలెం శ్రీరామ ఇంగ్లీషు మీడియం పాఠశాల కరస్పాండెంట్ కర్రి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేడు జరిగే ప్రజాదర్బార్ కార్యక్రమం ను విజయవంతం చేయండి : కె.దుర్గారావు

తెలుగు వెలుగున్యూస్, మాచర్ల, డిసెంబర్ 18





మాచర్ల పట్టణం లోని నెహ్రూనగర్ టిడిపి కార్యాలయంలో నేడు అనగా శుక్రవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజాదర్బార్ కార్యక్రమంలో నియోజకవర్గం లోని ప్రజలు పాల్గొని తమ సమస్యలను అర్జీల రూపంలో స్వయంగా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి అందజేసి పరిష్కారం చేసుకోవాలని, అధిక సంఖ్యలో పాల్గొని ఈ ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ సంఘ కార్పోరేషన్ డైరెక్టర్, మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షుడు కొమెర దుర్గారావు కోరారు.

# పసిబిడ్డ ప్రాణాలను కాపాడిన ఎమ్మెల్యే మద్దిపాటి.



తెలుగు వెలుగు న్యూస్ ఏలూరు జిల్లా డిసెంబర్ 18 ద్వారకాతిరుమల.

ప్రాణాపాయ స్థితిలో ఉన్న చిన్న పసిబిడ్డ ప్రాణాలను కాపాడిన గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు మూడు నెలల పాపకు చికిత్స అందించాలని వైద్యులతో మాట్లాడి ఖర్చు నేను చూసుకుంటానని పేద కుటుంబానికి భరోసా కల్పించి ఎల్ ఓ సి ఇప్పించి ఇంకా ఖర్చు అయితే నేను చూసుకుంటానని చెప్పారు.నల్లజర్ల మండలం సుభద్రపాలెం గ్రామానికి చెందిన బిరుదుగడ్డ మంగరాజు మౌనిక లకు మూడు నెలల క్రితం ఓ పాప జన్మించింది. నెలన్నర వరకు పాప ఆరోగ్యం గానే ఉంది. తర్వాత పాప కదలలేని పరిస్థితిలో ఉండగా జంగారెడ్డిగూడెం త్రినేత్ర హాస్పిటల్ కి తీసుకెళ్లగా పాప లంగ్స్ ఇన్ఫెక్షన్ వలన తీవ్రమైన ప్రాణాపాయ స్థితిలో ఉందని డాక్టర్లు చెప్పారు.చికిత్సకి పెద్ద మొత్తంలో ఖర్చు అవుతుందన్నారు.మంగరాజు గోపాలపురం ఎమ్మెల్యేకి నేరుగా ఫోన్ ద్వారా సంప్రదించగా పాప మెడ్శ్రీ కు కావలసిన ఆరోగ్య ఏర్పాట్లు డాక్టర్ తో స్వయంగా మాట్లాడి వైద్యం చేయమని అవసరమైన ఖర్చులను వెంటనే సి ఎమ్ ఆర్ ఎఫ్ ఎల్ఓసి ద్వారా ఏర్పాటు చేశారు. తద్వారా మెరుగైన వైద్యం జరిగి సురక్షితముగా గురువారం హాస్పిటల్ నుండి డిశ్చార్జ్ అయ్యారు.. ఆపదలో ఫోన్ చేసిన వెంటనే ఆదుకొని తన బిడ్డ ప్రాణాలను కాపాడిన ఎమ్మెల్యేకి, డాక్టర్లకు , వైద్య సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.